ఆంధ్రసచిత్రవారపత్రిక



సీరియల్ ప్రారంభం

6-9-74

సిని బొమ్మల కొలువు





2



4



3

/SISTA S-DIL-349 TEL



డుఫార్ ఇంటర్‌ఫ్రాన్ లి
పోస్ట్ బాక్స్ నం 6582
బొంబాయి 400 018

అందంగా ఉండటానికి సరిక్రొత్త రహస్యం

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)
శుక్రవారం : 6-9-'74
ఆనందనామసం. అధిక భాద్రపదమాస బ. చవితి
సంపుటము : 67 సంచిక 54
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-3.
సంవత్సర చందా - రు. 31-20 పై.
ఆరుమాసాల చందా - రు. 15-60 పై.
విడి ప్రతి వెల: 55 పైసలు

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
[illegible] హారం

సినీ బొమ్మల కొలువు వివరాలు:

1. 'నిప్పులాంటి మనిషి'లో ఒక దృశ్యం.
2. 'దేవుడు చేసిన పెళ్లి'లో ఒక దృశ్యం.
3. 'గుణవంతులు — ధనవంతులు'లో హాస్యజంట రమాప్రభ, రాజబాబు.
4. 'తాతమ్మకల'లో భానుమతి.

నా నవల 'అన్నపూర్ణ' ప్రచురిస్తూ నాకు మీరు అందిస్తున్న ప్రోత్సాహానికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

చివరి వారంలో ఈ క్రింది వాక్యాలు ప్రచురింప ప్రార్థన.

"రావు పాత్ర నా కెంతో నచ్చింది" అంటూ మెచ్చుకున్న మనిషి, నా మేనమామ గారైన శ్రీ ఆలేటి రాధాకిషన్‌గారికి, ఆయన ఆరాధించే శ్రీ వెంకటరమణమూర్తికి"

అంకితం — మున్న
— ఆలేటి నాగమణి (హైదరాబాదు)

సీరియల్

ఈ వారం అనగా 16.8.74న తేది పత్రికలో 'అన్నపూర్ణ' సీరియల్ అనేక మలుపులు తిరిగి హృదయమును స్పందించినది. తన స్వార్థాన్ని, గౌరవాన్ని చూచుకొని తన కూతుళ్ళ బ్రతుకులు నాశనం చేశారు రావుగారు. రావులాంటి తల్లిదండ్రులు ఈ కాలంలో చాలామంది ఉన్నారు. వారికి తగిన గుణపాఠం చెప్పగల అన్నపూర్ణ, భానులాంటి అమ్మాయిలు ఇంకా అనేక వేలమంది తయారుకావాలి.

సత్రం రామనాథం (ఏలూరు)

16.8.74 సంచికలోని(అతకని అనుబంధాలు)కు వేసిన బొమ్మ బుద్ధుడు కూర్చునట్లుగా బాలిగారు వేశారు. కాని నాగార్జున మ్యూజియంలో కూర్చున్న బుద్ధ విగ్రహము అసలు లేనేలేదు. నిలబడిన బుద్ధ విగ్రహము ఉంది. కాని ఆ విగ్రహము కుడి చేయి విరిగి ఉంది. బాలిగారు నాగార్జున కొండలోని మ్యూజియం చూశారా ? రచయిత కూడా అభయ ముద్రతో నిలబడిన బుద్ధుని ప్రక్కన అంటే బాలిగారు బుద్ధుని ప్రతిమ కూర్చున్నట్లు వేశారు ఇదా తప్పా! కాదా!

జి.పి.ఎ. ప్రసాద్ (గుంటూరు)

ఎన్నో రోజులనుంచి కొన్ని విషయాలు వ్రాస్తామనుకున్నాను. మీరు ప్రచురించిన 'తిరిగిపోని కథ' చదివిన తర్వాత ఆ విషయాలు వ్రాయాలనే భావం కలిగింది. ప్రస్తుత పరిస్థితిలో ప్రజ్వరిస్తున్న ఆహార ఇత్యాది సమస్యలతో కాలాన్ని నెట్టుకొస్తున్న ఎందరో మాలాంటి పాఠకులు ఉన్నారని మీకు తెలిసిన విషయమే. కనుక దయచేసి కథలు పంపిస్తున్నప్పుడు స్వంత చిరునామాగల కవరు కాకుండా స్వంత చిరునామా గల కార్డు పంపించే నియమం ఉంచితే బాగుంటుందని నా అభిప్రాయం. తిరిగివచ్చిన కథని ఆ వ్రాత ప్రతినే మరో పత్రికకి పంపించరుకదా? పై విషయమే గాకుండా మీపత్రికలో జూనియర్ రచయితల రచనలను ప్రోత్సహిస్తూ వారానికి ఒక్కొక్క రచయితని ప్రోత్సహిస్తే బాగుంటుందేమో. ఈ ఉత్తరం ఉత్తరాల శీర్షికలో ప్రచురించకపోయినా ముఖ్యంగా గమనించగలరు. జైహింద్. హనీఫ్, (మద్రాసు)

ఉత్తరాలు

సినిమా

శోభన్‌బాబుగారి చిత్రాలు నెల రోజులకన్నా ఎక్కువ ఆడనట్లు 9.8.74 పత్రికలో ఒక పాఠకుడు ఆరోపించారు. ఎవరి చిత్రాలు ఎక్కువగా ఆడుతున్నవో ప్రజలకు బాగా తెలుసు.

వి. మల్లేశ్‌బాబు (కొత్తగూడెం)

9—8—74 సంచికలో మోహన్‌కుమార్ (కాకినాడ) వ్రాసిన ఉత్తరం చదివి ఈ ఉత్తరం వ్రాయవలసి వచ్చింది. ఇంతకుముందు ఒక సంచికలో శ్రీనివాస్‌గారు ఇటువంటివారికి సమాధానం ఇచ్చారు. శ్రీనివాస్‌గారికి ఎవరిమీద విరుద్ధ భావాలు లేవని వారి సమాధానం చూస్తే తెలుస్తుంది. అంతేకాని "శోభన్ బాంబు ("బాబు") అభిమాని అని భారత్ కృష్ణ అభిమాని అయిన శ్రీ కుమార్ వారి మీద ఆక్షేపణ చేయుట సబబుకాదు.

ఎం. చంద్రశేఖర్ (విజయవాడ).

ముఖచిత్రం

స్వీట్ రోస్ వాణిశ్రీ, డేరింగ్ హీరో కృష్ణల ముఖ చిత్రం నన్ను ఆహ్లాదపరిచింది.

బద్వేలి రమేశ్ (అనంతపురం)

కథలు

పాలడుగు వెంకటేశ్వరరావుగారి "బావా బావా పన్నీరు" కథ బాగుంది. కానీ దొంగతనంగా బియ్యం పట్టుకెళ్లినందుకుగానూ కోర్టులో హాజరుకమ్మంటూ "సమను" పంపినట్లూ, అది భార్య, భర్త చేతికి ఉత్తరం యిచ్చినట్లు, ఇవ్వటమూ రచయిత పొరపాటు అనుకుంటూను.

కోర్టులో హాజరుకమ్మంటూ వ్యక్తుల పేర పంపిన సమనులు, ఆ వ్యక్తే రిసీవ్ చేసుకోవాలి కానీ మరొకరు రిసీవ్ చేసుకోకూడదు. రచయిత పొరపాటున వ్రాసారేమోననుకుంటూను.

యమ్. యస్. ప్రసాద్. (కాశీబుగ్గ)

* * *

"మట్టి గోడలు" మాకు చాల నచ్చింది

జి. గోపాలకృష్ణ (నామలగుండు)

* * *

"అనగా అనగా ఓ సుబ్బారావు కథ" 2.8.74 చదువుకున్న సుభద్ర—చదువు లేని మనసును, మనిషిని, ఎన్నుకుని మనసిచ్చి, మనువాడి, తనకన్నా మిన్నగా తీర్చిదిద్దిన కథను వ్రాసి లోకులకు పత్రికా పాఠకులకు కనువిప్పు చేసేలా వ్రాసిన శుష్మితాంగి గారికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

వై. గున్నారావుశర్మ,
పి. ఎస్. నర్శీపట్నం.

* * *

కథలలో "స్ట్రీకింగ్" ఈ కాలపు వెర్రి వేషాలను చిత్రిస్తూ చక్కని విమర్శనాత్మకంగా ఉండి ఆనందింపజేసినది.

పక్కి గోపాలకృష్ణ పట్నాయక్,

మనలో మాట



ఈ వారంనుంచి ప్రారంభమైన సీరియల్ 'పుత్తడి బొమ్మ' రచయిత శ్రీ రామవరపు వేణుగోపాలరావు స్వగ్రామం శ్రీకాకుళం జిల్లాలోని సోంపేట. అయితే వారు పుట్టింది ఒరిస్సా రాష్ట్రంలో. ప్రస్తుతం ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో వుంటున్నారు. జర్నలిస్టు. ఐదు నవలలు, అయిదు పదుల కథలు ప్రచురించి మంచి పేరు ప్రఖ్యాతులను చూరగొన్న యీ ప్రముఖ యువ రచయిత హాబీల జాబితాలో ఫోటోగ్రఫీ, నాటకాలు కూడా వున్నాయి.

ఈ 'పుత్తడి బొమ్మ' మా పాఠకుల మన్నన పొందుతుందని ఆశిస్తున్నాము.

* * *

'వినాయకచవితి హాస్య సంచిక'కు వచ్చిన రచనల పరిశీలన పూర్తి అయింది. ఇక రచనలు, బొమ్మలు పంపించినా కాలాతీతమైపోయినవిగా మిగిలిపోతాయి కనుక రచయితలు, చిత్రకారులు గమనించ కోరుతాము.

* * *

ఈ వారం సినీబొమ్మల కొలువులోని బొమ్మల వివరాలు యీ సంచిక 4 వ పేజీలో వున్నాయి

హైదరాబాద్ నోట్ బుక్

—తిరుమల రామచంద్ర

కులపతికి నూలుపోగు

ఆగస్టు 11వ తేదీ సాయంకాలం ఆంధ్ర సారస్వత పరిషత్తు వేదఘోషతో, సంస్కృత పండిత ప్రకాండుల కోలాహంతో సంబరపడింది. కులపతి శ్రీమాన్ కపల్ కందాడై శఠగోప రామానుజస్వామి వారి సన్మానం సందర్భంగా. మహా వటవృక్షంవలె ఉన్న ఈ కులపతిని శిష్యులు ప్రశిష్యులు, ప్రప్రశిష్యులు చంద్రునకొక నూలుపోగువలె సన్మానించారు. విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అధ్యక్షతన. శ్రీ వేదాంతవర్ధినీ శ్రీ వేంకటేశ్వర సంస్కృత కళాశాల వేద విద్వాంసులు శ్రీ పాండు రంగాచార్యులు శిష్యసమేతంగా పూర్ణకుంభంతో వేదఘోషతో స్వాగతం చెప్పగా, డాక్టర్ బి. ఆర్. శాస్త్రి స్వాగత వచనాలు పలుకగా స్వామివారిని శిష్యులు వేదిక మీదికి పిలుచుకొని వెళ్లడం దాదాపు యాభయి సంస్థలు పూలదండలు వేయడం, అధ్యక్షులు దండలు వేయడం చాలదండీ, స్వామివారి సంస్కృత ప్రచారాన్ని ఆంధ్రప్రదేశ్ నాలుగు మూలలకూ వ్యాపింపజేయాలనడం, ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తూ శ్రీ దేవులపల్లి రామానుజరావు "స్వామివారు షట్‌శాస్త్రపారంగతులైనా ఒక పుస్తకం వ్రాయలేదు. కాని ఈ పండిత తల్లజులైన శిష్యులే వారి రచనలు" అని చమత్కరించడం, ముఖ్య అతిథి శ్రీ పల్లాలాల్ పిట్టీ "కులపతి విశిష్టాద్వైత ప్రవచన" ప్రావీణ్యం కొనియాడడం "స్వామివారు విశిష్టాద్వైతులైనా అద్వైతులకు అద్వైతం వారే చెప్పిన ఉభయ వేదాంత ప్రవర్తకులు" అని మహావైయాకరణులు శ్రీ ఖండవల్లి నరసింహశాస్త్రి చెణుకు విసరడం, స్వామివారి శిష్యప్రీతిని డాక్టర్ బి. రామరాజు, శ్రీయుతులు బి.వి. సుబ్బారాయుడు, గొడవర్తి సీతారామమూర్తి, ఎం.రంగాచార్యులు సోదాహరణంగా నిరూపించడం పలువురు సన్మాన పత్రాలు చదవడం ఎంతో ముచ్చటగా ఉంది. ఎంతో కాలం శ్రమించి, ఈ సన్మానం ఫలవంతం చేసిన ధన్యవాదాలర్పించిన సన్మాన సంఘం కార్యదర్శి శ్రీ రవ్వ శ్రీహరి అభినందనీయులు.

వహ్వా సోదరీమణులారా!

సెయింట్ యాన్స్ హైస్కూలు విద్యార్థినులు దాదాపు అరవైమంది రాఖీ బంధన్ — శ్రావణ పూర్ణిమనాడు ముషిరాబాద్ జెయిలుకు వెళ్లి దాదాపు 300 మంది ఖయిదీలకు తోరాలు కట్టి "మీకు మేము చెల్లెళ్లం. మీ సుఖసంతోషాలు మాకూ అవసరం" అంటూ, వారిని వినోదపరచడం గొప్పగా ఉంది. కటకటాల వెనుక నిరాశతో మగ్గే బందీల గుండెల్లో ఇలాటి ఆనందసమయంలో ఆనందజ్యోతిని వెలిగించిన ఈ విద్యార్థినీ సోదరులను మనసారా అందరూ అభినందించాలి. కనీసం మరి కొన్ని పండుగలనాడైనా బందీలను ఇలా వినోదపెడితే, వారు మనస్సు మారి నేరాల వైపు మళ్లకుండా ఉండే అవకాశం ఉంది.

• • •

భారతీయ సంవిద్ ప్రథమ వార్షికోత్సవం సంస్కృత దినోత్సవం ఆగస్టు 10వ తేదీన ఆంధ్ర యువతీ మండలి హాలులో జరిగినప్పుడు పలువురు సంస్కృత ప్రాధాన్యాన్ని, ఆవశ్యకతను, విదేశాలకు సంస్కృతం ప్రసాదించిన మహత్తును ప్రశంసించారు. ఉత్సవం ప్రారంభించిన న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు "సంస్కృత సాహిత్య ప్రపంచంలో ప్రాచీనతమ సాహిత్యం మాత్రమే గాక, నిత్యనూతనం, విజ్ఞానదాయకం, మనకు ప్రాచీన భారతీయులు ప్రసాదించిన నిధి" అన్నారు. ప్రాచీనాచారాలలో అన్యాయమైన వాటిని రూపుమాపడానికి ఈ సంవిద్ చేస్తున్నకృషిని ప్రశంసించారు. సంవిద్ అధ్యక్షుడు శ్రీ ఆచార్య డాక్టర్ బి. ఆర్. శాస్త్రి స్వాగత భాషణలో ఉపనిషత్తులు ప్రపంచ సాహిత్యవైభవమని అవి మానవుల మధ్యగల విబేధాలను తొలగిస్తున్నవని అన్నారు. సంస్కృతాధ్యయనానికి, పూర్వం జాతి కుల బేధాలు లేవని, నేడూ ఉండరాదని నొక్కి చెప్పారు. అధ్యక్షత వహించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీ పి. ఎల్. శివరావ్ తమ ప్రసంగంలో, విజ్ఞానం ఎంత వర్ధిల్లినా, సంస్కృతావసరం తగ్గదని, భారతీయ సంస్కృతి, ప్రపంచ భావనల సత్పరిణామానికి సంస్కృతం అవసరమని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంగ్లశాఖాధ్యక్షులు డాక్టర్ వి. ఎ. సహానె రెడ్‌యార్డ్ కిప్లింగ్, ఫోర్స్టర్లనే అమెరికన్ నవలా రచయితలు తమ రచనలలో భారతీయ సంస్కృతిని, భారతదేశ ప్రతిష్టను చిత్రించడం పాశ్చాత్యులకు కనువిప్పయిందని, వారు పెద్ద పరిశోధకులెందరో చేయని పనిని తమ సర్జనాత్మక రచనల ద్వారా చేశారని అన్నారు. ఆచార్య డాక్టర్ దివాకర్ల వెంకటావధాని మేఘ సందేశంగురించి ప్రసంగించారు.


• • •

షట్సూత్ర ప్రణాళిక అమలు జరిగిన తరువాత కూడ ఆంధ్ర—తెలంగాణా అంటూ మాట్లాడడం ఉచితంకాదని సభాపతి రూలింగ్ ఇవ్వాలని ఆగస్టు 13న శాసనసభలో శ్రీ వోంకార్‌నాద్ కోరడం, దానిని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సమర్థించడం ఎంతో బాగుంది. ప్రపంచ తెలుగు మహాసభలు జరుపుకోంటున్నాము, త్వరలో. ఇకనైనా ఈ బేదాలు మాని తెలుగుజాతి ఒక్కటి కావడం అభ్యుదయకరం.

ఉపశ్రుతి :

"ఏం చిన్న పంతులూ, కాలేజీలు తెరిచిన్రు పోరలంతా పొస్తకాలు కొనుక్కొని పోతున్రు. నీవు పొస్తకం ఒక్కటీ కొనకనే పోతివి!" అన్నాడు ఇంటి మాలిక్. "ఇగో! ఏం ఫికరు చెయ్యక. పరీక్షనాడు ఉదయం కొంటా. తీసుకెళ్లి రాస్తా." అన్నాడు అద్దెకున్న విద్యార్థి.

—లోకం పోకడ———ఊమెన్—



ఫాలాక్షుని డైరీ

చనుబాలుకూడా కల్తీనా!

ప్రతి ఆహారమూ కల్తీ అవడమే గాక, చివరికి తల్లిపాలు కూడా కలుషితం అయిపోయాయని దీనికి పారిశ్రామిక వాతావరణమే కారణమనీ జపాను ఆరోగ్య సంబంధ శాఖ వారు పరిశోధించి కనుగొన్నారట. వారు 595 మంది పాలిచ్చు తల్లుల వద్ద నుంచి చనుబాలు సేకరించి చేసిన పరిశోధనలో యీ విషయం తేలిందట. పిల్లలు త్రాగే చనుబాలల్లో నూటికి 28 శాతం పాలు కలుషితం అవుతున్నాయట. సముద్ర తీరాల్లో నివసించే తల్లుల్లోను, చాపలవంటివి తినే తల్లులలోనూ యీ కలుషితం అధికంగా వున్నదట. బ్రెస్ట్ మిల్కిజ్ది బెస్ట్ మిల్క్ అన్న మాట ఏమయినట్లు!

అంతు తెలీని ఏడ్రోజుల జ్వరం!

జమ్మూలో పోయిన జూన్‌నుంచి వొంకం అంతు తెలీని ఏడ్రోజుల జ్వరం వస్తోందట. ఈ జ్వరం అప్పుడే జమ్మూలో నూటికి అరవై మందికి వచ్చేసిందట. ఇది చాలా భయంకరంగా వ్యాపిస్తోందని, మనుష్యులకేగాక, పశువులకు, కుక్కలకూ కూడా వ్యాపిస్తోందని, కనుక వెంటనే కేంద్రం కూడా జోక్యం కలుగచేసుకోవాలనీ జనసంఘం యెమ్మెల్యే మిస్టర్ సి. ఎల్. గుప్త అన్నారట. సెంట్రలువచ్చి చూసి, ఇంకా రోగం ఏరకమైనదీ అని నిర్ధారణ చెయ్యలేకపోయిందట.

కల్తీకై రహస్య గిడ్డంగి!

కటక్‌లో ఒహ వ్యాపారస్తుడు ఆహార, తదితర పదార్థాల్లో కల్తీ కలిపి సరుకుల నమ్మకోడమే ప్రధాన కర్తవ్యంగా పెట్టుకున్నాడట. బస్తాలకొద్దీ ఇసక, చిన్న చిన్న గులకరాళ్ళ బస్తాలు, పసుపు, ఖారం బస్తాలు అతని గిడ్డంగులలో కోకొల్లలుగా వున్నాయట. అతను భూగృహంలో రెండు పిండిమరలు పెట్టుకుని వున్నాడట. ఈ విషయం పోలీసుసూపరింటెండెంటు తెలియజేస్తూ అన్నీ దొరికాయి గానీ అసలు వ్యక్తి పట్టుబడలేదన్నారట. అతని గిడ్డంగిలో 22వేల విలువగల సైకిళ్ళుకూడా దొరికాయట.

ఆటలో అరటిపండు.

న్యూయార్క్‌లో వో పదంతస్తుల భవనంలో వో వాటాలో వుంటున్న మేరీ అనే ఆవిడ కూతురు రెండేళ్ల షారావాహ్గన్ అనే అమ్మాయి దాగుడు మూతలాడుతూ తల్లిని బయటపెట్టి తలుపులోపలకు వేసేసుకుని, తల్లి వస్తోందేమోనన్న హడావుడిలో పరుగెట్టి ఆ పదిఅంతస్తుల భవనంమీంచి క్రిందనున్న వో పొదమీద పడిందట. ఈ పాటులో ఆమెకు కాలుదగ్గరవో చిన్న ఎముక విరిగిందట. పిల్ల హాయిగా వున్నదట.


(46 వ పేజీ చూడండి)

పార్వతి మంచం మీద వెల్లికితలా పడుక్కొని ఆలోచిస్తోంది.

జానకి ఎంత అదృష్టవంతురాలు! — భర్త ఇన్‌కమ్‌టాక్సు ఇన్‌స్పెక్టరు! — మంచి [illegible], చెప్పలేనంత రాబడి గల ఉద్యోగం! — జానకి దగ్గర ఎప్పుడూ ఎంత డబ్బుంటుందో!. ఇంక చీరలు చెప్పనే అక్కర్లేదు! — వంద ర్పూపాయిలు దాటిన ఖరీదు గలవే నలభయ్యో, ఏభయ్యో ఉన్నాయి.

చిన్నగీత పెద్దగీత

కృష్ణశ్రీ



అవి చాలక ప్రతినెలా ఒక్కొక్క చీర కొనుక్కుంటూనే వుంటుంది. ఒంటి మీద పాతిక ముప్పయ్ తులాల బంగారం వుంది బ్యాంక్‌లో ఎంతో డబ్బుంది ఇల్లంతా సోఫాలు, బీర్వాలు, పందిరమంచాలు మొదలైన హంగులతో ఎంతో అందంగా వుంటుంది. ఇంక ప్రతిరోజూ మిఠాయి, పాలు, పెరుగు, నెయ్యి, పళ్లు ఎవరో ఒకరు ఇంటికి పంపిస్తూనే వుంటారు. అంచేతనే అదీ పిల్లలూ ఎప్పుడూ మస్తుగా తింటూ ఆరోగ్యంగా ఆనందంగా, హోదాగా అగుపిస్తారు.

తన సంసారమూ వుంది! — ఎందుకు? ప్రతినెలా చివరి వారంలో డబ్బుకి ఇబ్బందే!— తన దగ్గరెప్పుడూ అయిదు రూపాయిల డబ్బులేనా వుండవు! — చెప్పకో తగ్గవి, మంచివి పట్టు మని పదిహేను చీరలైనా లేవు తనకి! — ఇంట్లో పిండి వంటలు చేసుకున్నా, మిఠాయి, ఫళ్లు వంటివి తెచ్చినా ఆ రోజు పండుగే అన్నమాట! — ఇలావుంది తన సంసారం!

ఇంతా చేసి జానకి పెళ్లికి కూడా వాళ్ల వాళ్ళు వెయ్యి రూపాయితే కట్నం ఇచ్చారు అప్పుడ తను గుమస్తా! ఇప్పుడు మహారాజు లాగ ఇన్‌కమ్‌టాక్సు ఇన్‌స్పెక్టరయిపోయాడు తన భర్త 'ఎక్కడున్నావే గొంగళీ అంటే వేసినచోటనే వున్నాను' అన్నట్టు గుమస్తాగానే వుండిపోయాడు అంచేతనే ఇలావుంది తన సంసారం!

జానకి సంసారం గురించి ఆలోచించిన కొద్దీ పార్వతికి తన సంసారంలో ఎంతో లోటు అగుపించి, తీవ్రమైన అసంతృప్తి ప్రబలి వేధించ సాగింది. ఆ అసంతృప్తి నిండిన

చిన్నారి చిలిపిచేష్టలు

ఒకరోజు మా పై కప్పుమీది పొయ్యి పొగ గొట్టంలో పిల్లి దాగి మ్యావ్, మ్యావ్ అని అరుస్తూ ఉంది. దానిని బయటకు తీయడానికి ముప్పతిప్పలు పడుతూ ఉన్నాను. అది బయటకు రాలేదు సరికదా, ఇంకాస్త లోనికి చొచ్చుకున్నది. అంతలో మా బేబి వచ్చి "పొయిలో కామి నిద్దె పోయిందా? (ఇక్కడంతా కన్నడం మాట్లాతూ ఉంటారు. అందుకే మా బేబి కన్నడ, తెలుగు కలిపి మాట్లాడుతూ ఉంటుంది.) "నాను లేప్తా



నింద్రే" అంటూ ఒక గ్లాసు నిండా నీళ్ళు నింపుకొని, గబగబగా డాబా ఎక్కి, పొగ గొట్టంలోంచి నీళ్ళు పోసింది. అంతే పిల్లి తుర్‌మని బయటకు వచ్చింది. అప్పుడు మా బేబి నెత్తుకొని "ఇలా నీళ్ళు వేస్తే పిల్లి బయటకొస్తుందని ఎలా తెలుసు" అని అడిగితే, "నాను నిద్దే లేవకపోతే నా చెవిలో నీరు పోస్తావు కదా! అలాగే నాను కామిని లేపినాను." అని అంది. దాని ఆలోచనా శక్తికి, దానిని ముద్దుల్లో నింపేసాను.

శ్రీమతి ఎం. పి. గౌడ్ (ఆలూరు)

చిన్నగీత—పెద్దగీత

బాధతో, చీకటి పడినా గదిలో లైటు వేసుకోకుండా, అలాగే మంచం మీద పడుక్కొని వుంది పార్వతి.

అప్పటికి సాయంకాలం ఆరుగంటలు కావస్తోంది. భర్త వెంకట్రావు ఆఫీసు నుంచి వచ్చి చూసి-'లైటు వేసుకోకుండా చీకట్లో పడుక్కున్నావేమిటి?' అని అడిగాడు.

"ఏంలేదు!" అంటూ లేచి స్విచ్ వేసి వంటింట్లోకి వెళ్లింది పార్వతి.

వెంకట్రావు ఆఫీసు బట్టలు విప్పి, లుంగీ కట్టుకొని, ముఖం కాళ్ళూ చేతులూ కడుక్కొనివచ్చి. కుర్చీలో కూర్చొని రేడియో ఆన్‌చేసి ప్రాంతీయ వార్తలు వినసాగాడు.

పార్వతి కప్పుతో కాఫీ తెచ్చి టేబుల్ మీద పెట్టి వెళ్లిపోయింది.

రోజూ కాఫీ తెచ్చి చేతికందించి, తను తాగుతూంటే కబుర్లు చెబుతూ కూర్చొనేది.

ఈ రోజు భార్య ప్రవర్తన అదోలాగ అనిపించింది వెంకట్రావుకి. కాని ఇంతలో ఫిల్మ్ సంగీతం రావడంతో ఈ విషయం గురించి ఆలోచించక అది వినడంలో నిమగ్నుడయాడు.

అనంతరం రేడియో లో'బావగారి కబుర్లు' అవుతూండగా 'అన్నం పెట్టమ్మా!'అంటూ పిల్లలు ఇంట్లోకి వచ్చారు.

"ఏం ఇంకా భోజనం చేయలేదూ?" అని అడిగాడు వెంకట్రావు పిల్లల్ని.

"లేదు నాన్నగారూ!– ఇందాక అన్నం పెట్టమంటే అమ్మ కసిరి పొమ్మంది!" అన్నాడు ఆరేళ్ల రెండవవాడు.

రోజూ ఆరుగంటలవుతూండగానే పిల్లల్ని పిలిచి అన్నాలు పెట్టేసేది భార్య. ఇవాళ ఈ ప్రవర్తనకి కారణం అవగతం కాలేదు వెంకట్రావుకి.

పిల్లలు వంటింట్లోకి వెళ్లి తల్లిని అన్నం పెట్టమని అడుగుతున్నారు. వెంకట్రావు రేడియోలో వార్తలు వింటూ కూర్చున్నాడు.

అరగంట తర్వాత భార్య వచ్చి 'భోజనానికి లేస్తారేమిటి?' అని అడిగింది.

'వడ్డించీ!' అంటూ వెళ్లి కూర్చున్నాడు వెంకట్రావు వంటింట్లో. పార్వతి మాటా మంతీలేకుండా వడ్డిస్తోంది.

"అలా ఉన్నావేం ఇవాళ?" అని అడిగాడు వెంకట్రావు.

"ఎలా వున్నాను?"అని అడిగిందిపార్వతి.

"ఏమిటో అదోలాగ ఉన్నావు! రోజూలాగ లేవు"

"రోజూ లాగే ఉన్నాను!"

భార్య అలాగ అన్నా ఆమెలో మార్పు కొట్టొచ్చినట్టు అగుపిస్తోంది వెంకట్రావుకి. అయినా మరేమీ అనకుండా భోంచేసి లేచాడు.

భోంచేసిన అనంతరం ఇంటికి తెచ్చిన ఆఫీసు పని పూర్తిచేసే సరికి తొమ్మిదిన్నర అయింది. పిల్లలంతా పడుకున్నారు. పార్వతి వెల్లికితలా పడుకొని ఇంటికప్పుకేసి చూస్తూ ఆలోచిస్తోంది.

"ఏం ఇంకా నిద్ర రాలేదేమిటి?" అని అడిగాడు వెంకట్రావు భార్య మీదవాలి చేతుల్లోకి చెంపలు తీసుకుంటూ.

"అబ్బ! ఉండండి!"అంటూ అదోలాగ మొహం పెట్టి పక్కకి తిరిగింది పార్వతి.

"ఏం, ఏమైటయింది?" అని అడిగాడు వెంకట్రావు కంగారుగా తొలిగిపోతూ.

"ఏంకాలేదు!"

"మరి ఈ ప్రవర్తనకికారణం ఏమిటి?" వెళ్లి కుర్చీలో కూర్చుంటూ అడిగాడు.

పదినిముషాలు పోయాక వెల్లికితలా పడుకొని ఇంటికప్పుకేసి చూస్తూ అంది పార్వతి–

"ఒక్కొక్కళ్ల జీవితాలు ఒక్కొక్కలాగ మారుతాయికదా!"

"ఇప్పుడు ఎవరి జీవితాలు ఎలా మారేయని?"

"జానకిసంగతి చెబుతున్నాను. వాళ్లవాళ్లు కూడా దాని పెళ్లికేమీ ఎక్కువ కట్నం ఇవ్వలేదు. నా పెళ్లికి మావాళ్లిచ్చినట్టే వెయ్యి రూపాయిలిచ్చారు. అప్పుడతను గుమాస్తా! ఇప్పుడు ఇన్‌కమ్‌టాక్స్ ఇన్‌స్పెక్టరై పోయాడు. బోలెడంత డబ్బు, బంగారం, బండెడు చీరెలు, ఇంటినిండా ఎన్నో హంగులు రోజూ పాలూ, పెరుగూ, పళ్ళూ, మిఠాయి మస్తుగా తింటూ రాజభోగం అనుభవిస్తున్నాది!"

"నువ్వు నన్ను కట్టుకొని అన్నిటికీ మొహం వాచి బతుకుతున్నావు!"

"నేనా మాట అన్నానా?"

"మరి దీని అర్థం ఇంతేకదా?"

"మొహం వాచిపోయేటంత దరిద్రం అనుభవించకపోయినా, ఏదో అన్నట్టు గడచిపోతోందేకాని, ఉత్సాహం, తృప్తి కలగడం లేదు!"

"ఉత్సాహం, తృప్తి మన మనస్సుని అధీనంలో ఉంచుకోవడంవల్ల కలుగుతాయి!"

"మనకెంత వుంటే అంతే సుఖం, ఆనందం అని మనస్సుని సరిపెట్టుకోవడం ఆత్మవంచనే అవుతుంది!"

భార్య ఇలాగ అనడంతో వెంకట్రావు అవాక్కై అయాడు. ఆమె మాటలు అతడి

స్సుని తీవ్రంగా బాధించసాగాయి.

వెంకట్రావు, పెళ్లి, సంసారం — ఆచారం కోసం సంప్రదాయం కోసం అన్న వాదాన్ని వ్యతిరేకిస్తాడు. సంసారం, సంతానం—స్వర్గం కోసం, నరకాన్ని తప్పించడం కోసం, పుణ్యం కోసం, పాపనివృత్తి కోసం అని చెప్పే ప్రాచీన ధర్మ సూత్రాన్ని ఏ మాత్రం సమ్మడు —పెళ్లి, సంసారం అన్నవి భార్యాభర్తలు, వారికి కలిగిన సంతానం ఒకరివల్ల ఒకరు సుఖం, ఆనందం పొందడానికి మాత్రమే అని విశ్వసిస్తాడు.

ఇప్పుడు భార్య, సంసారంలో తను పొందు తున్న సుఖం, ఆనందం విషయంలో అసం తృప్తి వ్యక్తపరచడంతో ఉండేలు దెబ్బతిన్న పక్షిలాగే విలవిల లాడిపోయాడు వెంకట్రావు. ఆమె అలాగ అనగానే— 'ఆమెకేమైనా తక్కువ చేశానా ?' అంటూ ఆత్మ పరిశీలన చేసుకో సాగాడు గతాన్ని నెమరువేసుకుంటూ.

తను చాలా జాగ్రత్తగానే సంసారం చేస్తూ, శక్తివంచన లేకుండా భార్యాబిడ్డలకి సుఖం, ఆనందం, తృప్తి కలుగచేయాలన్న తాపత్రయంతోనే ప్రతి విషయంలోను వ్యవహ రిస్తున్నాడు.

ఇరవై యేళ్లక్రితం చిన్న సూట్‌కేసు, జంఖానా పడకచుట్టతో వచ్చిన తను — మరో రెండేళ్లనాడే పెళ్లయి, ఇటు తల్లిదండ్రుల ఆసరాకాని, అటు అత్తవారి ఆసరా కాని లేకుండా సంసారం ప్రారంభించిన తను ఈనాడు ఇంటికి చెప్పుకో తగిన హంగులన్నీ కూర్చాడు. ఎప్పుడు డి. యే. ఎరియర్స్ వచ్చినా, ఓవర్‌టైమ్ డబ్బు వచ్చినా, మరే పైడబ్బు వచ్చినా వృధాగా ఖర్చుపెట్టకుండా ఉపయోగంగాను, హంగుగాను, శాశ్వతంగాను ఉండే వస్తువుల్నే కొంటూ రేడియో, సోఫా సెట్టు, గాడ్రెజ్ బీరువా, గాస్‌స్టవ్, కుక్కరు, కుట్టుమిషను, పందిరి మంచం వంటివి సంసారానికి ఏర్పరిచాడు. ఒకసారి — భార్య మోజు పడుతోందని అయిదు వందల రూపాయిలు 'లోను' తీసుకొని బంగారం గాజులు చేయించాడు. పెళ్లికి తన తల్లి దండ్రులు పెట్టిన రాళ్ల నెక్లెస్ ఇప్పటికీ వుంది. ఇంక నెలకొక వందరూపాయిల చీర కొనకపోయినా పండుగలకీ, పబ్బాలకి ఆమె మోజుపడ్డ చీరలు కొంటూనే వున్నాడు. స్టీలు సామానుకూడా ఇంట్లో తక్కువేం లేదు. రోజూ పంచభక్ష్య పరమాన్నాలు చేసు కోకపోయినా మామూలు టిఫిన్లు చేసుకోని రోజంటూ లేదు. ఉన్న నలుగురు పిల్లల్నీ — ఆరోగ్యంగాను, ఆనందముగాను ఉండేటట్లు జాగ్రత్తగానే చూస్తున్నాడు. పెద్ద బ్యాంక్ అక్కౌంట్లు లేకపోయినా ఏదో కాస్త 'సేవింగ్' కూడా వుంది. పోనీ తన ఉద్యోగం హీనమైన ఉద్యోగమా అంటే అదీ కాదు. సీనియర్ గ్రేడుకి చెందిన కేంద్ర ప్రభుత్వపు మూడవతరగతి ఉద్యోగం. రెండు పెద్దగదులు, స్టోరు రూం, వంటగది, ముందూ వెనకా ఇనప కటకటాలతో వరండా, కొళాయితో బాత్‌రూం, సెప్టిక్ లెట్రిన్, ఎలక్ట్రిక్ దీపాలు, ఫాన్, ఇల్లంతా నున్నని సిమెంటు గచ్చు—గల డిపార్టుమెంటు క్వార్టరులో నివాసం! ఇంటద్దె, కరెంటు ఛార్జీతో

> **అ-సామాన్యుడు**
>
> —కె. ప్రకాశరావు
>
> ఆంజనేయుడు
> సంజీవ నగాన్ని మోశాడు !
> దశకంఠుడు కాలకంఠుడి
> కైలాసాన్ని మోశాడు !
> హరి కూర్మ రూపియై
> మేరు పర్వతాన్ని మోశాడు !
> నేటి సామాన్యుడు
> వీరందరికన్నా ఎంతో ఘనుడు !
> బ్రతికినంతకాలం అధిక ధరల
> భారాన్ని మోస్తాడు ! !

సహా కోతలన్నీ పోగా జీతం నెలకి నాలుగు వందల రూపాయిలందుతూ ఏ ఇబ్బందులూ లేకుండా సాగిపోతోంది జీవితం

అయినా ఈ సంసారం గురించి అసం తృప్తి వ్యక్తపరుస్తోందేం తనభార్య ?

చిన్ననాటి స్నేహితురాలయిన జానకి జీవి తంతో తనజీవితాన్ని పోల్చిచూసుకొని ఇలాబాధ పడుతోంది ఆమె ! దానికి తనేం చేయగలడు?

జానకి భర్త నారాయణరావుకి ఇన్‌కమ్ టాక్సు ఇన్‌స్పెక్టరుగా ఈ ఊరు బదిలీ అయింది. నెలరోజుల క్రిందటే ఇల్లు అద్దెకు కుదుర్చుకొని కుటుంబాన్ని తీసుకు వచ్చేశాడు. అప్పటినుంచి అతని భార్యకి తన భార్యకి ఆ చిన్ననాటి స్నేహం మళ్లీ చిగురు తొడగడం ప్రారంభించింది:

మొదట అందరిలాగా మామూలుగానే ప్రారంభం అయినా అవకాశం. అదృష్టం కలిసివచ్చి కొందరి జీవితాలు ఊహించనంత ఉన్నతస్థాయి నందుకుంటాయి. ఇప్పుడు నారాయణరావు విషయంకూడా అంతేఅయింది. అతనుకూడా స్కూలు ఫైనలే పాసై మొదట గుమస్తా ఉద్యోగంలోనే చేరాడు. అయితేనేం ? — నెత్తిమీద సంసార బాధ్యత లంతగా లేకపోవడం వల్లను, కుటుంబంలోని వారి ప్రోత్సాహం, సహకారం లభించడం వల్లను ఆ ఉద్యోగం చేస్తూనే నైట్‌కాలేజీలో చదివి బి. కాం. పాసైయాడు. ఆ తర్వాత కొన్ని డిపార్టుమెంటు పరీక్షలు పాసయాడు. దానితో ఇన్‌కమ్‌టాక్స్ ఇన్‌స్పెక్టరు ఉద్యోగం లభ్యమయింది అతనికి. ఊరంతా హోదా, పలుకుబడి, రాబడికలిగి మూడు పువ్వులూ ఆరుకాయలుగా సాగుతోంది అతని జీవితం.

స్కూల్ ఫైనల్ పాసై, ఉద్యోగం అయీ అవడంతోనే నెత్తికెక్కిన సంసార బాధ్యతలు, బాధలతో — మనస్సులో కోరికలు ఉన్నా పైచదువులు చదవలేకపోయాడు తను. తత్ఫలితంగా తాబేటి నడకతో సాగిన తన ఉద్యోగజీవితం ఇరవైఏళ్ల సర్వీసు అనంతరం, ఈనాటికి సీనియర్ గ్రేడు గుమస్తా స్థాయికి చేరింది.

ఇందుకు తను నేరస్థుడా ?

వెంకట్రావు తన మనస్సుని ప్రశ్నించు కున్నాడు. దీనితో అతడు భార్యా బిడ్డలతో సరదాగా గడపలేని స్థితికొచ్చాడు. ఇంట్లో ఎవ్వరితోనూ మాటాడకుండా ముభావంగా ఉండసాగాడు.


తండ్రి ప్రవర్తనచూసి పిల్లలు కంగారు పడసాగారు. భర్త ముభావంగా వుండడం చూసి, అందుకు కారణం ఎరిగుండీకూడా, తన తప్పును అంగీకరించకపోగా, —"ఎందుకలా మొహం ముటముట లాడించుకుంటారు ? నేనేం లేని మాటా కాని మాటా అన్నాను కనుకనా ?" అంటూ సాధించింది పార్వతి మూడవరోజున.

"లేని మాటా కాని మాటా అన్నావని ఎవరన్నారు ?" అన్నాడు వెంకట్రావు.

"మరి ఉన్న మాట అంటే కోపం ఎందుకు ?"

"ఎందుకు బ్రతికున్నానా అని !"


"చూడండి, నాకలాగ లేనిది ఉందని చెప్పడం చేతకాదు ! — ఆ జానకిదగ్గర చూడండి ఎప్పుడూ బోలెడంత డబ్బు



"చాలా ఖరీదైనదా?"



"కాదు. ఇది కమలావారి తయారీ."



తక్కువ ఖర్చుతో
ఎక్కువ చూపులు!
కమలా
పోలియస్టర్ బ్లెండ్ సూటింగులు
CU A 1313

వుంటుంది. తనకి, మొగుడికి, పిల్లలకి రకరకాల మంచి మంచి బట్టలు, తన ఒంటినిండా బంగారం, బ్యాంక్ ఎకౌంట్, రోజూ ఎవరో ఒకరు పాలో, పెరుగో, పళ్లో, మిఠాయో పంపిస్తూ వుంటారు. మస్తుగా తింటూ రాజభోగం అనుభవిస్తున్నాది. నాకలాగ జరుగుతున్నదా ?— అంచేత సుఖం, ఆనందం గల జీవితం అంటే దానిదే అన్నాను !''

"నిజమే !''

భార్య రెండోసారి కూడా అదేరకమైన ధోరణిని వ్యక్తపరచడంతో వెంకట్రావు ఆవేదన మరింత అధికమయింది. దానితో అతడు మరీ తప్పు చేసిన వాడిలాగ బాధ పడుతూ భార్యాపిల్లలని తప్పించుకు తిరగ సాగాడు.

మరో నాలుగు రోజులు గడిచాయి.

ఆవేళ సాయంత్రం వెంకట్రావు ఆఫీసు నుంచి ఇంటి కొచ్చేసరికి ఇంట్లో పాతిక ముప్పయ్ సంవత్సరాల మధ్య వయసుగల అమ్మాయి అతడికి అగుపించింది. సామాన్యమైన నూలు చీర కట్టుకొని అతి సామాన్యంగా వుంది ఆమె. తన పిల్లలతో ఎవరో కొత్త పిల్లలు ఇంట్లో ఆడుకుంటూ కన్పించారు.

''మా మావయ్య కూతురూ పిల్లలూ వచ్చారు. భీముని పట్నంలో పెళ్లికి వెళుతూ ఇక్కడ దిగింది !'' అని చెప్పింది భార్య కాఫీ తీసుకొచ్చియిస్తూ.

''ఎక్కడ వుంటున్నారు ?''

''బెజవాడలో. వాళ్లాయన అక్కడ స్కూల్ మాస్టరు !''

ఆ అమ్మాయి తన భార్య దగ్గర చాలా చనువు ఉన్నట్టు ఇంట్లో స్వతంత్రంగా తిరగడం, ఆమె, తన భార్య వంటింట్లో కూర్చొని నిర్విరామంగా ఎన్నో కబుర్లు చెప్పుకోవడం గమనించాడు వెంకట్రావు. భార్య ముఖంలో వారం రోజులై లేని ఆనందం కూడా అగుపించింది అతడికి. ఆమె ఏమీ జరగనట్టుగా మామూలుగా వుంటూ తనతో సరదాగా మాటాడడానికి ప్రయత్నించడం కూడా గుర్తించాడు వెంకట్రావు. పిల్లలు కూడా సరదాగా ఆడుకుంటూ కన్పించారు. ఆ అమ్మాయి కూడా అతడితో మాటామాటా కలపసాగింది. దీనితో వెంక

ట్రావు కొంత బాధను తాత్కాలికంగా మరచాడు.

మూడోరోజు సాయంకాలం వెంకట్రావు ఆఫీసు నుంచి ఇంటికి వచ్చేసరికి ఆ అమ్మాయి, పిల్లలు కన్పించలేదు.

"మీ మావయ్య కూతురు వెళ్లిపోయిం దేమిటి ?" అని అడిగాడు భార్యని.

"వెళ్లిపోయింది!...మొదట కాఫీ, టిఫిను తీసుకొచ్చి అన్నీ చెబుతానుండండి!" అంటూ వెళ్లింది భార్య. పదిరోజులై లేని ఉత్సాహం, ఆనందంతో భార్య అగుపించడం చూసి ఆశ్చర్యపోయాడు వెంకట్రావు. బట్టలు మార్చుకొని, ముఖం, కాళ్లూ, చేతులు కడుక్కొనివచ్చి కూర్చున్నాడు.

యింతలో భార్య ప్లేటులో బజ్జీలు, గ్లాసుతో నీళ్లు, ఫ్లాస్కుతో కాఫీ తెచ్చి టీపాయ్‌మీద పెట్టి ఎదురుగా వున్న సోఫాలో కూర్చొని చెప్పడం ప్రారంభించింది.

"దానికీ నాకూ చిన్నప్పటి నుంచీ ప్రాణ స్నేహం. మా యిద్దరిమధ్యా ఎప్పుడూ ఏ రహస్యాలూ వుండేవి కావు. అరమరికలు అంత కంటే లేవు. ఎంత చెప్పకూడని రహస్యాలైనా ఒకళ్లకొకళ్లం చెప్పుకొనేవాళ్లం. మన పెళ్లి కొచ్చింది కూడాను. మన పెళ్లయిన మూడేళ్లకే దాని పెళ్లయింది. మూడువేలుకట్నంతో సెకండరి గ్రేడు మేస్టరుకిచ్చి పెళ్లి చేసేరు. ఇప్పుడు బెజవాడలో వుంటున్నారు. వాళ్లాయన పినతల్లికూతురి పెళ్లికని భీమునిపట్నం వెళు తున్నాది. మన పెళ్లిలో కలుసుకున్న తరువాత మేమిద్దరం మళ్లీ ఇదే కలుసుకోవడం! తన సంసారపు సంగతులన్నీ చెప్పింది.

వాళ్లాయనకి ప్రావిడెంటు ఫండు కోతపోగా నెలకి రెండు వందల ముప్ఫయ్ రూపాయలు జీతం అందుతుందట. ప్రైవేట్లవల్ల నెలకి డెబ్భయ్ రూపాయిలొస్తాయిట! అందులో ఇంటద్దె నెలకి ముప్ఫయ్ రూపాయి లిస్తున్నా రట. ఇల్లు చాలా చిన్నదట. ముందో చిన్న జాఫిరి, తర్వాత ఒక చిన్నగది, ఆ తర్వాత వంచపాళీ—అందులోనేవంటా భోజనాలూనట. దొడ్డి ఎనిమిదిళ్ల వాళ్లకీ ఒక్కటేనట. పెరట్లో బయటనే స్నానం చేసుకోవాలట. స్నానాలకి బాత్‌రూం కాని, ప్రత్యేకస్థలం కాని లేవుట. వీళ్లింటికి వందగజాల దూరంలో వీధిలో పబ్లిక్ కుళాయి ఒకటుందట. దానివే కాని ఇంట్లో నీటి సౌకర్యంలేదట. ఆ కొళాయి దగ్గరకూడా ఊరంతరద్దీట! గంట సేపు నిల్చుంటే బిందెడు నీళ్లు దొరకడం కష్టంట. అంచేత నీళ్లు పాచిపనికి, నీళ్లు పోయడానికి నెలకి పదిహేను రూపాయిలిచ్చి మనిషిని పెట్టుకున్నారుట. నెలకి అయిదురూపాయిలు కరెంటు ఛార్జీ అవుతుందట. ఇవన్నీ పోగా మిగిలిన రెండు వందలేభై రూపాయిలతో ముగ్గురు పిల్లలూ మొగుడూ పెళ్లాం కాలక్షేపం చేయటం చాలాకష్టంగా వుందట. పాపం, ఒక్కటికూడా మంచి చీర లేదండీ! మన యిల్లు, మన సంసారం చూసి ఎంతపొంగి పోతున్నాదో—'నువ్వెంత అదృష్టవంతురాలివే' అంటూ. పెళ్లికి మంచి చీరలేనా లేకుండా వెళితే అందరిలోనూ చిన్నతనంగావుంటుందని వెళ్లనందిట. వాళ్లాయనకి పరీక్షల టైము. ఆయన వెళ్లడానికి వీలులేదట. దగ్గరవాళ్లు—ఎవరూ వెళ్లకపోతే బాగుండదని, దీనిని వెళితే కాని వీలులేదని బలవంత పెట్టేడట! ఎలా వెళ్లడమే అంటూ యేడ్చింది. నా దోరు బియాన్ చీర, ఒక పట్టుచీర, రెండు టెరీకాట్ చీరలు, నెక్లెసు ఇచ్చి పెళ్లిలో వాడుకొమ్మని చెప్పేను!

వెంకట్రావు భార్య చెప్పినదంతావిన్నాడు—"పోనీ, దరిద్రంలో మనకి తీసిపోకుండా వున్నా రన్నమాట!" అన్నాడు టేబిల్ మీదున్న వార పత్రిక తీసి తలదూరుస్తూ.

భర్త అలాగ అనడంతో అప్పటికి మరేమీ అనకుండా వంటింటిపని చూడడానికి వెళ్లి పోయింది పార్వతి.

మరో గంటన్నర తరువాత భర్తని భోజనా నికి పిలిచింది పార్వతి. భర్త ప్రక్కనే తనూ భోజనం చేస్తూ ఎన్నో కబుర్లు చెప్పసాగింది. అన్నీ వింటూ 'ఊఁ' అనడమే తప్ప ఎక్కువగా మాటాడలేదు వెంకట్రావు భార్యతో.

భోజనాలయాక రాత్రి తొమ్మిదిన్నరకి వంటింటి పనంతా ముగించి గదిలో కొచ్చింది పార్వతి. పిల్లలంతా నిద్రపోతున్నారు. భర్త కూర్చొని పేపరు చదువుతున్నాడు. పార్వతి భర్తవద్దకు వచ్చి చేతుల్లోవున్న పేపరుని లాక్కొని టేబిలుమీద పడేస్తూ—"ఇంకా కోపమేనా ?"అని అడిగింది.

"పెళ్లాం, పిల్లలకి సుఖం ఆనందం ఇవ్వలేనివాడికి కోపం ఏమిటి ?" అన్నాడు వెంకట్రావు.


"మీరుండగా నాకూ పిల్లలకీ సుఖానికీ ఆనందానికీ ఎప్పుడూ లోటురాదు!"అంది పార్వతి.

"నెలకి నాలుగొందలరాళ్లు తెచ్చుకొనే గుమాస్తా వల్లలోటుకాక మరేమిటి ?"

"ఇంక చాలించి లేవండి, పదవుతూంది; పడుకుందాం!" భర్తని మరేవీ అన నీయకుండా రెక్కపట్టుకుని లాగింది పార్వతి.

"పూర్వం ఒక రాజుగారు గోడమీద ఒక చిన్నగీత గీసి దానిని ముట్టుకోకుండా పెద్ద గీత చెయ్యమని కొలువులోవారిని అడిగారట. వెంటనే మంత్రి లేచి ఆగీత ప్రక్కనే అంత కంటే చాలా చిన్నగీత గీశాడట. దానితో రాజుగారు గీసిన చిన్నగీత పెద్దగీత అయిపోయి ఊరుకుందట." భార్యపక్కన పడుకుంటూ అన్నాడు వెంకట్రావు.

"ఇదుగో, మరా సంగతులేవీ ఎత్తొద్దని చెప్పేనా ?—చెప్పినమాట బుద్ధిగా వినాలి!" అంది పార్వతి భర్తని పెనవేసుకుపోతూ.



కొడిగట్టిన దీపాలు



'ఊర్వశి'

అది అక్టోబరు నెల ఆఖరి వారం.

అంతకు క్రితం రెండురోజులనుండి ఆకాశం మబ్బుపట్టి, అంతకు క్రితం రోజు సాయంత్రం నుండి సన్నని వానపడ నారంభించింది. ఆరోజుదయంగాలి తోడ్పడింది వానకు. ఉదయంవేళ ప్రారంభమైన గాలివాన సాయంత్రానికి ఉధృతమైంది.

రేడియో ఏదో చెప్పిందట ఆరోజుదయం.

అసలు రేడియో చాల విషయాలు చెపుతూ ఉంటుంది. కానీ వినేవాళ్లే తక్కువ. వినగలిగే వాళ్లు చాలతక్కువ. కాని విననోచని వాళ్లు మాత్రం చాల ఎక్కువ. బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిందని, ఆ గాలులు ఆ సముద్రతీరప్రాంతంమీదుగా పయనించి పోగలవని అందరూ వినలేదు. ఆ ఊరి మీదుగా, ఆ పూరిళ్లమీదుగా ఆగాలులు ప్రయాణిస్తాయని ఊహించినవారు చాల తక్కువ. వారి నుండి కొందరు విన్నారు. విన్నవాళ్లు చెప్పుతున్నారు. అలాగ విననివాళ్లు చాలమంది ఉన్నారు చంచమ్మగాని, దానికొడుకు కుంటి రంగడుగాని, వాడి తమ్ముడు కాసులు గాని వినలేదు.

కాని వీచేగాలుల భావం అందరికీ తెలుసు. వీచే గాలుల తీవ్రత అందరికీ తెలుసు. గాలి పాడినపాట అందరూ విన్నారు. అది వానకాదు. ఒట్టిగాలికాదు వెరలి గాలివానకాదు అసలుసిసలు తుఫాను

అది తుఫాను అనే అర్థం చేసికుంది, గోనెపట్టా మీద మెడవరకు చిరుగుల దుప్పటిని కప్పుకుని గాలిలో రెపరెపలాడుతూ వెలుగుతున్న బుడ్డి దీపాన్నిచూచి, గాలిని వింటున్న చంచమ్మ, మలేరియా జ్వరంతో బాధపడుతూ, చలికి వణుకుతు. ఆమెకు కొంత దూరంలో అదే రకపు గోనెపట్టా మీద సన్నని కుంటికాళ్లు కడుపుకు దగ్గరగా తెచ్చుకుని తమ్ముడి రాకకోసం ఎదురుచూస్తున్న రంగడితో కూడా చంచమ్మ అదే విషయాన్ని చెప్పి, అది తుఫానని ధ్రువపరచింది

అప్పటికే రాత్రి ఎనిమిది గంటలయింది. ఏడు గంటలకే వచ్చే కాసులు అప్పటికీ రాలేదు కడుపులో ఆకలి కరకరమనసాగింది రంగడికి. తల్లినేదో అడగబోయాడు. కాసులుకోసం ఎదురుచూచే ఆమె కళ్లలోని ఆవేదనను చూచి ఆగిపోయాడు. నాలుగు నెలల ప్రొద్దుటు మలేరియా జ్వరంలో మూలబడిన చంచమ్మ కదలలేనిదై, సంసారాన్ని ఈదలేని అసమర్థురాలై మూలుగుతున్నప్పుడు, చిన్న వయసులో సన్న కాసులు బస్టాండులో మూటలు మోసి ఇంటిని నడుపుతూంటే, తన అసమర్థతను తలచుకొని కుమిలిపోయే ఆమెలో రగిలే సంఘర్షణ రంగడికి తెలియనిదికాదు ఆమెలో రగిలే బాధవాడికి అర్థంకాకపోలేదు తాను బ్రతికి ఏం చేయగలడనే నిస్పృహ, తను తన పిల్లలకు ఏరకంగా సహాయకారి కాదన్నభావాలు చంచమ్మలో ఉన్న సంగతిమాత్రం వాడికి తెలియదు నడువకాళ్లులేని ఎవరికీ ఉపయోగపడని తనలాంటి వాళ్లు ఎందుకు బ్రతికి ఉండాలో వాడికి తెలియదు అసలు తనలాంటివాళ్లను దేవుడెందుకు సృష్టిస్తాడో వాడికి తెలియదు

కాని వాడికి ముఖ్యంగా తెలిసింది ఒకటి ఉంది ఆకలైనప్పుడు "హోయమ్మా! ఆకలే!" అని అనటం. అది సదా అన్నివేళలాకాదు ఆమెతో ఏకాంతంగా ఉన్నప్పుడే. ఒక్కొక్కప్పుడు వాడి అంచనా తప్పుతుంది ఆ సమయంలో తల్లి ఏమంటుందో, ఏమనితిడుతుందో వాడికి తెలుసు "హోరి యదవ సచ్చినోడా! తిండంటే నానేడ తెచ్చేదిరా? నానేమన్నా సంపాయిస్తన్నానా? ఈ చలిజ్వరం నా పేనాలు తీస్తావుంటే నానే ఇంటికాడ కెళ్లేదిరా? సాయమిచ్చినోడా? తమ్ముడు సంపాయిస్తె ఉండేటి [illegible] తింటావుంది ప్రొద్దస్తమానం "ఆకలో! ఆకలో!!" అంటే నానేడ తెచ్చేనా? దొంగ సచ్చినోడ! సన్నాసి నష్టపుగుంటా? యదవ సచ్చినోడా!!" ఈ రకంగా సాగిపోతాయి ఆమె తిట్లు కాని అది నిజంగా కోపంకాదని, అలాంటి కోపం ఎంతో కాలం ఉండదని వాడికి తెలుసు ఆమెకోపం అంతలోనే కరిగిపోతుంది. కన్నీరు పెట్టుకొని, అంతఃకరణతో బాధపడుతూ, లేచివచ్చి కౌగిలించుకొని బోరున ఏడుస్తుంది

"ఎందుకొచ్చిందాన్ని ఎన్నిమాటలన్నాను నాజిమ్మడి పోనాదికాదు యదవబతుకు! కన్నపిల్లలకి కూడెట్టలేని బతుకెందుకు? పుట్టనొచ్చాను పోవనియ్యదు బతకనీయదీ మాయదారిరోగం" అని ఆమె దుఃఖంతో కుమిలిపోవటం వాడికి తెలుసు.

తల్లి తిడితే ఏడుపొస్తుంది వాడికి. తల్లి ఏడ్చినా ఏడుపొస్తుంది వాడికి. అసలు తన బతుకును చూచుకుంటేనే ఏడుపొస్తుంది వాడికి తొడవరకు బలిష్ఠంగా ఉన్నా సన్నబడి ఎముకకు అంటుక్కుని వేలాడే కాళ్లు, వెయ్యిపు పాదాలలా మెలితిరిగిన పాదాలు, నల్లని శరీరం, చిన్నతనంలో నుదుటును చుట్టసుకాల్చి పెట్టగా ఏర్పడిన నల్లని మచ్చ, చెప్పుకోలేని దైన్యం— అన్నీ అతనిలో ప్రస్ఫుటపడి ఉండగా, ఏడ్వడానికి వీలు కాని బాధతో, గజ్జికుక్కలాగ,

పెంటమీద పురుగులాగ ఉన్న తనకా జీవితాన్ని దేవు డెందుకిచ్చాడో వాడికి అర్థంకాలేదు. అసలు అలాంటి జీవితాన్ని ఏంచేసికోవాలో అర్థం కాలేదు వాడికి.

బలమైన కాళ్లతో, ఆడుతూపాడుతూ, పోయే తనలాంటి పిల్లలంటే వాడికి ఈర్ష్య. పద్నాలు గేళ్లు నిండని తనజీవితంలో అంతటి దీనమైన పరిస్థితి రాసిపెట్టి ఉన్నందుకు వల్లమాలినదుఃఖం, బాధవాడిలో సుడులు తిరుగుతాయి. 'వాళ్ల కళ్లెం దుకు బలంగా ఉండలి ? తన కాళ్లెందుకు బలహీన ములై ఉండాలి?' అది వాడి బాధ. కాని అంత దుఃఖం లోనూ తన తమ్ముడు తనలాగ లేనందుకు, పైగా బలిష్టంగా ఉన్నందుకు వాడికి ఆనందం. కసులే వాడి బలం. తన తమ్ముడిని చూచి ఆనందపడతాడు. గర్వపడుతాడు. తమ్ముడు కనిపిస్తే దృష్టిని పొందిన కబోదిలా ఆనందపడతాడు.

రహస్యంగా తల్లిచూడకుండ తనకాళ్లవైపు చూచుకుంటాడు. మెలితిరిగిన తనపాదాల నిమురు కుంటాడు. బలహీనమైన తనకాళ్లను తదేకంగా చూచుకుంటూ కూర్చుంటాడు. ఒక్కొక్కప్పుడు వాడికాళ్లు, అందరికాళ్లలాగ బలిష్టంగా ఉన్నాయని పిస్తుంది వాడికి. క్రింది పెదవిని పళ్లతో బిగబట్టి రహస్యంగా లేచి నిలబడాలని నడవాలని ప్రయత్ని స్తాడు.

రంగడు గోడను పట్టుకుని లేవడం, పడి పోవటం, కళ్లారా చూస్తూ, అలాంటి ప్రయత్న మేదీ చేయవద్దని చెప్పాలనుకుని నీరసంమీద చెప్ప లేక నేలమీదపడిపోయిన రంగడిని చూచి కన్నీరు పెట్టుకుంటుంది చంచమ్మ. ఒంట్లో ఏమాత్రం శక్తి ఉన్నా వచ్చిలేవ దీస్తుంది. అప్పటికప్పుడే నీరసంవచ్చేస్తేకోపంమీద రంగడిని చావ బాదేస్తుంది. తిడుతుంది. తరువాత భోరున ఏడుస్తుంది. అదంతా రంగడికి మామూలే. తల్లితిట్టిన తిట్లు, కొట్టిన దెబ్బలు, వాడిని బాధించలేకపోయినాఆమె ఏడుపు మాత్రం వాడిగుండెల్ని పీల్చి పిప్పిచేస్తుంది.

'నాను సచ్చిపోతాను బగమంతుడా ! నన్ను తీసి కెళ్లిపో !'' అని దేవుని కోరుకుంటాడు రంగడు. మవునంగా ప్రార్థిస్తాడు. దేవుడు వాడి ప్రార్థనను ఎంతవరకు విన్నాడో వాడికే తెలియదు. వాడు మాత్రం ప్రార్థనలమూగగానేచేయాలి. చంచమ్మ వింటే వూరుకోదు. తిట్టదు. కొట్టదు. తల బాదుకొని ఏడుస్తుంది. తల్లి ఏడుస్తూంటే వాడిగుండె ఏమిటో అయిపోతుంది. తల్లితోపాటూ వాడూ ఏడ్చేస్తాడు.

'మాయమ్మ యాడవకూడదు'—అది వాడి నిశ్చయం.

'నాను సచ్చిపోతే మాయమ్మ ఏరువదూ ? ఏడుస్తాది.'' ఆలోచనవచ్చినప్పుడల్లా వాడిగుండె గుభిల్లుమంటుంది. ''మాయమ్మ, మాయమ్మ ఏడిస్తే నాను సూడగల్నా ? సూసియాడకండ ఉండ గల్నా ? మాయమ్మ ఏడిస్తే నాకేడుపొస్తాది. నానేడిస్తే మాయమ్మ ఏడుస్తాది. ఇంకెట్టా ఏడ వటం బగమంతుడా ?''—ఏడుపొస్తుంది వాడికి.

తాను చచ్చిపోయిన తరువాత తనతల్లి ఏడ్చినా తాను చూడలేడన్న సత్యంకన్నా, తను చచ్చిపోయిన తరువాత తనతల్లి తనకోసం గుండె బ్రద్దలయ్యేలా ఏడుస్తుందన్న సత్యం మాత్రం వాడికిచావు కన్నా, తన దీనావస్థకన్నా, కఠినంగా క్రూరంగా ఉంటుంది.

''నాను సచ్చినా అమ్మేడుత్తాది. నాను బతికున్నా అమ్మేడుత్తాది. ఇంకెట్టావస్వడం బగమంతుడా?''— ఆలోచనలో పడతాడు వాడు.

'నాను సచ్చినా సవ్వను. మాయమ్మకోసం బతి కుంటా. నాను సవ్వను'—అనుకుంటాడప్పుడప్పుడు.

''కనక మాలచ్చిమి గుడికాడికో, ఎంకటరమణ మూర్తిగుడికాడికో నన్ను తీసికపోరా తమ్ముడూ? నేను అందర్నా గుడ్డపర్చుకుని సంపాయిస్తాను'' అన్నాడొకసారి వాడు కాసులుతో. తండ్రి బతి కున్న రోజుల్లో, తల్లితండ్రి తీసికెడితే వెంకట రమణ మూర్తి గుడికెడుతూ, తల్లిచంకలోనుండి, కుంటో ళ్లను, గుడ్డోళ్లను వారి ముందు డబ్బులువేసే వాళ్లను చూశాడు. వాడి హృదయ ఫలకంనుండి చెరిగిపోని ఆ దృశ్యం, వాడికి జీవితంమీద ఆశ కలిగిస్తూ ఉంటుంది.

కాని వాడి కోరికమాత్రం కాసులికి నచ్చలేదు.

మినీ ఇంటర్వ్యూ



'చదువుకో వలసిన రోజులుకావు ఇవి ! చదువు కొనుక్కో వలసిన రోజులు ! అడ్మిషన్ మొదలు నోట్ బుక్కుల వరకూ రూపాయలు వెదజల్ల వలసిందే ! ఈ దుస్థితిలో భారతదేశములో విద్యా వంతులు ఎలా పెరుగుతారు ?...' అని అడిగింది— ఈనాటి చదువుల గురించి చెబుతూ కుమారి కపిల సంధ్య. విజయవాడ అమ్మాయిల కాలేజీలో చదువుకుంటున్న సంధ్యకు ఎప్పుడూ ఫస్టు మార్కులే !...

ఎన్నో సాంస్కృతికోత్సవాలలో పాల్గొని ఎన్నో బహుమతులు అందుకున్న సంధ్య— 'మరీ పుస్తకాల పురుగులాగ చదవటం కంటే ... కాస్త రిలీఫ్ కోసమయినా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలి...' అంటుంది.

సినిమాలంటే పిచ్చిలేదు ! ఇష్టం మాత్రం వుంది ! ఉద్యమాలు, సమ్మెలూ అంటే ... సరదా — కారణం ... సెలవులు వస్తాయట ! డాక్టరేట్ పొందాలని కోరిక.

[గీతా ఫీచర్స్.]

''పోరన్నియా ! నికిదేంబుద్దిరా ? నానేమైపో నాన్రా! ముష్టిడుక్కోనానికి మనము ముష్టోళ్లమా? అయ్యేబతికుంటే బంటురోత్తయినా, తాసీల్దారులాగ ఉండేటోడు కాడా ? మనమ్మకే ఈ సలిజొరం రాకపోతే నీవిసుంటి మాటలనేటోడినా ? అయినా నానేమైపోనాను ఇంకెప్పుడి సుంటి మాటలనబోక. నాకు కోపమొస్తాది. ఆ !''—అని అనేవాడు కాసులు.

''మనం ముష్టోళ్లమా ? కానేకాదు'' అను కున్నాడు రంగడు తమ్ముడితో అన్నమాటలను తల్లితో అనటానికి వాడికి ధైర్యం లేకపోయింది.

''అయ్యే బతికుంటే......'' కళ్లల్లో నీళ్లు తిరిగాయి వాడికి. గతాన్ని తలచుకో బుద్ధికాలేదు.

''అమ్మకే మాయదారి జొరం రాకపోతే అమ్మి ట్టాంటి మాటలనేదా ? అమ్మమంచిది. శాన మంచిది. తమ్ముడో ?... ఆడూ శానమంచోడు. ఆడుదరమ పెబువు. ఆడే సంపాయించకపోతే ఏమై పోదురంతా? నానే మంచోణ్ణికాను. ఈ కాళ్లతో ఎందుకీ బతుకు ? సవ్వాల ? ఎవురికీ తెలియక సవ్వాల!! అమ్మకే తెలీక సవ్వాల!!!.....'' బయట గాలి ఉధృతంగా వీస్తూంటే చావాలనే కోరికబలీయ మైంది వాడిలో.

అంతలో వాడి కడుపులో ఆకలి కరకరలాడింది. ''అమ్మా ఆకలే!''—నోటిదాక వచ్చింది.

కాని తల్లి ముఖం చూస్తే వాడికామాటలనాలని పించలేదు.

ఎడతెరపిలేని తుఫానులో, కాసులు బస్సు స్టాండుదగ్గర డబ్బు సంపాదించాలన్న దృష్టితో ఎంతయాతన పడుతున్నాడో, ఏమవుతున్నాడో, అని చంచమ్మ తల్లడిల్లిపోతోంది. ఆమె కాకలిబాధ మీద దృష్టిలేదు. గాలివీస్తున్నప్పుడల్లా కాసులేమై పోయాడో అనే బాధ ఆమె గుండెల్లో సుడులు తిరగ సాగింది.

గాలి తీవ్రంగా వీస్తూనే ఉంది. వర్షంకూడ గాలికి వంతపాడుతునే ఉంది.

తొమ్మిది గంటలవేళయినా కాసులు రాలేదు.

చంచమ్మ ప్రక్కమీదనుండి లేవాలని, తలుపు వరకు వెళ్లి, కొడుకు వస్తున్నదీ లేనిదీ చూడాలని తాపత్రయ పడుతోంది.

రంగడు ఆకలి నాపుకోలేక పోయాడు.

నెమ్మదిగా తల్లి దగ్గరకు డేకురుకుంటూ వెళ్లాడు మధ్యాహ్నం ఆమె తినగా మిగిలిన ఎండు రొట్టె ముక్క ఉంటుందేమో అని ఆశ. ఆ ముక్క మిగల లేదన్న సంగతి వాడికి తెలియదు. ''అమ్మా! ఆకలే!'' అన్నాడు రంగడు. కాసులు రాలేదన్న బాధతో సలిగి పోతున్న చంచమ్మ. తన ఆవేశానాపుకోలేక పోయింది. రంగడు తన్నులు తప్పించుకోలేకపోయాడు.

''యదవ సచ్చినోడాని ! తమ్ముడ్రానేదన్న బాధ ...మగాని, తిండిగావల్సి వచ్చినాదిరా! తిండి! మాయ సచ్చినోడానీ! నాను సచ్చిన్నాడుగాని నీకీ ఆకలిపోదురా! యదవకానా!. . .'' ఆవేశంతో తిట్టుకుంటూ పోతోంది చంచమ్మ.


''రంగడి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. తల్లి తిట్టి నందుకు కాదు. తల్లి కొట్టినందుకు కాదు. తుఫాను అంత తీవ్రంగా ఉన్నప్పుడు తను తమ్ముడి గురించి



మీ వంటి అందమైన వారివి
అందముగా రూపొందించుటకు

ఐటెక్స్
సౌందర్య సాధనములు

మనోరంజకమైన రంగులలో ఐటెక్స్ స్పెషల్ బిందీ (తిలకం) యిప్పుడు ప్లాస్టిక్ సీసాలలో దొరుకుచున్నది.



Aravind Laboratories
MADRAS-33

AL 6

ఆలోచించక ఆకలి గురించి ఆలోచించినందుకు. అసలు తమ్ముడేమైపోయాడో అనే ఆలోచన తన బుర్రకు రానందుకు ఏడిచాడు రంగడు.

రంగడి బాధ అర్థమైంది చంచమ్మకు. దుఃఖాన్ని పట్టలేక పోయింది. గబుక్కున రంగడిని అక్కున చేర్చుకుంది. తల నిమిరి, ఒళ్ళు నిమిరి ఏడ్చింది. తన చేతగాని తనానికి తన్ను తిట్టుకుంది. కొంతసేపు రంగడిని పట్టుకుని ఏడిస్తేనే గాని బాధ తగ్గలేదు. రంగడు తల్లి కళ్ళు తుడిచి తన కళ్ళు తుడుచుకున్నాడు. ఏడ్వవద్దని బ్రతిమిలాడాడు. ఆమె కళ్ళను పూర్తిగ తుడుచుకోగానే ఆమె ఒడిలో తలదాచుకుని ఉండిపోయాడు. అప్పటికి వాడు ఆకలిని మరచిపోయి చాల కాలమైంది.

నిశ్చల నేత్రాలతో చూస్తూ కూర్చుంది వీధి వైపు చంచమ్మ. తుఫాను గాలి వెంటా తలుపు తోసుకుని ఇంటిలోకి ప్రవేశించాడు కాసులు. తల మీదనుండి నీరు ధారాపాతమై ప్రవహిస్తుంటే తలుపు దగ్గర నిలబడి గడగడ వణికిపోతూ అక్కడనుండే చొక్కావెనుకనుండి పొట్లాలను తీసి తల్లి కందిస్తూ నిలబడ్డాడు కాసులు.

తమ్ముడిని చూశాడు రంగడు. పోయినదేదో దొరికినట్టనిపించింది వాడికి.

"వోయమ్మా! తమ్ముడొచ్చిసినాడే! తమ్ముడు" అంటూ ఆనందంగా కేక వేశాడు. లక్ష రూపాయలు లాటరీలో తెచ్చుకన్నవాడి ఆనందం కన్నా ఏమాత్రం తక్కువ కాదు వాడి ఆనందం.

అన్నను చూచి ఆప్యాయంగా నవ్వాడు కాసులు. అక్కడనుండే చేతిని ముందుకు చాచి "అమ్మా! ఇదిగోనే నీకు రొట్టె, మాకు పప్పులు సన్నం. ముందగల పట్టుకో. తడిసి పోతంది." అన్నాడు కాసులు. చంచమ్మ వాటినందుకుంది.

దీపం బుడ్డి ముందు పప్పులు సన్నం పొట్లాలని విప్పుతూ "రంగా! రా! రా! "పిలిచింది చంచమ్మ.

"తమ్ముడ్రానియ్యే! ఆడూ నానూ, కలిసే తింటాం! వోర తమ్ముడా! తడి గుడ్డలిప్పెయరా!" అంటూ దేకురుకుంటూ వెళ్ళి పాత పాడిన ఒక పాతేజీ పెట్టెలోనుండి ఉతికి ఆరేసికున్న తన చొక్కా-లాగూ తీసి దేకురుకుంటూవెళ్ళి కాసులు కందించాడు. కాసులు చూడకండ కన్నీరు తుడుచుకుంది చంచమ్మ.

కాసులు తడిచొక్కాను వీధిలో పిండుకొని తల తుడుచుకొని రంగడు యిచ్చిన వాడి బట్టలు కట్టుకుని, పెద్ద మగాడిలా జుత్తును పైకి ఎగదువ్వుకొని "రా! రా! అన్నయ్యా' అంటూ రెండు సత్తు గిన్నెల ముందేసుకుని కూర్చున్నాడు. చంచమ్మ ప్రక్కమీదే కూర్చుని పప్పులుసన్నం ఇద్దరికి సత్తు గిన్నెల్లో వేసి వారి ముందు వుంచింది

భోజనం చేస్తూ తన ఆలస్యానికి కారణంచెప్పాడు కాసులు.

"గాలి వాన సేత లాష్టు బస్సు రానేదు. వస్తాదేమో అని ఆశ. ఒలపచ్చిడానికి మనసుగా నేదు అనలిసుంటి రోజుల్లోనే ఎక్కువ కూలీ కిటుద్ది అందుకే బస్సు కోసరం ఉండిపోయినాను. రికసాలు

ఏటికయ్యే సద్దుకున్నాయి. నాను మరిద్దరమే మిగిల్నం. బస్సు రాలేదు గాని స్టాండుకాడి నుండి ఒటేలుందిసూడూ అక్కడున్నండి ఒక పెట్టె మోయించినాడు. నడిపించినాది తక్కువ దూర మైనా రూపాయి డబ్బులిచ్చినాడు'' అన్నాడు. అంతలో ఏదో జ్ఞాపకం వచ్చి లేచి ఆరేసిన చొక్కా జేబులోంచి రూపాయి నోటును తీసి తల్లి చేతిలో పెట్టి - ఇయ్యాలకిది మిగిలినాది'' అన్నాడు కను బొమలెగరేస్తూ. అంత ఎక్కువ మొత్తం మిగ ల్చటం అదే మొదటి సారి వాడికి. కాసులు తల నిమిరింది చంచమ్మ ప్రేమతో.

అన్నం తినటం ముగించి ఇద్దరూ చేతుల గిన్నెల్లో కడుగుకున్నారు. గిన్నెల్ని ఒకమూలకు సర్దాడుకాసులు ఇద్దరూ చెరో ప్రక్కన గోడలకు చేరువుగా గోనెం కాల పర్చుకుని నిద్రకుపక్రమించారు. కాసులు నిద్ర పోక కబుర్లు మొదలు పెట్టాడు

''రోజుకు రూపాయి మిగిల్చాదనుకోయే అమ్మా! నెలకెంతవుద్దే ? .. . నెలంటే ముప్పయి రోజులే ? అంటే ముప్పయి రూపాయిలవుతాది సమ్మచ్చరానికో ? . ఏటే అమ్మా! . సెప్పవు ? సమ్మచ్చరానికైతే బోలెడవుద్ది . . రావుణ్ణి అడిగితే సెప్తాడులే! ఆడు అయిదోతరగతి పంతులు బడిలో సదివాడంట .. అమ్మా! ఆడు పద్దేలు కూడ సవుతాడు. సినేవాలు గోడమీద సూసి సదివి ఆడే సెప్తాడు. . ఆడికన్నీ ఎరిక . ఆడే అంటాడు . 'వోరి కాసులూ! మన మెంత కాలం మూటలు మోసినా గి బతుకులింతే కాని వోపిక పట్టాల . మరి మన సూరయ్య . కొడుకులేడూ. . సిత్రిగాడు. . . ఆడు. ..మరి మననాగే మూటలు మోసేటోడా ? మరేమన్నానా ? అయితే ఆడు సంపాయించిందంతా ఖర్చు పెట్టే లేదు వాళ్లమ్మకాడ దాచినాడంట . దాచే మరి . ' రిక్సా కొన్నాడుగదా ?. . మనం కూడ అట్టానే సెయ్యాలా! ' అంటడు అమ్మా! ఇంటున్నావే! నాను కూడ రిక్సా కొనెత్తానే అప్పుడు . వోర అన్నయ్యా! అసలు నిన్ను నేలమీద నడనీను. రిక్సా మీదే సినేమాలకెల్తాం. .'' చెప్పుకోపోతున్నాడు కాసులు.

చంచమ్మ మవునంగా వింటున్నది వాడు కబు ర్లను. రంగడు వూ కొడుతున్నాడు ఉత్సాహంలో. మధ్యమధ్యన ప్రశ్నలు వేస్తున్నాడు. 'ఇంత చిన్న బుర్రలో ఎంత పెద్ద వూహలున్నాయి!' చంచమ్మ కళ్ల నీళ్లు తిరిగాయి ఇక ఎట్టి పరిస్థితులలోను రంగడిని కొట్టకూడదని నిశ్చయించుకుని వోపిక తెచ్చుకుని ఇద్దరికీ చిరుగుల దుప్పట్లు కప్పి దీపం తగ్గించి తన ప్రక్కకు చేరింది చంచమ్మ


మాటాడుతూ మాటాడుతూ నిద్ర కొరిగాడు కాసులు . కాసులు నిద్రకొరగగానే తను గోడకు దగ్గరగా జరిగి నిద్రకుపక్రమించాడు రంగడు

చెరో గోడ ప్రక్కగా, చిరుగుల దుప్పట్లలో కాళ్లు ముడుచుకొని పరున్న ఇద్దరి పిల్లల్ని చూచి 'నాను ఏదైపోయినా బాధనేదు. కాసులే రంగడికి కాళ్లు ఆడు అన్నకింత తిండి పెట్టకపోడు .ఏటో. . యదవ బతుకులు .'' నిట్టూరుస్తూ కళ్లు మూసు కుంది చంచమ్మ.

గాలి అవతల ఏడుస్తూనే ఉంది ఒక్కొక్కప్పుడు గుయ్యి గుయ్యని శబ్దం చేస్తోంది. అప్పుడప్పుడు కొద్ది సేపు విశ్రాంతి తీసుకుంటున్నాది గాలిలో గాలిలో గుయ్యన్న శబ్దం అలలు, అలలుగాలేచి పడు తూంటే నేల మీది నీరు ఎత్తునుండి పల్లానికి ప్రవహిస్తూ గాలి తాకిడికి కొంత లేచి పడుతోంది పైకి గాలి తీవ్రంగా వీస్తూంటే వర్షపు జల్లులు నీటి మీద పడి తునాతునకలై, పొగమంచులా పైకి లేచి కరిగి పోతున్నాయి చెట్లాకులు, చెట్ల కొమ్మలు, రెమ్మలు గాలితో ఫల్టీలు కొడుతూ దూరంగా ఎగిరి పడుతున్నాయి

చంచమ్మకు నిద్ర రాలేదు గుండెల్లో భయం మూలుగుతోంది. 'ఈ రాత్రి గడిస్తే చాలు' అని దేవుడికి దండాలు పెడుతున్నాది గాలి తీవ్రంగా వీస్తూనే ఉంది. వర్షం ఉధృతంగా పడుతూనేవుంది.

చంచమ్మ పూరింటి సమీపంలో ఉండి, ఏనాడు



పెళ్ళికూతురు తండ్రి ఎంత గొప్ప బ్రాందీ షాపు యజమాని అయితేనేం? విడిదికి పానకం పంపమంటే విస్కీ పంపుతాడా?

నేలని వంగి చూడని, కొబ్బరి చెట్ల కొమ్మలు అమ్మవారి ముందు గణాచారుల్లా జుత్తు విరబోసు కుని వూగుతున్నాయి చంచమ్మ ఎదురింటి పాక లోంచి లేగదూడలు 'అంబా!' అని అరుస్తున్నాయి వర్షం వూచి కొడుతూవుంటే అడ్డూ ఆ పూరేని మట్టి గోడలు నేలను కూలుతున్నాయి.

సగము రాతిరి ఉం ంది

తుఫాను అలానే ఉంది

చంచమ్మ మగత నిద్రలోకి ఒరిగి పోయింది. ఆ నిద్రలో భయంకరమైన కలనేదో కంటోందామె ఆ నిద్రలో ఇంటి మీద ఏదో పడ్డట్టు, ఎవరో అరిచినట్లు అనిపించింది చెంచమ్మకు తుళుక్కుబడి లేచింది బుడ్డి దీపం గాలికెప్పుడో ఆరిపోయింది నీటి తుప్పర్లు, చలిగాలి ఆమె చుట్టూ పరిభ్రమించ సాగాయి. చుట్టూ తడుముకుంది తాను విన్నది భ్రమ మాత్రమే అనుకుంది

అంతలో అలికిడైంది గుడిసెలో

''అమ్మా! వోయమ్మా! ఇంటి మీద ఏదో పడినాదే! నెగే . దీపం ముట్టించి సూడే! . ఏటమ్మా! నా సేతికి కొబ్బరాకులు తగల్తున్నాయి. వోయమ్మా ఈడంతా నీరేనే! . . ఒ ర్సమే. . తమ్ము డేడున్నాడో సూడే . వో తమ్ముడూ. , . వో కాసులూ! వోరా! కాసులూ . నెగరా. '' గోల పెడుతున్నాడు రంగడు.

చెంచమ్మ గుండె జల్లుమంది. చుట్టూ తడుము కొని దీపం వెలిగించింది. ఇంటిమీద కొబ్బరి చెట్టు ఒక ప్రక్కగా కూలింది. ఆ వైపునున్న గోడ కూలింది. ఆ గోడప్రక్కనున్న కాసులు కనిపించలేదు.

అప్పటికప్పుడే కూలిన గోడ దగ్గరికి దేకురు కుంటూ వెళ్లాడు రంగడు. కూలిన గోడ క్రింద కాసులు మూలుగు విన్నది చెంచమ్మ. ఆమె గుండె చెరువైంది ''కాసులూ!. . నా కాసూలూ!''కూలిన గోడ వైపు పరుగు తీసింది చెంచమ్మ. బరువైన గోడ క్రింద కాసులు కన్నెత్తి చూశాడు ఆ చీకటిలో ఆ గాలి ఏడ్పులో నెత్తిమీద ,వర్షం కుండపోతగా పడుతుంటే తల్లి స్పర్శను పొందాడే గాని తల్లిని చూడలేకపోయాడు కాసులు

''అమ్మా'' అన్నాడు బాధగా.

''కాసులూ!. . వో కాసులూ!!. . నా కాసుల్లూ'' . . వణికే గొంతుతో పిలిచింది చెంచమ్మ. మూలుగు ఆగి పోయింది కాసులు మాటాడ లేదు. అప్పటికే కాదు మరెప్పటికీ మాటాడలేదు. తల్లిని, అన్నను చూడాలని తాపత్రయపడ్డ అతని కన్ను తెరిచిఉండి పోయాయి ''వో కాసులూ!. .వో కాసులూ !! . నా కాసుల్లూ!! . మాటాడరా!. . నా కొడకా '. ఒక్కసారి మాటాడరా ' . వో నా తండ్రీ!. .'' గుండె కొట్టుకుని ఏడుస్తూ కాసులు ముఖం మీద వాలి పోయింది చెంచమ్మ.

రంగడికంతా అయోమయంగా ఉంది. తను అమితంగా ప్రేమించే తన తమ్ముడు తనతో అంతకు కొద్ది కాలం క్రితం వరకూ ఉండి మాటాడిన తన తమ్ముడు మరి ఇక లేడంటే వాడికి నమ్మ బుద్ధి కాలేదు. దుఃఖం వాడిలో పొంగులు వారింది.

''దేవుడా! వోర దేవుడా! నా తమ్ముణ్ణి తీసికెళ్లి పోయినావా? నన్నుంచి సినావా ? వో మాయదారి దేవుడా ? ఎవురికీ పనికిరాని నన్నెందుకుంచీసినావు. ఆడినెందుకు ఎత్తుకెళ్లి పోయినావు. ? నాను మాయమ్మ కేటి సేయగల్డను ? మా యందరికీ ఆడే దిక్కు గదా! ఆడినెందుకుంచీసినావు కావు. నన్నేల ఉంచీసినావు దేవుడా? నన్నేలుంచీసినావు ? నా తమ్ముణ్ణి నాకిచ్చి దేవుడా ! నన్ను తీసికెళ్లిపో నీకు మొక్కుతా ! శనారంనాడు నీకు కొబ్బరికాయ కొట్టమని మాయమ్మకి సెప్తా ! నా తమ్ముణ్ణి నాకిచ్చి దేవుడా? ఆడి బదులు , నన్ను తీసికెళ్లిపో అమ్మా! . వోయమ్మా! నీవన్నా సెప్పే !'' అంటూ తల్లి మీద వాలి పోయాడు రంగడు.

కాసులు మరణంతో పిడుగుపాటును పొందిన చెంచమ్మ ఒక్కసారి చలనం పొందినదై ''రంగా. వోర నా రంగా! . నీవన్నా బతకరా నా కొడకా! '' అంటూ తన చేతిలోకి తీసుకుంది చెంచమ్మ రంగడిని.

తనలగీ ఏ ప్రయోజకత్వాన్ని చూచి తల్లి తనను యింకా బ్రతికి ఉండమంటున్నాదో తెలియని రంగడు తల్లి కడుపులో తల దాచుకుని బావురుమన్నాడు.



సీరియల్

అతకని అనుబంధాలు

—పి. యస్. శాస్త్రి

(గత సంచిక తరువాయి)

"లక్ష్మీపతిగారు హైదరాబాదులో ఏంచేస్తూ వుంటారు? ఎక్కడ వుంటారు? వారి తల్లి దండ్రులెవరు? మీకు వివరాలు తెలుసా?" సుమిత్ర మెల్లిగా ప్రశ్నించింది శ్యామసుందరాన్ని.

శ్యామ సుందరం మనస్సు చివుక్కుమంది. ఈ సుమిత్రను లక్ష్మీపతి ఆకర్షించాడా? తను ఆమెను గురించి అనవసరంగా గాలిమేడలు కట్టబోయాడు. ఇంకా నయం తన మనసు బయట పెట్టాడు కాదు!

ఆలోచనల్లోంచి తొందరగా తేరుకున్న శ్యామసుందరం, లక్ష్మీపతి వివరాలను చెప్పాడు. ఆ వివరాలను మాయ తన మనసులో భద్రపరచుకొంటోందని తెలీదతనికి!

"మరి మీ సంగతో!" మాయ చిన్నగా నవ్వుతూ చొరవగా ప్రశ్నించింది.

ఈ ఆడవాళ్ళు భయపడినంతసేపూ ఏమీ మాట్లాడరు కాని, భయం లేదనుకుంటే ఎంత చనువుగా, నిర్భయంగానైనా ప్రశ్నిస్తారు! కొంపతీసి ఈ పెంకిపిల్ల మాయను తను ఆకర్షించలేదు కదా! మరి యిందాకా పతి అలా అన్నాడేం? ఇదంతా ఆలోచిస్తుంటే తనెప్పుడో చదివిన కథ గుర్తుకొస్తోంది అందులో ఒకరు ఒకర్ని ప్రేమిస్తే వారు మరొకర్ని ప్రేమిస్తారు. అలా గొలుసు కట్టుగా సాగుతుంది!

"మీ వివరాలు చెప్పటంలేదు మీరు!" మాయ హెచ్చరించింది శ్యామసుందరాన్ని.

శ్యామసుందరానికి వొకరకమైన తెగింపు వచ్చింది. అనాథాశ్రమంలో తన జీవితం చిన్నతనం నుండీ ఎలా గడిచిందో అతి వివరంగా చెప్పాడు.

మాయ, సుమిత్ర చాలా శ్రద్ధగా విన్నారది; వెన్నెల తగ్గకపోతే సుమిత్ర కళ్ళల్లో శ్యామసుందరం అంటే ఉన్న జాలిని, ఆర్ద్రతనూ తప్పకుండా గ్రహించగలిగి ఉండేవాడు.

"మరి మీ వివాహం ఎప్పుడు ?" మాయ నవ్వేసింది శ్యామసుందరం ఫక్కున నవ్వాడు.

"ఎప్పుడో మీకు తప్పకుండా తెలియపరుస్తానుకాని మనం ఇక్కడే వుంటే రెస్టుహవుస్‌లో వారంతా మనని వెదుక్కుంటూ వస్తారు. ముందు అక్కడికిపోదాం పదండి!"

శ్యామసుందరం జవాబు దాటవేసి రెస్టుహవుస్‌వైపు నడవటం ప్రారంభించాడు.

రెస్టుహవుస్‌కు కొంచెం దూరంలో జనం మూగి వున్నారు. వీళ్లను చూస్తేనే లక్ష్మీపతి వాళ్ల దగ్గరకు వచ్చాడు. "ఏమి జరిగింది పతీ ?" శ్యామసుందరం ఆతృతగా ప్రశ్నించాడతన్ని.

"ఆ దూరపు చెట్టు క్రింద హనీమూన్ కొచ్చిన క్రొత్త దంపతులు పడుకున్నారు కదా! కొంచెం సేపటి క్రింద ఆ చీకట్లో చెట్టు చాటు నుంచి యెవడో వో తుంటరి వెధవ ఆమె చెయ్యి పట్టుకు లాగాడట. ఆమె భయంతో కెవ్వున కేకవేసేసరికి పారిపోయాడట! ఈ టూరిస్టులలో వాడో, ఈ కొండ మీద వుండేవాడో తెలీదు." పతి కోపంగా జవాబిచ్చాడు.

శ్యామసుందరం మనసు బాధతో మూలిగింది. ఎన్ని కష్టాల్లో చిక్కుకుని వున్నా యీ మనుషుల ప్రవృత్తి మారదు కదా! ఈ రాత్రి ఎలాగో గడిపితే చాలని కంగారుపడే వాళ్లని, హింసించి తమ కోరిక తీర్చుకోవాలనే కాముకదృష్టి! కడుపునిండే వరకూ వుండే కలివిడితనం కడుపు నిండగానే పోయి, మోహ ప్రవృత్తి విజృంభిస్తుంది లావుంది!

"మీరు గదిలోకి వెళ్లి తలుపులు దగ్గరగా వేసుకుని పడుకోండి" అంటూ శ్యామసుందరం మాయను, సుమిత్రను రెస్టుహవుస్‌లోకి పంపించాడు.

ఈ చెట్టుక్రింద గొడవతో కొండమీద వున్న విహారయాత్రికులలోని స్త్రీలందరూ వో గదిలోకి చేరారు. పురుషులు నిద్ర మానేసి తమ పర్సుల్నీ, పరుపుల్నీ జాగ్రత్తగా చూసుకుంటూ రెస్టుహవుసు చుట్టుపట్ల జాగ్రత్తగా కాపలా కాస్తున్నారు.

ఒకసారి గొడవ జరిగిన స్థలానికొచ్చిన

జరిగినకథ: 5 నవలా చిత్రీకరణ కొరకు స్నేహితుడు లక్ష్మీపతితో నాగార్జునసాగర్ కువచ్చిన శ్యామసుందరానికి తోటివిహారయాత్రీకులు సౌమిత్రి, మాయ, కల్పన, కాంచనలతో పరిచయమౌతుంది. శ్యామసుందరం అక్కడి శిథిలాలనూ, వాటి పూర్వ చరిత్రనూ మిగిలినవారికి వివరించి చెప్తుంటాడు. ఒకేరకపు స్వభావాలున్న మాయ, లక్ష్మీపతి; శ్యామసుందరం, సుమిత్రలు పరస్పరం ఆకర్షితులౌతారు. లాంచీకి రిపేరు రావడంతో నాగార్జున కొండపై చిక్కడిపోతారు యాత్రీకులంతా. శ్యామసుందరానికి తల్లిదండ్రులున్నారో లేదో తెలీదని, అనాథాశ్రమంలో పెరిగాడని తెలుసుకుంటాడు లక్ష్మీపతి. ఆ రాత్రికి కూడా అక్కడే ఉండాలని తెలుసుకుని భయపడుతున్న అమ్మాయిలకు ధైర్యం చెపుతాడు శ్యామసుందరం. లక్ష్మీపతి ఇష్టపడితే అతన్ని పెళ్లిచేసుకుంటాను అని మాయ అనటంతో అనాథాశ్రమంలో పెరిగిన శ్యామసుందరంతో తన పెళ్లికి తల్లిదండ్రులు ఒప్పుకుంటారో లేదో అని సంశయిస్తుంది సుమిత్ర.




ARMS HC 13 140 TEL

దక్షిణ భారతుకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు : మెస్సర్స్ పారీ & కంపెనీ లిమిటెడ్

35 సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్టు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును
రే అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ సియ బస్ డిపో ఎదురు, రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544.

దేహపుష్టికి ఆరోగ్యానికి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
మద్రాసు—17

ప్రపంచంలోకెల్ల అత్యాశ్చర్యకరమైన సినిమా ఆనందాన్ని ఇంట్లోనే పొందండి



శృంగార, హాస్య, స్టంటు భయానక వ్యంగ్య రంగు చిత్రాలను మరియు తమంత తామే కదలుచూ నాట్యము చేయు మీ అభిమాన సినీతారలను మీరు చూచి ఇతరులకు చూపించి ఆనందించండి. 4'×3' సైజు తెరపైన ఎలక్ట్రిక్ లేదా టార్చి సహాయంతో సంతలలో, ప్రదర్శనాలలో సినిమావేసి లాభార్జన చేయవచ్చు. లేదా ఇంటిలోపలనే ప్రదర్శించి బంధుమిత్రులను ఆనంద భరితులను జేయవచ్చు. సూపర్ స్పెషల్ ప్రొజెక్టర్ వెల రూ. **45/—** దీనితో 65 అడుగుల ఫిలిమ్ స్క్రీను ఫిలిములు జాబితా ఉచితం (పోస్టేజి మరియు ప్యాకింగ్ ఖర్చులు రు. 8/—) ప్రత్యేకం ఇంకా అదనపు ఫిలిమ్ కావలిస్తే 65 అడుగులు వెల రు. 10/— త్వరపడండి. నేడే ఆర్డరివ్వండి

AMERICAN HOME CINEMAS
K. Purashah Abbul Kher, DELHI-6

అతకని అనుబంధాలు

మోహన్ బృందం మళ్లీ పేకాటలో పడిపోయారు. సమాధిలోవున్న మహారుషుల క్కూడా సాధ్యం కాదా ఏకాగ్రత !

"రండి గురువుగారూ ! మీరా గొడవ దగ్గరకు వెళ్లాక ఆట డల్ అయిపోయింది. నాకు ముక్కలు కలవటంలేదు! మా వాళ్లు నా డబ్బంతా దోచేశారు!" కుమార్ నవ్వుతూ పతిని ఆహ్వానించాడు.

"క్షమించండి నాకు పేకాడే మూడ్ పోయింది!" పతి జవాబిచ్చాడు.

"అయితే ఇంక పేకాట ఎత్తేద్దాం! కాసేపు అలా తిరిగొద్దాం" కుమార్ అన్న మాటకు అంతా అంగీకరించారు.

నెమ్మదిగా నడుస్తూ లాంచీ రేవును చేరారు. అక్కడంతా నిశ్శబ్దంగా వుంది.

"ఈ రాత్రికి యింకేం చెయ్యలేక పడుకుని వుంటారు! వాళ్లూ మనుషులేగా!" మోహన్ వ్యాఖ్యానించాడు.

కుమార్ సిగరెట్లు విడవకుండా త్రాగుతున్నాడు.

"మీరు నిత్యాగ్ని హోత్రిలా వున్నారే!" శ్యామసుందరం నవ్వుతూ అన్నాడు కుమార్‌తో.

"అవునండీ బాబూ! సిగరెట్లు తగలేసినంత వేగంగానూ డబ్బుకూడా తగలేస్తాడని వాళ్ల నాన్న గోల!" మురళీ నవ్వుతూ జవాబిచ్చాడు.

"అవునులెండి ! ఆ సంగతి యీ పూట పేకాటలోనే తెలిసిపోయింది !" లక్ష్మీపతి అన్నాడు.

కుమార్ మరింత గట్టిగా సిగరెట్టు దమ్ము లాగాడు. "గురువుగారూ ! డబ్బు యిచ్చే పూర్తి సంతోషాన్ని పూర్తిగా అనుభవించేది యీ వయసులోనే నండీ ! ఇప్పుడు కష్టపడి డబ్బు సంపాదించినా ఆ తరవాత నాలాంటి కొడుకులు తగలేస్తున్నారని ఏడవటం తప్ప ఏమీ చెయ్యలేం కదా !" కుమార్ నవ్వాడు. మిగిలినవాళ్లు కూడా నవ్వారు.

వాళ్లు కొండమీదనుండి నీటికి దగ్గరగా పోయేతారు రోడ్డమ్మట నడుస్తూ నీటి వద్దకు చేరారు. రిజర్వాయరు నిండనికాలంలో ఆ రోడ్డమ్మట రైట్ బ్యాంక్‌నుండి బస్సులు, లారీలు వచ్చేవి.

"కుమార్ ! భూషణరావుగార్ని గురించి మీరు యిందాకా చెబుతానన్న కథ చెప్పాలి !" సుందరం అడిగాడు.

"మీరింకా మరిచి పోలేదాండీ బాబూ ! ఇంత పెద్ద కథకులకు నేను కథ చెప్పటం బాగోదండీ ! బాబూ ! 'శ్రీ' గారూ ! నా పేరు ఏ కథలోనూ యిరికించనంటే నే, కథ చెబుతాను !" కుమార్ చనువుగా అన్నాడు.

"ఒరే నాయనా ! కథకులకు కథ చెప్పే అవకాశం మళ్లీ నీకీజన్మలోరాదు ! ఆట్టే బెట్టు చేయకుండా కథమొదలెట్టు !" ప్రసాద్ నవ్వుతూ కుమార్‌ను హెచ్చరించాడు.

అంతా అక్కడున్న బండరాళ్లపై సర్దుకు కూర్చున్నారు.

"అప్పుడు సూతుడు శౌనకాది మహామునులకు యిలా చెప్పటం మొదలెట్టాడు" అంటూ కుమార్ కథ మొదలు పెట్టాడు.

"ఒరేయ్ ! సూతుడు గీతుడు అన్నావంటే నిన్ను నీళ్లల్లోకి తోసేస్తా ! వినకపోతే ఏడ్చిపోతావని కూర్చుంటే మరీ రెచ్చిపోతున్నావు ! జాగ్రత్త ! డైరెక్టుగా కథ ప్రారంభించు !" మోహన్ కుమార్ని బెదిరించాడు.

"ఆల్ రైట్! ఆల్ రైట్! మన పురాణ కథలన్నీ అలా ప్రారంభమవుతాయి కదా అని అలా చెప్పబోయాను. మీరు వద్దంటే మానేస్తాను ! మా బాబాయి విశ్వేశ్వరావు కమలాపురంలో వున్నప్పుడు భూషణరావుగారు వాళ్ల ప్రక్కయింటిలోనే వుండేవారట. స్వంత డిస్పెన్సరీ, పెద్ద ప్రాక్టీసు, స్వంతకారు చాలా అట్టహాసంగా వుండేదిట. ఆయన మొదటి భార్య సుమతీదేవి చాలా అందంగా వుండేదిట."

"అంటే యీ హైమవతిగారు ఆయన మొదటి భార్య కారా?" మురళీ ప్రశ్నించాడు.

'ఊహూ! కాదు! నేను చెప్పేది పూర్తిగా వినండి. అప్పుడే ప్రశ్నలు ! నా మాటలకడ్డు తగిలారంటే మళ్లీ మాట పెగలదు నాకు ! తర్వాత మీ యిష్టం !" కుమార్ సీరియస్‌గా చెప్పాడు.


"కథ కానీ ! అడ్డు తగలం !" అంటూ అందరూ తమ అంగీకారం తెలిపారు.

ఆ భార్యా భర్తలు ఎంతో అన్యోన్యంగా ఉండేవారని మా బాబాయి చెప్పాడు. వాళ్లకో కొడుకు. మళ్లీ ఆవిడ గర్భిణి అయింది. దురదృష్టం కొద్దీ ఆ తల్లీ బిడ్డా పురిటి


(38 వ పేజీ చూడండి)

ఒకే ఒక భారీ వర్షంతో మామూలు గంధకము కొట్టుకుపోతుంది.

అంటిపెట్టుకొని ఉండే ప్రత్యేకమైన పదార్థం దేవిసల్ఫర్‌లో ఉండడంవలన అది గంధకమును ఖాయంగా చాలకాలం నిలచేటట్లు చేస్తుంది











మామూలు గంధకమైతే వర్షం వలన కొట్టుకు పోవచ్చు. దేవిసల్ఫర్‌లో అంటుకొని ఉండే ప్రత్యేకమైన పదార్థం ఉంది. దాని కారణంగా నిలచి ఉంచే శక్తి పెరిగి వర్షం వలన కొట్టుకు పోకుండా అవుతుంది. ఫలితంగా మీ మొక్కలకు మీరు అదనపు రక్షణను ఖాయంగా సమకూర్చుకోగలుగుతారు.

దేవిసల్ఫర్ నాణ్యమైన పొడి గనుక నీటిలో సులభంగానూ, త్వరగానూ కరుగుతుంది. ప్రతిసారీ సరియైన, మేలైన స్ప్రే మిశ్రమము తయారవుతున్నదన్నది మీరు నిశ్చయపరచుకోవచ్చు. మామూలు గంధకము వలె నాజిల్‌లో పూడుకు పోవడం వంటి ఇబ్బందులు ఉండవు.

దేవిసల్ఫర్ వలన సదుపాయాలు:

(1) స్ప్రే మిశ్రమమును సులభంగా తయారు చేసుకొనే వీలు.

(2) దీనిలోని చురుకైన పదార్థం యొక్క సరిసమానమైన పంపకము.

(3) చాలా కాలం నిలచి పని చేసే స్ప్రే మిశ్రమపు చర్య.

మామూలు గంధకము ఏదీ కూడా ఇన్ని సదుపాయాలను సమకూర్చదు. అందుకే, మీరొకవేళ మామూలు గంధకము వాడుతూంటే వెంటనే దేవిసల్ఫర్ 80% డబ్ల్యు డి పి వాడడం ప్రారంభించండి.

*సల్ఫర్ మాత్రమే గాకుండా దేవిదయాల్ వారు ఎన్నో రకాల తెగుళ్ళ వినాశనులను సమర్పిస్తున్నారు: డిడిటి, బిహెచ్‌సి, ఎండ్రిన్, కాపర్ ఆక్సిక్లోరైడ్, కార్బరీల్, క్లోరినేటెడ్ క్యాంఫీన్, పెరాథియాన్, మలాథియాన్, క్లోర్‌డేన్, మొదలైనవి.

దేవిసల్ఫర్ 80% డబ్ల్యు డి పి

దేవిదయాల్ ఎగ్రో కెమికల్స్

దేవిదయాల్ (సేల్స్) ప్రైవేట్ లిమిటెడ్
వారి విభాగము రే రోడ్, బొంబాయి 400 010

mcm/dac/2d tel

ప్రాంతీయ కార్యాలయం: మె. దేవిదయాల్ (సేల్స్) ప్రై. లి., కుమార్ మాన్షన్, 5—9—164, చాపెల్ రోడ్, మాడర్న్ పబ్లికేషన్స్ ఎదుట, హైదరాబాద్—500001. బ్రాంచి కార్యాలయం : మె. దేవిదయాల్ (సేల్స్) ప్రై. లి., 27—10—32, ఆర్యా రత్నయ్య వీధి, గవర్నరుపేట, విజయవాడ—520002. డీలర్లు : 1. శ్రీ మహాలక్ష్మి అగ్రో సర్వీసెస్, (1) కాకుమాను (వయా) పెదనందిపాడు, గుంటూరుజిల్లా, పొస్ : 25, (2) 26—1—90, వార్డ్ క్లబ్‌రోడ్, గుంటూరు. • 2. జయా అగ్రో కెమికల్స్, మెయిన్‌రోడ్, కాకినాడ. • 3. అనంతలక్ష్మి ఏజన్సీస్, ప్రకాశం మున్సిపల్ మార్కెటు సమీపంలో, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి. • 4. జి. కొండారెడ్డి & కో, మహబూబ్‌నగర్. • 5. జగిని లక్ష్మయ్య & సన్స్, నల్గొండ. • 6. కిడిజ్ & కో, గాంధి రోడ్, కరీంనగర్. • 7. పార్థసారధి & కో, బషీర్‌బాగ్, హైదరాబాద్. • 8. ఉమ్మశ్రీ అగ్రో ఏజన్సీస్, ఖమ్మం.

ప్రశ్నావళి

—కె. రామలక్ష్మి

ఎస్. ఎల్. ఆర్. తిమ్మనచెర్ల

జీవితం సాఫీగా సాగాలంటే భార్య మనసు భర్త అర్ధం చేసుకోవా లంటారు. మరి భర్త అభిప్రాయాలని అర్ధము చేసుకొని మసలితే జీవితాంతం హాయిగా సాగిపోతుంది కదా?

★ ఒకళ్ల నొకళ్లు అర్ధం చేసుకోవాలి. ఏ ఒక్కరో అర్ధంచేసుకుని తల వంచేస్తే—ఆ సంసారం—సార హీనమే.

డి. కె. ఆర్. ఆదోని

అక్కయ్యా భారత దేశములోని భవిష్యత్తు ఎలా వుంటుంది?

★ భారత దేశం భవిష్యత్తు బాగానే వుంటుంది. ఏ ఎండ కా గొడుగు పట్టే రాజకీయ నాయకులున్నారుకనుక! ఇక అందులో ప్రజ భవిష్యత్తూ బాగానేవుందినీటిమీదిరాతలాగ.

పి ఆర్. జి. నిజామాబాదు.

ప్రతి ఆడవారు మీలాగే వుంటే దేశంలో కుటుంబ నియంత్రణ అవసరం లేదేమో?

★ ఏం—అంత కిట్టదా ఆడది వ్యక్తిత్వం వున్నదయితే?!

గోపీ, ఆంధ్రా

ఆడదానికి హృదయం వుంటుంది. గుండె వుండదు.

★ ఇన్నాళ్లూ యీ రెండూ ఒకటే ననుకునేదాన్ని గోపీ! నయం చెప్పావు!!

ఎస్. వి. కె. హైద్రాబాదు

నేను కూడా రచయితనే. నాకు రచన సహజంగా వచ్చింది... కాని ఏం లాభం? మీ ఆడవాళ్ల కున్న గిరాకీ మూలంగా దెబ్బతిన్న మగ రచయితగా మిగిలిపోయాను.

★ ఆటలో అరటిపండు! అంతే గాని పడితే ఏడుస్తారా బాబూ,... నిజంగా నేర్పున్నవాడు పోటీని ఛాలెంజిగా భావిస్తాడేగాని ఉడుక్కోడు. అంతే కాదు సహజ చాతుర్యం కూడా సహజంగా పెరిగే మొక్కలాంటిదే. అప్పుడప్పుడు కత్తిరిస్తూ వుంటేగాని బాగా పెరగదు!!

పి. ఎస్. డి. రాజమండ్రి

ఇంట్లో కలసి జీవించినప్పు డుండే ప్రేమలు విడిపోయిన తర్వాత వుండవు. ఎందుచేత?

★ మానవ బలహీనత తేడాలు వచ్చినప్పుడు దెప్పుకోవడం, అన్నీ లోపాలే కన్పించడం ఎంత సహజమో—ప్రేమ పోవడం కూడా—అంతే. విడిపోగానే 'చాలా చెడ్డది అయిపోతుంది—అంతదాకా భార్యేనా సరే!

సిహెచ్. ఆర్. గుత్తి

ప్రేమికుఃకు అడ్డుపడే పెద్దలను ఏం చెయ్యాలి?

★ ఏకాంతంలో ప్రేమికులు కాని పెద్దల ముందు కాదని — ముందు మీరు తెలుసుకోవాలి!

జి. వి. ఆర్. విజయవాడ

మనిషికి నిరాశ ఎదురవకుండా వుండాలంటే?

★ ఎదుటివారి మాటలో మంచిని చూడ్డం—అలవాటు చేసుకుంటే—నిరాశే ఎదురవదు.

మనిషికి మాట నేర్పు ఎలా వస్తుంది?

★ అభ్యాసం వల్ల. మాట్లాడే దంతా ఆలోచించాలి. కాని ఆలోచించిన దంతా మాట్లాడక్కరలేదు.

మనిషి ఎందుకు ఆనందం పొందలేక పోతున్నాడు?

★ ఆకాశంమీది తారలని అందుకోవాలన్న ఆత్రంతో చేయి చాపే మానవుడు — పాదాల దగ్గిర పడివున్న పువ్వులను చూడ్డం మరిచిపోతాడు. సహజమే కదా?

ఎస్. వి. ఎస్. మాల్కాజిగిరి

మానవుడికి మరణం అనేది లేక పోతే అప్పుడీ ప్రపంచ పరిస్థితి ఎలా వుండే దంటారు?

★ వూహించడం మొదలు పెట్టకండి స్వామీ, నిద్దర పట్టదు. సహజమైన విపరీతాలు, చావు పుట్టుకలు వుండీ కూడా పరిస్థితి భయంకరంగా వుంటుంది అంటున్నారు శాస్త్రజ్ఞులు... 'పాపులేషన్ బాంబే' అనో పుస్తకం వచ్చింది — చదివితే — యింక వాళ్లు ఎప్పుడూ — అనరు — యీ ఫామిలీ ప్లానింగు ఎందుకని?!

జె. ఎస్. కె. వికారాబాద్

విప్లవ కవులు మావో మార్గాన్ని, నక్సలైట్లు లెనిన్ మార్గాన్ని అనుసరిస్తున్నారు కదా, మరి వారికీ పవిత్ర భారత దేశంలో నాయకులే దొరకలే దంటారా?

★ ఎవరున్నారండీ యీ పవిత్ర భారత దేశంలో? — పెళ్లాన్ని నెత్తి నెత్తుకున్న శివుడా? పెళ్లాం కోసం యుద్ధాని కెళ్లిన రాముడా? పోనీ వాళ్లను వదిలేస్తే — ఎప్పుడో ఒకప్పుడు — అంతా కాంగ్రెసు తీర్థం పుచ్చుకున్నవాళ్లే నయిరి!... శాంతి పావురం నోట తుపాకి కరిపించ కలవారేరీ? అందుకే పొరుగు దేశాలలో పడ్డారు — నాయకుల కోసం!

అబల మగవారివలె ధైర్యం చేయకూడదని నా అభిప్రాయం?

★ అక్కడికి మగవాళ్లంతా సబలులై పోయినట్టు!

జి. ఎస్. వరంగల్

ప్రేమంటే తెలియని నన్ను ప్రేమించానంటూ వెంటబడి నాలో ఆశలు రేకెత్తించి నా శీలం అపహరించి యిప్పుడు నీతో సంబంధం లేదనే స్త్రీని ఏమనాలి? నేనేం చెయ్యాలి?

★ బాగుంది! బాగుంది!! జీవితాంతం ఆ నింద మోస్తూ బ్రతికేయిలేవా సత్యం?! (ఆడదాన్ని అంతేగా వేయాలంటారు?)


పి. ఎస్. కావలి

నేనో చిన్న రచయితని. అందరి మనస్తత్వాలు కనిబెట్ట కల్గుతున్నాను గాని, కాలేజీ అమ్మాయిల మనస్సులు కనిపెట్టలేకున్నాను. ఎలా?

★ అయితే అప్పుడే 'నేనో చిన్న రచయితని' అని చెప్పకోకండి. కాలేజీ అమ్మాయిలూ 'అందరిలోకి' వస్తారు. వారో ప్రత్యేక జాతి కారు.



శ్రీమతి ఇందిరాగాంధీగారి చిన్న కొడుకు సంజయ్‌కీ, లెఫ్టినెంట్ కర్నల్ టి. ఎస్. ఆనంద్‌గారి కుమార్తె మనేకా కీ, వివాహం నిశ్చయమైంది. జులై 28న ఢిల్లీలో చాలా నిరాడంబరంగా "ప్రధానం" జరిగింది.



పర్వీన్ బాబి
ఆమె సౌందర్యపు
రహస్యమును
వెల్లడి చేస్తోంది
100% పోలియెస్టర్ చీరలు బొంబే డైయింగ్
పర్వీన్ బాబి సౌందర్యపు
రహస్యము ఏమిటో తెలియునా?
బొంబే డైయింగ్ వారి మైమరపించే
రకరకముల చీరలే. 100%
పోలియెస్టర్ మరియు 100%
ప్యూర్ కాటన్—'ఆషియానా'
'షిఫాలా' మరియు 'రేఖ'.
BD 7207

"వెళ్లండి, పర్వాలేదు, ఇక్కడంతా ఇంతే! —" అన్నాడు రిక్షావాడు, రిక్షా ఆపిన తర్వాత దిగిన భాస్కరంతో.

భాస్కరం ఒకసారి సంకోచంగా ఆ 'ఇక్కడ' కేసి చూసాడు — మసక మసక వెలుగులను ప్రసరిస్తున్న వీధి లైట్లు, ఎంతో కాలంగా వెల వెల పోయినట్లుగా ఉన్నాయి 'ఇక్కడ' జీవితాలకు ఇంత కన్నా వెలుగు అనవసరం ఏమో అన్నంత నిర్లిప్తంగా అవి వెలుగుతున్నాయి ఆ మసక వెలుగులలో, ఆ మసక చీకట్లలో, ఆ వెలుగుతున్న చీకట్ల మధ్య అక్కడక్కడ .

భాస్కరం కొంచెం ఇబ్బందిగా కదిలాడు మనసు కొంచెం మరీ చిలిపిగా ఇబ్బంది పెట్టింది ఒళ్లంతా చిరు చెమటలు అయినా ఎక్కడి నుంచో తెలీని సన్నని మంటలు

రిక్షావాడు ఇంకోసారి అన్నాడు — ''వెళ్లండి. మీకేం భయం లేదు పోనీ నేను రానా ?''

భాస్కరం భయపడ్డాడు

తన భయాన్ని బలవంతాన్ని కప్పిపుచ్చుకొంటూ అన్నాడు — ''పద్దులే వెళ్ల !'' అని వాడు వెళ్లడేమోనన్న భయం తన్ను వెంటాడుతోంటే, త్వర త్వరగా జేబులోంచి రూపాయినోటుతీసి అందించాడు

రిక్షావాడు ఆ నోటు అందుకొని, వెళ్లిపోయాడు

భాస్కరం మరోసారి ఆ వీధిలోకి చూశాడు — అతనికి రెండు రోజుల క్రితం జరిగిన సంఘటన గుర్తొచ్చింది

ఆ రోజు శనివారం భాస్కరానికి శనివారాలు ఉండటం చాల కాలం నుంచి అలవాటు అయిపోయింది భక్తి శ్రద్ధలు, దైవచింతన అంతగా లేకపోయినా వారానికి ఒక పూట జీర్ణకోశానికి కొంచెం విశ్రాంతి ఇవ్వటం మంచిది అనే ఊహతో శనివారాలు సాయంత్రం పూట అభోజనం ఉండటం, పిలుంటే, టైముంటే వెళ్లి ఏ దేవుణ్ణో సందర్శించి రావటం భాస్కరం అలవాటు చేసుకొన్నాడు

భాస్కరం చేస్తున్నది మెడికల్ రిప్రజెంటేటివ్ ఉద్యోగం ఆ ఉద్యోగంలో నియమ నిష్టలతో ఉండటం కష్టమైన పని ఎక్కడ ఏది పడితే అది తిని, ఎలాపడితే అలా ఉండగలిగేవాడు ఆ ఉద్యోగానికి బాగా పనికొస్తాడు భాస్కరం అలాటి ఉద్యోగంలో కూడ సాధ్యమైనంతగా జాగ్రత్తగానే ఉంటున్నాడు శనివారం పూట — తన ఆశయమూ, దైవ భక్తీ కలిసివచ్చేలాగున అభోజనం ఉండటం, దైవ సందర్శనమూ అలవాటు చేసుకొన్నాడు

ఆ రోజు అలాగే ఆంజనేయస్వామి గుడికి వెళ్లి తిరిగివస్తున్నాడు గుడి అంతా రద్దీగా ఉంది. భాస్కరానికి గుడి అంటే ప్రశాంతంగా ఉండాలనిపిస్తుంది కానీ గుళ్లో జనం ఉంటే, అదంతా, ఎంతో అలజడి కలిగిస్తుంది భాస్కరానికి మనసంతా ప్రశాంతత బదులుగా అదోరకం ఆందోళన నిండిపోయింది.

పరాకుగా నడుస్తున్నాడు భాస్కరం — తన పక్కనే ఎవరో నడుస్తూ ఉండటం కూడా గమనించగలిగే స్థితిలో లేడతను.

క్షణం తర్వాత — ఎవరో ఏదో అన్నట్లుగా అనిపించి అటుకేసి చూశాడు భాస్కరం తన్ను అంటిపెట్టుకుని ఉన్నట్లుగా ఉన్న అతను నెమ్మదిగా అన్నాడు — ''కావాలా సార్ ? — కొత్త సరుకు .''

భాస్కరానికి ఇలాటి అనుభవం కొత్త. ఆ కొత్తదనం ఇంకా అతనిలో చిలిపిదనాన్ని కలుగజేయలేదు అందుకే అడిగాడు — ''ఏమిటీ ?''

''అమ్మాయి సార్.. చాలా చిన్నది పదిహేడేళ్లే .''

భాస్కరానికి అసహ్యం అనిపించింది - ఛీ — ఇంతకీ వీడు చెప్పేది ఇదా ? ఇంత బహిరంగంగానా ?. . 'దేశమా, ఎక్కడకు పోతున్నావు నువ్వు ? ఆడతనాన్ని ఇంత ఘోరంగా ఇలా బజార్లలో ఛీ !' అని అనుకున్నాడు భాస్కరం

ఆ వ్యక్తికి జవాబు ఇవ్వక నడవసాగాడు భాస్కరం భాస్కరంతో బాటుగా రెండడుగులు వేసిన అతను ఇక లాభం లేదనుకొని ఆగిపోయాడు

భాస్కరం హోటల్ రూంకు చేరుకొన్నాడు అయినా అతని మనసులోంచి ఆ సంఘటన తొలగిపోలేదు

రాత్రి అంతా మనసు మంచి చెడుల మధ్య ఊగిసలాడింది

శరీరం ఆ అనుభవం కోసం ఆక్రోసిస్తోంటే, మనసు అడ్డుపడింది — అతను ఆ రోజు ఎన్నో సంఘర్షణలకు లోనయాడు —

మర్నాడు ఆదివారం. ఆదివారం రోజు ప్రొద్దున్నంతా భాస్కరానికి బోలెడంత పని. డాక్టర్లంతా ఆదివారం ఉదయం అంతా ప్రజల రోగం కుదిర్చి, సాయంత్రాలు మాత్రం తమకోసం కేటాయించుకుంటారు. అందుకని భాస్కరం ఆదివారం ఉదయం ఆ డాక్టరు దగ్గరకు వెళ్లి ఆ మందు కొనమని, ఈ డాక్టరు దగ్గరకు వెళ్లి ఈ మందు కొనమని, డాక్టరు దగ్గర నుంచి డాక్టరు దగ్గరకు రోగం లేకపోయినా తిరుగుతాడు. ఆ తిరుగుడులో ఆతనికి మరే సంగతి గుర్తుండదు — ఎంతసేపూ మంత్లీ రిటర్న్సు, సాంపుల్స్, స్టాటిస్టిక్సూ... బిజినెస్ — ఇంతే — ...

ఆదివారం సాయంత్రం—ఆదివారం సాయంత్రం అతనికి శనివారం సాయంత్రమే గుర్తొచ్చింది. ఆదివారం అంతక్రితం ఎపుడూ వెళ్లకపోయినా మళ్లీ గుడికి వెళ్లాడు. గుళ్లోంచి ఎవరో తరిమేసినట్లుగా తిరిగివచ్చాడు.

తిరిగి వచ్చేటపుడు, నిన్న కనిపించిన 'ఆ వ్యక్తి' కోసం వళ్లంతా కళ్లు చేసుకొని వెదికాడు అయినా లాభం లేకపోయింది. చివరకు నిరాశతో హోటల్ బెడ్‌మీద వాలాడు



కంటి కెదురుగా ఎన్నో ఇబ్బందులు — శరీరం పెడుతున్న కోతలు

మర్నాడు ఎంతో ధైర్యం చేసి రిక్షా ఎక్కాడు. రిక్షా ఎక్కగానే అడిగాడు — "ఏదైనా సరుకు కావాలా!" అని

అలా అడిగీ అడగ్గానే అతనే ఆశ్చర్యపోయాడు, అలా అడిగిందితనేనా! అని.

రిక్షా కదిలింది —

భాస్కరం వీధిలోకి కదిలాడు — అడుగులో అడుగు వేసుకొంటూ, రాబోయే ఆ అనుభవంకోసం!

ఆ వీధిలోకి నాలుగు అయిదు అడుగులు వేశాడో లేదో కానీ, అతనికి కొంచెం ధైర్యం కలిగింది — మరో నాలుగైదు అడుగులు వేయగానే, అతనికి తలుపు వారల నిలబడ్డ 'కన్య'లు కనబడ్డారు అలా ఇంకొన్ని అడుగులు వేశాడు — అతని మనసంతా హఠాత్తుగా ఖాళీ అయిపోయింది

ఈ వీధిలోకి అతనెందుకు అడుగు పెట్టాడో తలుచుకోగానే అతని వళ్లంతా సిగ్గుతో ముడుచుకుపోయింది — తన రాకకు కారణం అంతమంది స్త్రీలకు తెలిసిపోయిందంటే మరీ ఇబ్బందిగా ఉంది.

— ఇంక ఆ వీధిలో నడవలేకపోయినట్టుగా, అక్కడే ఆగిపోయాడ భాస్కరం

"రండి" — ఎవరో పిలిచారు అతన్ని.

అనాలోచితంగా, అప్రయత్నంగా అటుకేసి నడిచాడు ఆ ఇంటి మెట్లు ఎక్కుతున్నపుడు అతనికి దిగజారిపోతున్నట్లుగా అనిపించింది అతనిలో అరగంట క్రితం చిలిపిగా రేగిన కోరిక ఆనవాలు కూడా అతనిలో ఈ క్షణంలో లేదు

— లోపలికి రాగానే, ఆ స్త్రీ కేసి చూశాడు భాస్కరం ఆమెకు దాదాపుగా ఇరవై, ఇరవై రెండేళ్లు ఉంటాయి మనిషిలో మంచి అందం ఎక్కడో దాక్కుని ఉంది, అది ఆమెలోంచి తొంగి చూస్తోంది కొంటెతనమూ కనిపిస్తోంది

భాస్కరం జేబులోంచి డబ్బు తీశాడు — అతనిలో ఇదంతా ఎవరికోసమో చేస్తున్నట్లుగానే ఉంది

ఆ స్త్రీ, అతని చేతిలోంచి ఓ పది రూపాయల నోటు అందుకొంది భాస్కరం పర్సు మూసేసాడు

"నా పేరు సావిత్రి " అంది సావిత్రి

భాస్కరం వినలేదు అతను ఎదురుగా ఉన్న అద్దంలోకి చూశాడు ఆ నిలువు టద్దంలో అతనికి సావిత్రి కనబడింది — సావిత్రి . ఇరవై, ఇరవై రెండేళ్లు పైట జారింది — జాకెట్ .

భాస్కరంలో వణుకు ప్రారంభం అయింది — అతనికి ఆ అద్దంలో సావిత్రి స్థానంలో అతని భార్య భారతి కనబడింది — భారతి ఆప్యాయంగా, ఆదరంగా, అనురాగంతో తనకేసి చూస్తున్నట్లుగా

"తలుపు తియ్యి! " అన్నాడు భాస్కరంఆత్రుతగా

సావిత్రి ఆశ్చర్యంగా అతనికేసి చూసింది

భాస్కరం ఆగకుండా తలుపు తీశాడు

"వెళ్లిపోతున్నారేం ? —" సావిత్రి ప్రశ్న

— భాస్కరం విసురుగా బయటకు నడిచాడు ఆ వీధిలోంచి పూర్తిగా బయట పడ్డాక దీర్ఘంగా ఒకసారి నిట్టూర్చుకొన్నాడు

కానీ సావిత్రికిభాస్కరంప్రవర్తన అర్థంకాలేదు

భాస్కరం మనసులో మెదలిన ఆ మరో బొమ్మ సంగతి సావిత్రికి తెలిసే అవకాశం లేనేలేదు ◉

కొత్త సీరియల్ ప్రారంభం!

పుత్తడి బొమ్మ

స్త్రీలు పొంగిన జీవగడ్డ అని అనవసరంగా పిలవబడే దేశం అది పొంగిన స్త్రీలన్నీ లక్కడ పొందేది కొందరే ఆ కొందర్ని తీసేస్తే మిగిలిన వాళ్లు ఎందరో నోరులేని గొర్రెలు వాయిలేని గోవులు రోగాల్తో దారిద్ర్యంతో అనునిత్యం క్రుంగి కృశించిపోయే దీనులు ఆ గడ్డమీద ఎన్నెన్నో జాతులు వున్నాయి అక్కడి జాతుల్ని రకరకాలుగా పిలుస్తారు ఒకదాని పేరు మానవజాతి

అందులో మళ్లీ రెండు రకాలు

ఒకటి మగ రెండోది ఆడ

యుగాలు గడిచేయి అప్పటికి

అప్పటికీ — మొదటిదైన మగజాతికి ఆలోచన అంటే అసహ్యం

ఇప్పటికీ — రెండోదైన ఆడదానిని ఆలోచించనిచ్చేరు కారు

* * *

అన్నిట్లోనీ వెనకబడ్డ శ్రీకాకుళం జిల్లాలోని ఆ మారుమూల వూరిని పార్వతీపురం అంటారు

ప్రపంచంలో ఓ మూల సాగరజలాల్లో యుద్ధ నౌకలు పరస్పరం సంఘర్షించి సంక్షోభం చెలరేగినా, అక్కడున్న నాలుగు సినిమా హాళ్లూ మామూలు రోజుల్లో మూడాటలూ పండగ రోజుల్లో నాలుగాటలూ నిర్విఘ్నంగా రోజూ వేస్తాయి భూగోళం అవతలివేపున యుద్ధోన్మాదులు బాంబుల వర్షాన్నీ మెషీన్ గన్‌ల నాట్యాన్నీ అల్లుతూవుంటే, ఇక్కడ కిరాణా, మందుల, బట్టల, కూరగాయల, రకరకాల వ్యాపారాలన్నీ సజావుగా సాగిపోతూంటాయి న్యూయార్క్‌లో పోష్ హోటల్సులో పాశవిక ప్రవృత్తుల పైశాచిక సంతృప్తికోసం స్ట్రిప్‌టీజ్ చేసే అర్ధనగ్న సుందరీమణులు దిగంబరమైన వేళలు, ఇక్కడ పంట కళ్లాల్లోకి తుడుపులకని వెళ్లి కక్కుర్తికి చేరెడు నువ్వులు దొంగిలించి ఖర్మకాలి బుగతగారికో ఆయన కొడుక్కో తమ్ముడికో లేకపోతే ఇంకొకరికో దొరికిపోయి, జాకెట్లు లేని వక్షస్థలాలమీద వారి చేతులు పడితే వేరే దారి లేక మరొకటి చేతకాక వాళ్లు కామదాహం తీర్చే ఆడ కూలీలకి తెలీనే తెలీదు ధరల్ని అదుపులో పెట్టడానికి తిండిగింజల్ని తమలాంటి మనుషులే ఏదో దేశంలో సముద్ర గర్భంలో పడవేస్తున్నారన్న సంగతి తెలుసుకోలేని దరిద్రులు గంజినీళ్లకోసం యిక్కడ కుక్కల్లా కాట్లాడుతూ పోట్లాడుకుంటూ వుంటారు భూవలయంలో ఏదోచోట తల ఎత్తిన సరిహద్దు సమస్య రెండు దేశాల మధ్య సమరం సృష్టిస్తే, ఆ విలయ లయలో నగరాలూ గ్రామాలూ దగ్ధం అయినట్టే బాంబుల పిడుగులు అరణ్యాల్ని తగలెట్టినట్టే అసహాయ పురుషులు ఘోరంగా నరకబడి మృత్యువాత పడ్డట్టే అబలా సమూహం అమానుషంగా చెరచబడ్డట్టే, ఈ ప్రాంతపు కంబార్లూ కూలీలూ భూస్వాముల దౌష్ట్యానికి అప్పుడప్పుడు గురి అవుతూ ఉంటారు అమాయిక స్త్రీలు కామందుల కామ ప్రకోపాలకి నిర్దాక్షిణ్యంగా బలి అవుతూ వుంటారు పెళ్లికాని కన్నెపిల్లలు పిల్ల తల్లులయి నూతుల్లో గోతుల్లో చావు వెదుక్కుంటూ వుంటారు తెల్లజాతి క్రౌర్యానికి నల్లజాతి ఆహుతి అవుతున్నట్లే, ఇక్కడి వెనకబడ్డ జాతి యజ్ఞ సమిధలా హతమారిపోతూ వుంటుంది

పైగా అప్పటికి దేశంలో — సమ్మెలు సత్యాగ్రహాలు అలజడులు ఆందోళనలు లాఠీఛార్జీలు . అరెస్టులు నోళ్లు తెగిపే జైళ్లు నదీజలాల వివాదాలు సరిహద్దుల తగాదాలు అవినీతి . నిరుద్యోగం లంచగొండితనం దారిద్ర్యం స్తబ్దత నిర్లిప్తత నైరాశ్యం . వైరాగ్యం — పట్టం కట్టుకొని వున్నాయి

ఇంతెందుకు ? ప్రపంచంలో చాలాచోట్ల వున్నట్లే ఈ ప్రాంతంలోని అధికార మదోన్మాదం, పూజారుల నల్లమందు మైకం రెండూ కలిసి కట్టుగా, ఐకమత్యంతో మసులుకుంటున్నాయి స్వైరవిహారం సలుపుతున్నాయి →

***తూ**ర్పు ఎర్రబడి తెల్లవారింది.*

ముసుగుతన్ని పడుకున్న రవికి అస్పష్టంగానే అయినా యింట్లోని సందడి అంతా తెలుస్తోనే వుంది. నిద్ర లేవగానే తను చెయ్యాల్సిన పని గుర్తుకు వచ్చినా, బద్ధకంవల్ల వెంటనే లేవలేకపోయాడు.

తల్లి స్నానాదులు ముగించి జపం చెయ్యడం, కాఫీ పెట్టుకుని తాగడం, కర్రల కావిడి మోసుకుపోతున్న సనరవాడిని నిలబెట్టి అందీ పొందని బేరాలు ఆడడం, వీధిలోకి వచ్చిన కూరలు కొనడం... అంతా బోధపడ్తోంది అంతలో నిద్ర...మగతగా!

అప్పటికే సరస్వతమ్మ కొడుకుని నాలుగుసార్లు లేపింది.

లేవకుండానే 'వూఁ' 'ఆఁ' అని మూలిగి మరో పక్కకి తిరిగి పడుకున్నాడు, ఇన్నిసార్లూ. ఇంకాస్సేపు ఇలాగే నిద్రపోతే శాపనార్థాలు తప్పవనే భయంతో రవి లేచి కూర్చొనేసరికి తొమ్మిదయింది కళ్ళు నులుముకొని బద్ధకంగా ఒళ్ళు విరుచుకొనేసరికి ఎదురుగా నిలబడి తనవేపే చూస్తున్న తల్లి కనిపించింది.

"అవున్రా రవీ, నిన్ననేం చెప్పేనో నీకు గుర్తుందిట్రా ?" అంది కళ్ళజోడు వెనకాల ఉన్న కళ్ళతో నిండుగా నవ్వుతూ.

"నిన్ననా ? ఏం చెప్పేవూ ?" అన్నాడు రవి ఇంకా మంచంలో కూర్చునే. చలికి దుప్పటిని ఒంటినిండా కప్పుకున్నాడు.

"ఇలా అయితే ఎలారా రవీ ? రేప్పొద్దున్న లాయరువయ్యేక కూడా ఇలా మతిమరుపుగా వుంటే ఎలారా పార్టీ ఎలా నెగ్గుకొస్తావూ ?"

"అబ్బ. దానికింకా చాలా టైముంది గదమ్మా ... ఈలోగా బుర్రకి పదును పెడ్తానులే!"

"ఏం చేస్తావో ఏమిటో !" అంటూ సరస్వతమ్మ నిట్టూర్చి దగ్గర్లోనే వున్న స్టూలు లాక్కుని కూర్చుంది.

తల్లి ధోరణి చూసి 'ఏదో' వుంది అనుకున్నాడు రవి. "ఇంతకీ ఏమిటమ్మా నువ్వన్నదీ ?" అని అడిగాడు.

"ఇవాళ బెలగాం వెళ్ళి లాయరు పార్వతీశం గారిని ఓసారి కలుసుకోమని చెప్పాను కదరా ?"

"ఓహో...అదా? ఆఁ. చెప్పేవులే. జ్ఞాపకం వచ్చిందిప్పుడు" అన్నాడు నాలిక కరుచుకుని.

"మరైతే వేగిరం తెమిలి బయలుదేరు. పది గంటలకల్లా నువ్వొస్తావని వాళ్ళకి కబురు చేసేను. మళ్ళీ పదిన్నరకల్లా రాహుకాలం వచ్చేస్తుంది..."

"ఇంతకీ అక్కడికి ఎందుకు వెళ్ళాలో, ఏం మాట్లాడాలో ఏమిటో నువ్వు చెప్పేవే కాదు." అన్నాడు రవి.

"ముందు వెళ్ళిరారా ! తర్వాత చెప్తానూ..." అంది సరస్వతమ్మ ముసిముసిగా నవ్వుతూ.

"ముందు చెప్పమ్మా...తర్వాత వెళ్తానూ..." అంటూ చిన్నపిల్లాడిలా మారాం చేశాడు రవి

"సరే. నీ మాటే కానీ. పార్వతీశంగారికి మంచి ఆస్తి వుంది. బోలెడు డబ్బుకూడా వుందంటారు. కుందనబ్బొమ్మలాంటి కూతురు వుంది. ఒక్కర్తే సంతానంట. నీకా పెళ్ళీడు వచ్చేసింది. నేనేమో ముసిల్దాన్నయిపోతున్నాను, రోజు రోజుకీ. మరికొన్నాళ్ళు పోతే నా నెత్తిమీదకి అరవైయేళ్ళు వచ్చేస్తాయి కూడానూ ... కోడలు వస్తే కృష్ణా రామా అని అనుకుంటూ ఓ మూల కూర్చుందామని వుంది ... అందుకే నిన్ను వాళ్ళింటికి వెళ్ళమనడం !"

"చంపావ్ పో అమ్మా. ఇంతకీ పెళ్ళి చూపులకా నువ్వు నన్ను వెళ్ళమంటున్నావు ? కొంపతీసేవమ్మా !"

"ఏమిట్రా ఆ ఓఘాయిత్యం మాటలూ ? శుభమా అంటూ..."

"నీకేం, నువ్వెన్నేనా అంటావ్ ... నా చదువే ఇంకా సరిగ్గా తెల్లవారలేదుగదా, ఇప్పుడప్పుడే నాకు పెళ్ళెందుకమ్మా ? నువ్వు మరీనూ !" అన్నాడు రవి కాస్త చిరాగ్గా మొహం పెడుతూ.

"చదువు దేముందిరా, పెళ్ళయితే చదువుకోకూడదని ఎక్కడైనా రూలుందేమిటి ? నువ్వు చదివి డబ్బు సంపాదించకపోయినా కొంప మునిగిందేం లేదు. ఇరవై ఎకరాల పొలం వుంది. అది చూసుకుంటే చాలు. అది కాకపోయినా ఇప్పుడు కాకపోతే పెళ్ళి మరెప్పుడు చేసుకుంటావురా ? ముసిలాడివైపోయిన తర్వాతా ?" అని అంది సరస్వతమ్మ ఉత్తుత్తి కోపం కంఠంలో పలికిస్తూ.

రవి వెంటనే తల్లికేం సమాధానం చెప్పలేకపోయాడు. ఆవిడ ఇదే అదనుకొని చిన్నగా దగ్గి గొంతు సర్దుకుని ప్రారంభించింది.

"ఒరే రవీ, నువ్వు పుట్టిన దగ్గర్నుంచీ యిప్పటి వరకూ నిన్నెలా చూసుకున్నానో ఎలా పెంచేనో నీకు తెలుసు. మీ నాన్న మిగిల్చిపోయిన ఆ భూమే గనక లేకపోతే ఈ పాటికి మనం ఎక్కడ వుండేవాళ్ళమో ఆ పరాత్పరుడికే తెలుసు. కళ్ళల్లో ఒత్తులు పెట్టుకుని కాలాన్ని గడిపేను. ప్రాణాలన్నీ నీమీదే పెట్టుకుని బతికేను. నువ్వు పెద్దవాడివై, ప్రయోజకుడివి అవుతే చూస్తూ ఓ మూల కూర్చుని 'రామా కృష్ణా' అనుకుందామని నా ఆశ. నా కున్నది మాత్రం యింకెవరు ? నువ్వొక్కడివే గదా !"

తల్లి ఆ మాట అనేసరికి రవి చివ్వున తలెత్తి చూశాడు.

"అదేంటమ్మా, అలా అంటావ్ ? అక్కయ్య సంగతి మరిచిపోయే వేమిటి ?" అన్నాడు.

రవి అన్న మాటలు విని ఆవిడ మొహం కందగడ్డలా ఎర్రబడింది. "దానమ్మ కడుపు మాడ ! ఆ దౌర్భాగ్యురాలి సంగతి మరెత్తకు. నా దృష్టిలో అదేనాడో చచ్చిపోయింది. అది నాకు కూతురూ కాదు. నేను దానికి తల్లినీ కాను !" అందామె తీక్షణంగా చూస్తూ.

"అలా అన్నంత మాత్రాన కాకుండా పోతారా ఎక్కడైనా ? సరేగాని... నేను మాత్రం ఇప్పుడప్పుడే పెళ్ళి చేసుకోనమ్మా ?" అన్నాడు రవి ధృఢంగా – అదే తన నిశ్చయం అయినట్టు.

కొడుకలా అనేసరికి సరస్వతమ్మ తెల్లపోయింది.

రవి అదేం గమనించలేదు. దుప్పటి తీసిపారేసి పెరట్లోకి గబగబ నడిచాడు. అలా నడుస్తున్న కొడుకుని ఎవరో పరాయివాడిని చూసినట్టు చూసింది సరస్వతమ్మ. 'చిన్నప్పటి గుంటవెధవకాడు వీడు, ఎంత మారిపోయేడూ !" అనుకుంది ఆశ్చర్యపోతూ. శరీరం అంతా కంపించినట్టు అయి అదో రకమైన అనుభూతి ఆమెని ఆవరించింది.

ప్రేమగా పెంచిన లేగదూడ పెద్దదై, పెంచిన



వాళ్లమీాదే కొమ్ములు విసరడం ఆమె ఆలోచనకి అందనిది అన్నిటికీ 'అమ్మా! అమ్మా!' అంటూ పక్కలో చేరిపోయే చిన్నప్పటి 'రవిగాడే' ఆమె దృష్టిలో మెదిలేదు. పద్నాలుగేళ్లొచ్చి ఫోర్త్‌ఫామ్ చదువుతున్న రోజుల్లో కూడా తను అన్నం కలిపి ... స్తేగానీ తినని రవీ, అర్ధరాత్రి లేచి 'అమ్మా, ... రావే, పెరట్లోకి వెళ్లాలి. !' అని రాగాలు తీసే రవీ, చీకట్లో భయపడే రవినీ సరస్వతమ్మ యింకా మర్చిపోలేదు

'నా కన్నబాబు నా చిట్టిగాడు నా రవి గాడు. నాకు దూరమైపోతున్నాడు!'' అనుకుంది ఏదో తెలియని భయం ఆమె నరనరాల్లో నాగుపాము పిల్లలా పాకింది.

ఒక్కసారిగా ఆమెకి తన చిన్నప్పటి రోజులు గుర్తొచ్చేయి.

*　　*　　*

పదిహేనేళ్ల వయసప్పుడు తోటి పిల్లల్తో బొమ్మల పెళ్లి చేస్తూ ఆడుకుంటూ వుంటే 'ఒసే రావే, నీకు పెళ్లి చేస్తాం' అని లేవదీసేరు సరస్వతిని, తల్లీ దండ్రీ! కళ్ల మంటల్తో, ఆవలింతల్తో ఫెళ్లున పెళ్లి జరిగిపోయింది. ఏడాది తిరక్కుండానే ఆమె ఏడుస్తున్నా లక్ష్య పెట్టక శోభనం గదిలోకి తోసేసేరు, అమ్మలక్కలు బలవంతంగా పట్టి మంచం మీాద కూర్చొని తాపీగా చుట్ట తాగుతూన్న మొగుడిని చూసి త్రుళ్లిపడింది చుట్ట కంపుతో ఒళ్లంతా ముద్దులాడుతూ వుంటే మొగుడిని ఏమన లేకపోయింది. ఆ వెంటనే అతనితో కలిసి గూడు బళ్లమీాద మేరంగి వెళ్లిపోయింది మొగుడి కక్కడ ఏభై ఎకరాల భూమి వుందని ఇరుగమ్మలూ పొరుగమ్మలూ చెప్తే కాబోలు అనుకుంది. పగలు నిద్ర లేచిందగ్గర్నించీ చాకిరీ చేసేది. రాత్రుళ్లు భోజనా లయ్యేక ఏ పదింటికో మంచం ఎక్కేది. ఏ అవ రాత్రిలోనో తన బుగ్గలమీద చుట్ట వాసనతో వేడి వూపిరి తగిలితే, బలమైన చేతులు తన ఒంటిని తడిమితే మొగుడు వచ్చాడు అనుకునేది కాపరాని కొచ్చిన ఏడాదికి, నెల తప్పేక, అతని గురించి చాలా విషయాలు ఆమెకి తెలిసేయి అతనికి అన్ని వ్యస నాలూ వున్నాయి. ఊళ్లోని ఈడొచ్చిన ఆడపిల్లలు అతని కంట పడడానికే భయపడిపోతారు కంబార్లూ



కూలీలూ గజగజ వణికిపోతారు. పంటల కాలంలో కళ్లాల్లోనీ, పంట డబ్బు చేతి కొచ్చాక పార్వతీపురం లాడ్జింగుల్లోనీ విలాసంగా కాలక్షేపం చేస్తాడు. 'ఊఁ' 'ఆఁ' అన్న పొడి మాటలు తప్ప, ప్రేమగా అతని నోట్లోంచి మరో ముక్క రావడం ఎరగదామె. నెలలు నిండి కూతుర్ని కన్నది. ఆ ఏడాదే సరస్వతి తల్లీ దండ్రీ నెలల తేడాలో పోయేరు ... అప్పటికి భర్త తిరుగుళ్లు మరీ ఎక్కువయ్యేయి . పధ్నాలు గేళ్లూ పధ్నాలుగు యుగాల్లా గడిచేయి మేరంగి నుంచి పార్వతీపురానికి మకాం మార్చేరు. ఈ పధ్నాలుగు ఏళ్లల్లో ముప్ఫయ్ ఎకరాల భూమి, జూదానికీ, తాగుడికీ, చౌకబారు స్త్రీలకీ, అప్పులవాళ్లకీ చెల్లిపడిపోయింది రవి అప్పుడే సరస్వతి కడుపున పడ్డాడు మొగుడు క్షయ రోగంతో మంచాన పడ్డాడు ఇహ, లాభం లేదనుకొని సరస్వతి ఇంటి పెత్తనం తీసుకొంది భర్తని విశాఖపట్నం తీసుకు వెళ్లింది డాక్టర్ల చుట్టూ తిరిగింది వాళ్లతన్ని చుట్టలు మానమన్నారు తాగుడు మానమన్నారు. తిరుగుళ్లూ మానమన్నారు అక్కడ అలాగేనని జవాబు చెప్పి పార్వతీపురం వొచ్చేక, అన్నిట్నీ మళ్లీ ప్రారంభించేడు కొడుకు పుట్టిన ఏణ్ణర్ధానికి దగ్గుతో ఆయాసంతో తీసుకుని తీసుకుని ఈ లోకం వదిలాడు భర్త పోయేనాటికి సరస్వతమ్మ వయస్సు ముప్ఫయ్ దాటింది. పిన్నత్తగార్లూ, దొడ్డమ్మ గార్లూ జుత్తు తీయించమని కాకి గోల పెట్టినా మొండికెత్తింది బంధువు అన్న ప్రతివాడినీ దూరంగా వుంచింది

తగలెట్టింది తగలెట్టగా ఓ ఇరవై ఎకరాల పొలం భర్త మిగిల్చి వుంచేడు గాబట్టి కొంత బెంగ తగ్గింది అప్పటికి వున్న కాస్త డబ్బులోనే ఆడబడి వీధిలో స్థలం కొని, తన బంగారాన్నీ, పంట అమ్మిన డబ్బునీ పెట్టి ఓ మాదిరి డాబా కట్టించింది కూతురుకి పదిహేనేళ్లొచ్చేయి కొడుకు ఏణ్నర్ధంవాడు కూతురికి రేపో మాపో పెళ్లి చెయ్యాలి కాపరం వుండేదేమో పార్వతీపురంలో.

పుత్తడి బొమ్మ

పొలాలు మేరంగిలో వాటినెవరు చూస్తారు ? మరిది అక్కడ వున్నా, అతనిమీద ఎంతకాలం ఆధారపడడం ? అన్నీ ప్రశ్నలే ! అన్నీ సందేహాలే ! తను ఎవరిమీదనైతే ఆధారపడిందో ఆ మరిదిగారి నిజ స్వరూపం కూడా ఆట్టేకాలం గడవకుండానే తెలిపోయింది .

ఓనాటి సాయంకాలం వేళ కూతురు జానకి పక్కింటి పిల్లతో కబుర్లు చెప్పుకోడానికి వెళ్లింది. చిన్నవాడు రవి అంతవరకూ ఏడ్చి, ఉయ్యాల్లో నిద్రపోతున్నాడు సరస్వతి వంట ప్రయత్నంలో మునిగి పొయ్యి దగ్గర కూర్చుంది అప్పుడొచ్చేడు మరిది పంట సంగతీ, శిస్తుల సంగతీ, అవీ ఇవీ మాటాడేక తను తెచ్చిన డబ్బు తీసేడు ఆమె అందుకున్నాక బలంగా సరస్వతి చెయ్యి పట్టుకు లాగి ఆమె నడుంమీద చెయ్యి వేసేడు ఈ హఠాత్సంఘటనకి కొయ్యబారి ఒక్క క్షణం చేష్టలుడిగి పోయిందామె అది అంగీకారంగా తీసుకొని వక్షస్థలం మీద చెయ్యి వేస్తూ, బుంగమీసాల్లో అదోలా నవ్వేడు

ఎక్కడలేని ఎత్తువా తెచ్చుకుని ఆతన్నీ తోపు తోసి దెబ్బతిన్న పులిలా ఆవేశంతో వణికి పోతూ నిల్చుందామె. "ఏమిటే పని ?" అని అరిచింది

"తప్పేముంది సరస్వతి, ఎవరికీ తెలీదు " అంటూ మళ్లీ మీదికి రాసాగేడు మరిది

"ఆగక్కడే!" అనరిచింది సరస్వతి మళ్లీ

"ఎందుకలా ఇదవుతావ్ ? నీ పొలాలు పండించి నీకింత సాయం చేస్తున్నానుగదా, ఈపాటి చిన్న సుఖానికి నేను తగనా ?" అంటూ మళ్లీ చెయ్యి పట్టుకు లాగేడు

"ఛీ ! సిగ్గురేదూ ?" అని విసురుగా చెయ్యి లాక్కుంది

పరుగు పరుగున పెరట్లోకి వెళ్లి గునపంతో తిరిగి వచ్చింది

"మర్యాదగా ఇక్కణ్నుంచి కదులు అడుగ ముందుకి వేస్తే తల బద్దలు చేస్తాను...పశువా !' అంది గునపాన్ని గాల్లోకి ఎత్తుతూ

"సరే . నీ జుత్తు నా చేతిలో వుంది అది మర్చిపోకు. నా మాట ఎందుకు నెగ్గదో నా దార్లో ఎందుకు పడవో చూస్తాను !" అని హుంకరించి వెళ్లిపోయేడు మరిది.

చివాలున పక్కమీద వాలి ఎంతసేపో అస హాయంగా వెక్కి వెక్కి ఏడ్చింది తన నిస్సహాయత తలుచుకుని పిల్లల్ని చూస్తూ ఎన్నాళ్లో కుంగిపోయింది ఈ సమస్య ఎలా పరిష్కరించడం ? తోడబుట్టిన వాళ్లెవరూ లేరు .. తల్లీ తండ్రీ ఎప్పుడో లేరు . అంతలో మెరుపులాగా సరస్వతికి తన చిన్నాన్న కొడుకు జ్ఞాపకం వచ్చేడు కొన్నాళ్లు మిలిటరీలో పని చేసి, ఇప్పుడు సోంపేటలో వ్యాపారం చేసుకుని బతుకుతున్నాడు పిల్లా పిచికా లేరు కాబట్టి వచ్చే నాలుగు రాళ్లతోనీ మొగుడూ పెళ్లాలు గుట్టు చప్పుడు కాకుండా కాలక్షేపం చేస్తున్నారు అని సరస్వతి విన్నది మరింక ఆలస్యం చెయ్యకుండా అతన్ని సతీసమేతంగా రప్పించి, పరిస్థితి వివరించి, అతనికి మేరంగిలోని పొలాలు అప్పచెప్పింది ఆనాటి నుంచీ ఈనాటి వరకూ అతనే ఆ పొలం వ్యవహారాలు నమ్మకంగా చూస్తున్నాడు సరస్వతమ్మని తమ పాలిటి దేవతగా చూసుకుంటారు వాళ్లు

స్కూలు ఫైనలు చదువుతున్న కూతురు పెళ్లి కాకుండానే నెల తప్పిందన్న సంగతి తెలుసుకుని సరస్వతి మండిపడింది కూతుర్ని అరిచేతులు బొబ్బలెక్కేట్టు కొట్టింది. 'ఎవడు వాడు ?' అని నిలదీసింది. ఆ 'వాడు' అన్నవాడు తమ కులం కాదనీ, 'తక్కువ కులం' వాడనీ తెలిసేక కూతురి బుర్ర బద్దలు కొట్టడానికి రోకలి కోసం పరుగెత్తే సరికి, కూతురు మరి కన్పించలేదు వారం రోజులు గడిచేక మెడలో దండల్తో వాళ్లిద్దరూ ఆమె ఎదురుగా నిలబడ్డారు. ఆశీర్వదించమని అర్థించేరు పేడనీళ్లు మొహాన కొట్టి —

"మీ మొహాలు మరింక నాకు చూపించకండి నువ్వు నా కూతురివి కావు నీకూ నాకూ ఏం సంబంధం లేదు నా కూతురు ఎప్పుడో చచ్చిపోయింది నా కొకడే సంతానం అనుకుంటాను పొండి వెళ్లిపొండి. వేగిరం వెళ్లండిక్కడనుంచి !!!" అని కూతుర్నీ అల్లుడినీ మెడపట్టి గెంటేసింది

అప్పటికి రవి నాలుగేళ్లవాడు తెలిసీ తెలీని వయస్సు కొన్నాళ్లవరకూ రోజూ 'అక్కేదే ?' అనడిగేవాడు తల్లిని 'చచ్చిపోయిందిరా' అని సమాధానం చెప్పేది తను. కులభ్రష్టురాలైన కూతుర్నీ, వ్యసనపరుడైన భర్తనీ తలుచుకుని ఎన్ని రాత్రుళ్లో నిశ్శబ్దంగా ఏడ్చేది. ఈ కొడుకయినా అలా కాకూడదని ప్రతీ దేవుడికీ, దెయ్యానికీ మొక్కుకొనేది ఊళ్లోనే వున్న కూతురి పీడా, అల్లుడి శనీ ఎప్పుడు విరగడౌతాయా అని శాపనార్థాలు పెట్టేది... ఆశలన్నీ రవి మీదే వుంచి పెద్దవాడిని చేసింది హైదరాబాద్‌లోని అతని 'లా' చదువు ఎప్పుడు పూర్తి అవుతుందా — అని యిప్పుడు నిరీక్షిస్తోంది

[ఇంకా వుంది]



సినిమా

ఆనాడు జగమే మాయ, ఈనాడు?

అలనాటి ''దేవదాసు'' చిత్రంలోని జగమే మాయ పాట, ఆ పాట సన్నివేశం కనుల ముందు కనపడితే చాలు ఇప్పటికీ జనుల మధ్య నుంచి కరతాళ ధ్వనులు మిన్ను ముట్టుతాయి. ఆ పాటకు జీవం పోశారు అమరజీవి, మధుర గాయకుడు ఘంటసాల. ఆ పాట సన్నివేశానికి తన నటనా సంపత్తిని ధారపోశారు నట సామ్రాట్ నాగేశ్వరరావు. ఈనాడు అదే ''దేవదాసు'' చిత్రాన్ని విజయకృష్ణ మూవీస్‌వారు తయారు చేస్తున్నారు. కానీ ఈ చిత్రంలో ''జగమే మాయ'' పాటకు బదులు ఆరుద్ర వ్రాసిన ''ఇది నిశీధ సమయం, అది తిరుగు లేని పయనం, తిరిగిరాని పయనం, ఈ సమయం భ్రాంతి సుమా, ఆ పయనం మాయ సుమా'' విన పడుతుంది. ఘంటసాల కంఠానికి బదులుగా బాల సుబ్రమణ్యం గళం పలుకుతుంది. స్వరం రమేష్ నాయుడి కరం నుండి వెలువడుతుంది.

ఇక పాటకు అభినయం ఆనాడు అక్కినేని అయితే, ఈనాడు కృష్ణ అయ్యాడు. అభినయం ద్వారా ప్రేక్షకుల అభిమానం ఎంత సంపాదిస్తాడో అది వేచి చూడాలి. చిత్రాన్ని సర్వాంగ సుందరంగా తయారు చేయడానికి దర్శకురాలు విజయనిర్మల, సంగీత దర్శకుడు రమేష్‌నాయుడు, ఛాయాగ్రహకుడు వి. యస్. ఆర్. స్వామి, గాయనీ గాయకులు, తదితర శాఖాధినేతలు శక్తివంచన లేకుండా పని చేస్తున్నారు.


సినిమా స్కోపు, కలర్‌లో నిర్మిత మవుతున్న ఈ చిత్రంలో జగ్గయ్య, గుమ్మడి, కాంతారావు, సత్యనారాయణ, మిక్కిలినేని, విజయనిర్మల, కృష్ణకుమారి, సరోజాదేవి, మణిమాల ప్రభృతులు నటిస్తున్నారు.

రాజకుమార్ పాత్రలో కృష్ణ

కన్నడంలో రెండు సంవత్సరాలు ప్రదర్శింపబడిన చిత్రం ఒకటున్నది. ఆ చిత్రం పేరు ''బంగారద మనుష్య.'' ముఖ్య పాత్రను రాజకుమార్ పోషించారు

అంత ఘన విజయాన్ని సాధించిన ''బంగారద మనుష్య'' చిత్రం యొక్క తెలుగు నిర్మాణ హక్కులను డి. వి. ఎస్. రాజు కైవశం చేసుకొన్నారు. ఈయన లోగడ ''కృష్ణాంజనేయ యుద్ధం'' చిత్రాన్ని నిర్మించి యున్నారు.

నవంబరు నుండి తెలుగు చిత్రం షూటింగు ఆరంభమవుతుంది. ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిత మధ్యే ఈ చిత్రానికి సి. ఎస్. రావు దర్శకుడు. ఆద్యంతం హీరోకు ప్రాధాన్యత వున్న ఈ కథకు కృష్ణ నాయకుడు. డి. వి. నరసరాజు మాటలను రాస్తున్నారు.



''కథానాయకుని కథ''లో ఒక దృశ్యం

హిందీ హక్కులు

''బంగారద మనుష్య'' చిత్రం తాలుకు హిందీ నిర్మాణ హక్కులు వీనస్ కంబైన్స్ దగ్గర వున్నది. ఏడాదికి ఒక మంచి చిత్రంలో మాత్రమే నటించే మహానటుడు నాయక పాత్రను పోషించగలరని తెలుస్తోంది.

విఠలాచార్య చిత్రంలో చలం

విఠల్ కంబైన్స్ నిర్మించబోయే కొత్త చిత్రంలో చలం కథానాయకుడి వేషం వేస్తున్నారు. చాలా ఏండ్ల తరువాత ఆ సంస్థలో చలం కాలు పెడుతున్నారు. లోగడ విఠలాచార్య నిర్మించిన మూడు నాలుగు చిత్రాలలో చలం నటించి యున్నారు. ఇప్పుడు చలం నటిస్తున్న చిత్రానికి జి. వి. ఆర్. శేషగిరిరావు దర్శకుడు.

ఎక్కువ ఎందుకు ?

సంవత్సరానికి రెండు చిత్రాలలో నటిస్తే చాలు అన్న సంతృప్తి వున్న మనిషి గాబట్టే వెతుక్కుంటూ వచ్చిన ఎన్నో వేషాలను చలం వదిలేశారు. తనకు నచ్చిన కథలు, నచ్చిన దర్శకులు, నచ్చిన సంస్థలలో మాత్రమే పని చెయ్యడం ఈయనకు అలవాటు

''బంట్రోతు భార్య'' చిత్రంలో ఈయనకు మంచి పేరు వచ్చింది ప్రజలకు ఈయన నటనపై ప్రత్యేకమైన మోజు వుంది.

చలం — విఠలాచార్య — శేషగిరిరావుల కాంబినేషన్‌లో మంచి చిత్రాన్ని ఎదురుచూడొచ్చు !

కథానాయకుని కథ

తారకరామ పిక్చర్స్ నిర్మిస్తున్న చిత్రానికి యిడిన పేరు యిది. అమాయక పల్లె జీవిగా వుండి, కష్టించి, డబ్బును ఆర్జించి ప్రేమించిన వనితను పెండ్లియాడిన కథానాయకుడి కథ యిది

మంచితప్ప మరొకటి ఎరుగని ఉన్నతమయిన మనిషిగా నటరత్న నటిస్తున్న ఈ చిత్రంలో ఆయన సినిమా హీరోగా అయిన వుదంతం హైలైటుగా వుంటుంది. ఆయనకు నిజ జీవిత ప్రియురాలిగా అగ్రనటి వాణిశ్రీ, సినిమా జీవిత ప్రేయసిగా కన్నడ భారతి నటిస్తున్నారు. ఈ చిత్రానికి మోదుకూరి జాన్సన్ మాటలను, మహదేవన్ సంగీతాన్ని సమకూర్చారు. స్వర్గీయ ఘంటసాల పాడిన మధురమైన మూడు పాటలు అనిర్వచనీయమైన ఆనందానుభూతిని కలిగిస్తాయి.

''కథానాయకుని కథ'' ను జనాకర్షణీయమైన కథగా దర్శకుడు యోగానంద్ రూపొందిస్తున్నారు. ఇందులోని ముఖ్య పాత్రలను సత్యనారాయణ,





పైన ''ఊర్వశి''లో శారద, సంజీవ్ ప్రక్కన ''మంచి మనుషులు''లో శోభన్, మంజుల



''దీక్ష''లో జమున, విజయ



''చిన్ననాటి కలలు''లో రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య

సినిమా

ప్రభాకరరెడ్డి, రాజబాబు, జి. వరలక్ష్మి, శ్రీవిద్య, రమాప్రభ పోషిస్తున్నారు.

ప్రేక్షకులు ఆశించే రామారావు ఈ చిత్రంలో అగుపిస్తారు. నవ్విస్తారు. కవ్విస్తారు. ఏడుపు రప్పిస్తారు. అన్ని తరగతుల వాళ్లకు నచ్చే నందమూరిని ఈ చిత్రంలో చూడొచ్చు. నిర్మాత దేవీ వరప్రసాద్.

విజయభట్ మూవీస్ !!

ఈ సంస్థను షీలాదేవీ చమిరియా స్థాపించారు. సంస్థ పాతదే. నిర్వాహంలో మార్పు వచ్చింది. ఈమె ఒక వంగ కథను కొనింది. చిత్రంగా నిర్మితమై ప్రజాదరణ పొందింది. వంగ చిత్రం పేరు ''చిన్నపత్ర.''

అదే కథను యథాతథంగా తీయడంలేదు. ఒక ముఖ్య సంఘటనను మాత్రం అందులోంచి తీసుకుని, మిగతా దానిని తెలుగు ప్రేక్షకులకు నచ్చే అంశాలతో నింపినట్టు నిర్మాత ద్వారా తెలుసుకొన్నాను.

మొదటి చిత్రం !

ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో శోభన్ బాబు ముఖ్య పాత్రను పోషిస్తున్న మొదటి చిత్రం యిదే అవుతుంది. [సుమంగళి చిత్రంలో గెస్టుగా నటించాడు. పూలరంగడులో చిన్న వేషం వేశాడు. చదువుకున్న అమ్మాయిలు పాత్రకూడా చిన్నదే.]

ఈ చిత్రానికి మహదేవన్ సంగీతాన్ని, సత్యానంద్ రచనను, జి. వి. సుబ్బారావు కళను నిర్వహిస్తున్నారు. ఇందులో మంజుల, అంజలీదేవి, కాంతారావు ముఖ్య తారాగణం. శోభన్ ద్విపాత్రాభినయం ఈ చిత్రంలోని ప్రత్యేకత. అక్టోబరు నుండి షూటింగు ఆరంభం.

మూగపిల్లగా శారద !

శారదకు యీ సీజన్ అంతా చాలా బాగుంది. ధరించే పాత్రలన్నీ మంచి పేరును తెచ్చేవిగా వున్నాయి.

శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్‌వారి 'దేవుడు చేసిన పెళ్లి'' చిత్రంలో శారద పంతులమ్మగా నటిస్తున్నది. పిల్లలకు పాఠాలు నేర్పే ఆమెకు, పోస్టు అందించే బంట్రోతుకు ప్రేమ కుదురుతుంది. ఇద్దరూ కలిసి తిరునాళ్లకు వెడతారు. అక్కడ పంతులమ్మకు యాక్సిడెంట్ జరుగుతుంది. ఆమె మూగజీవి అవుతుంది. ఎన్నో మలుపులు తిరిగిన పంతులమ్మ పాత్రను శారద ఎంత విశిష్టంగా పోషించిందో ప్రేక్షకులే చెప్పాలి. శోభన్‌బాబు పాత్ర కూడా వుదాత్తమైనది. వున్నతమైనది. మంచి మనిషిగా, మంచి భర్తగా, మంచి వుద్యోగిగా ఆయన నటిస్తున్నారు.

వీరిద్దరి చుట్టూ జరిగే కథలో తారసపడే కొన్ని ముఖ్య పాత్రలను లక్ష్మి, చంద్రమోహన్, కాంతారావు, కాకరాల, కె. విజయ, గిరిబాబు పోషిస్తున్నారు. ఈ కథను గొల్లపూడి వ్రాశారు. కథలో పెద్ద రహస్యం ఒకటున్నది. చిత్రం చివరి ఘట్టం వరకు తెలియని రహస్యం. దర్శకుడు తాతినేని రామారావు జాగ్రత్త పడ్డారు. దర్శకుడి బుర్ర పదునుగా పని చేస్తేనేగాని, పాత్రలు పండని అతి సున్నితమైన యీ కథకు తాతినేని బాగా కృషి చేస్తున్నారు. ''కృషితో నాస్తి దుర్భిక్షమ్''. ఈ చిత్రానికి చలపతిరావు సంగీతాన్ని, కన్నప్ప ఛాయను, మోహన్ గాంధి సహాయ దర్శకత్వాన్ని చేపట్టారు. నిర్మాత : పూర్ణచంద్రరావు.

చల్లని తల్లిగా అంజలి

ప్రేమించుకున్న యువతీ యువకులు భార్యాభర్తలయినప్పుడు వాళ్ల సంతోషానికి పట్టపగ్గాలు వుండవు. పెండ్లయిన రాత్రి ప్రతి స్త్రీ జీవితంలో మరపురాని అనుభూతిని అందించే రాత్రి. మగవాడు తన కోరిక లన్నిటినీ తీర్చుకునే మధురమైన రాత్రి.

అతడు ఆజానుబాహుడు. ఆమె చిన్నది. అయినా యిద్దరూ చూడముచ్చటగానే వున్నారు. అతడి పలుకులకు ఆమె సంబరపడింది. ఆమె సైగలకు అతడు దాసు డయ్యాడు వాళ్లు తమ మనసులోని భావాలను ఎలా వ్యక్తపరిచారో తెలుసా?

''ఏదో ఏదో తెలియని హాయీ
కలిగెను యీ రేయీ'' అంటూ ఆమె పాడ,

''సొగసుల చూపులు సంకెలలు వేసే తియ్యని తొలి రేయి'' అంటూ అతడు ఆమెను తన బిగి కౌగిలిలో బంధించాడు. ఆమె సిగ్గుతో తల వంచుకుంది. ''కట్'' అన్నారు దర్శకుడు కె. ఎస్. రామిరెడ్డి ఈ రసమయ ఘట్టం లలితా మూవీస్‌వారి ''చల్లని తల్లి''లో కనిపిస్తుంది. ఆజానుబాహుడిగా కొత్త నటుడు విజయకాంత్, సొగసుల చిన్నారిగా కొత్త నటి సుమిత్ర నటించారు. ఈ చిత్రాన్ని జగదీష్ చంద్రప్రసాద్ నిర్మిస్తున్నారు. అంజలీదేవి చల్లని తల్లిగా నటిస్తున్నది.

చదువు-సంస్కారం నాయిక

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న ''చదువు — సంస్కారం'' చిత్రం తాలూకు రషస్ చూశాను. చూచినంత వరకు చాలా చక్కగా వచ్చినట్టు అనిపించింది. కథకుడు రాజశ్రీకి దర్శకత్వం యిచ్చినందుకు, సెహభాష్ అనిపించుకోగలడన్న నమ్మకం ఏర్పడింది. రాఘవ ఏం చేసినా, సమయస్ఫూర్తితో చేస్తాడు అని రాజశ్రీ మరోకసారి బుజువు చేస్తాడు.

ఈ చిత్రంలో నాయిక పాత్రను కొత్తమ్మాయి పోషిస్తున్నది. పేరు సునంద భార్గవి. తెలుగు అమ్మాయి కాదు. కానీ తెలుగు బాగా మాట్లాడుతుంది. విగ్రహ పుష్టి. నటనా పుష్టి వున్నది. చేస్తున్న పాత్ర పెద్దది గాబట్టి రాబోయే భవిష్యత్తు ఆశాజనకంగా వుంటుంది.

''చదువు — సంస్కారం'' చిత్రానికి రమేష్ నాయుడు సంగీతాన్ని, ఆర్. మధుసూదన్ ఛాయను, రంగారావు ప్రసాద్ కళను, బాలు కూర్పును చేపట్టారు. ఈ చిత్రంలోని ముఖ్య పాత్రలను గుమ్మడి, సత్యనారాయణ, గిరిబాబు, కె. కె. శర్మ, శుభ, మమత, మంజు భార్గవి పోషిస్తున్నారు. ''చందన'' చిత్రంలో చక్కగా చేశాడు అనిపించుకున్న రంగనాథ్ యిందులో మంచి వేషాన్ని కొట్టేశాడు.

ఆయనే వెయ్యాలి

''నటరత్న'' విభిన్న స్వరూప స్వభావాలు కలిగిన మూడు పాత్రలను పోషిస్తున్నట్టు రెండు వారాల క్రితం వ్రాశాను. కర్ణుడి పాత్ర ఆయనకు కొత్తది. కృష్ణుడు, దుర్యోధనుడు వేషాలకు ఆయన పెట్టింది పేరు. ఒకే చిత్రంలో మూడు పాత్రలను పోషించడం ఎవరికీ సాధ్యంకాని విషయం.

ఈమధ్య ఆయన్ను వారి యింట్లో కలిశాను. ''దాన వీర శూర కర్ణ'' చిత్రంలోని సంభాషణలను వినిపించారు. అప్పుడు నాకు అనిపించింది— మూడు భూమికలకు పరిపూర్ణత రావాలంటే ఆయనే వెయ్యాలి. మరొకరు వేస్తే అందం రాదు.

అపూర్వ సృష్టి

''దాన వీర శూర కర్ణ'' చిత్రం తెలుగు చిత్ర రంగంలోనే గాక యావద్భారత చిత్ర రంగంలో అపూర్వ సృష్టిగా జేజేలు అందుకొంటుంది. కొండవీటి వెంకటకవిగారి రచనా రమణీయతను ఏమని వ్రాసేది ?

నటరత్న మూడు పాత్రలను పోషించడం, ఆయనే కథను, సినిమా అనువాదాన్ని రాసి, దర్శకత్వం చేపట్టడం జరుగ చిత్రం అత్యద్భుతంగా, మధుర మనోజ్ఞంగా రాకుండా వుండగలదా ?

నిప్పులాంటి మనిషి

అది ఒక అందమైన గది. ఆ గదిలో ఓ చక్కని చుక్క, ఒక అందాల యువకుడు వున్నారు. ఆ యువతి అతని కొక ఫొటో చూపిస్తూ ''విజయ్! కొన్ని వేల ఏళ్ళ క్రింద అక్కడ ఒక అగ్ని పర్వతం వుండేదని, అది బ్రద్దలయి లావా బయటి కొచ్చిన తర్వాత అక్కడొక సెల పుట్టు కొచ్చిందని అక్కయ్య చెప్పేది. ఈనాడు నీ గుండెల్లో వున్న అగ్ని పర్వతం బ్రద్దలైతేగాని అక్కడ మంచినీటి సెల పుట్టదు. ఒక రోజు నేనే నిన్ను బలవంతంగా ఆపాను. ఇవాళ వేడుకుంటు న్నాను. వెళ్ళి నిన్నీ స్థితికి తీసుకొచ్చిన వారిపై పగ సాధించు వెళ్ళు విజయ్'' అంది ముంచు కొస్తున్న దు ఖాన్ని ఆపుకుంటూ.

''లక్ష్మీ! నువ్వు... నువ్వు...'' ఆశ్చర్యంగా అన్నాడు విజయ్.

''అవును. నేనే మనసారా చెబుతున్నాను. కాని నీకు మాత్రం ఏదైనా జరిగితే...'' భయంగా అంది లక్ష్మి.

''నాకేమీ జరుగదు లక్ష్మీ. కాని వెళ్ళేముందు ఒక్క మాట చెప్పాలి. పెదవుల మీద వరకు వచ్చి ఎన్నోసార్లు ఆగిపోయిన మాట... ఐ లవ్ యూ''

విజయ్‌గా తారక రామారావు, లక్ష్మిగా లత నటించిన యీ సన్నివేశం రవి చిత్ర ఫిలింస్ ఈస్ట్‌మన్ కలర్ చిత్రం ''నిప్పులాంటి మనిషి'' లోనిది. వై. వి. రావు నిర్మిస్తున్న యీ చిత్రానికి ఎస్. డి. లాల్ దర్శకుడు.

సత్యనారాయణకు షేర్‌ఖాన్ వేషం పెద్ద పేరును తెస్తుంది. నటరత్నకు చాలా యిష్టమైన పాత్ర విజయ్ అని ఆయన ద్వారా తెలుసుకొన్నాను. లత రామారావుతో జతగా నటిస్తున్న మొదటి చిత్రం యిది.

అన్నదమ్ములుగా కృష్ణ

హీరో కృష్ణ నట జీవితంలో నూతన అధ్యాయం ''దేవదాసు''తో ఆరంభం అయ్యింది అనుకొన్నాను. ఆయనకు మరొక విశిష్టమైన వేషం లభించింది. రెండు వేషాలవి. ఒక పాత్ర రాము డయితే, మరొకటి కృష్ణుడు. రేజర్స్ ఎడ్జ్ పాత్రలు అనడం సమంజసం. ఈ వైవిధ్యం వున్న పాత్రలను గొన్న చిత్రాన్ని హేమాంబరధరరావు డైరెక్ట్ చేస్తారు. ఏడుగురు రచయితలు యీ కథకు ట్రీట్‌మెంటును రాశారు. చక్రవర్తి సంగీతాన్ని, వి ఎస్ ఆర్. స్వామి ఛాయను, బి. ఎస్. కృష్ణ కళను నిర్వహిస్తారు. గత అక్టోబరులో ప్రారంభం కావలసిన యీ చిత్రం షూటింగు కారణాంతరాల వల్ల వాయిదా పడింది.

భీమ్‌సింగ్‌కు రెండు చిత్రాలు !

ప్రముఖ దర్శకుడిగా వినుతికెక్కిన ఏ. భీమ్‌సింగ్ ''ఒకే కుటుంబం'' చిత్రం తరువాత మరే తెలుగు చిత్రానికి దర్శకత్వం అంగీకరించలేదు. మళ్లీ రవి ఆర్ట్ థియేటర్స్ వారి ''భాగస్తులు'' చిత్రాన్ని డైరెక్ట్ చేశారు. ఆ చిత్రం షూటింగు పూర్తయింది. అందులో నాగభూషణం, జయంతి, సత్యనారాయణ, రాజబాబు, అల్లు రామలింగయ్య, రమాప్రభ, జయసుధ, విజయ ముఖ్య పాత్రధారులు.

ఇప్పుడు రెండు కొత్త చిత్రాలను భీమ్‌సింగ్ ఒప్పుకొన్నారు. రెండింటిలో ఎన్టీ రామారావు కథానాయకుడు.

త్రివేణీ షేర్‌రాజు రంగులలో నిర్మిస్తున్న ''బంగారు మనిషి'' ఒకటి. దేవీశంకర్ అప్పారావు నిర్మించనున్న చిత్రం మరొకటి. రెండింటికి గొల్లపూడి రచయిత. మొదటి చిత్రానికి మహదేవన్ సంగీత సారధి. రెండవ దానికి పుహళేంది సంగీత దర్శకుడు. అక్టోబరు నుండి రెండు చిత్రాల షూటింగు ఆరంభం అవుతాయి అన్న వార్త నిర్మాతలు చెప్పగా తెలిసింది.

ప్రముఖ హీరోతో ప్రభ

''నీడ లేని ఆడది'' చిత్రం ప్రభకు వెలుగు బాట చూపించిన నిజాన్ని ఎవరూ కాదనలేదు. ''భూమి కోసం'' చిత్రం ప్రభకు అంతస్తును తేగల చిత్రం అనడంలో సందేహంలేదు. ప్రభ ప్రస్తుతం ఎన్ని చిత్రాలలో నటించినా, ప్రముఖ హీరో ప్రక్కన గాకపోవడం అస్మదాదులకు బాధగా వుండేది. ఇప్పుడామె ప్రముఖ హీరో కృష్ణతో ఒక వర్ణ చిత్రంలో నటిస్తున్నది.

ఎస్. ఎ. మూవీస్

ఈ సంస్థను శ్రీమన్నారాయణ, కె. బుజ్జి స్థాపించారు. చిత్రం పేరు ''పల్లెసీమ.'' కె. బి. తిలక్ దర్శకుడు. ముఖ్య పాత్రలను సత్యనారాయణ,



''సౌభాగ్యవతి''లో



''దొరబాబు''లో



"ఊర్వశి"లో శారద



"చక్రవాకం"లో వాణిశ్రీ

ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, హేమలత పోషిస్తున్నారు.

ఈమధ్య వైద్యరామయ్యర్ వీధిలోని ... ఆఫీసులో పూజ జరిగింది. హీరో కృష్ణ, ప్రభ పాల్గొన్నారు. వెండి తెర ప్రముఖు లనేకులు వచ్చారు. షూటింగు అక్టోబరులో ఆరంభం. ఈ చిత్రానికి పెండ్యాల సంగీతానికి, రావ్‌చవుదరి ఛాయకు, రాజ్ శివానంద్ రచనకు ఆధిపత్యం వహిస్తున్నారు.

చక్రవర్తి ప్రగతి

సంగీత దర్శకుడు చక్రవర్తి ఆధ్వర్యంలో స్వరాలు సమకూర్చుకున్న చిత్రాల్లో దేవీ ప్రియదర్శిని పిక్చర్స్ వారి "హారతి" చిత్రం ఒకటి చక్రవర్తికి చిత్రాల లిస్టు పెరిగేకొద్ది, క్రొత్త క్రొత్త సొస్టులను, ట్యూనులను ప్రవేశపెడుతున్నా డనడానికి "హారతి" చిత్రంలోని పాటలే తార్కాణం. ఈమధ్య టేపు మీద ఆ చిత్రంలోని పాటలన్ని వినడం జరిగింది. పాటలు సాహిత్యంలో అయితేనేమి, సంగీతంలో అయితేనేమి ఒకదాని కొకటి పోటీ పడ్డాయి.

ముఖ్యంగా మూడు పాటలు నన్ను మురిపించాయి. నారాయణరెడ్డి వ్రాసిన "కలగా, అనురాగమే వెన్నెలగా", "ఎవరు ముందు పాడినా ఆ పాట ఒకటే", గోపీ వ్రాసిన "నా నోట ఏ పాట పాడినా" అనే పాటలు శ్రోతల కత్యంత ప్రీతి పాత్రమైనట్టు వార్తలొచ్చాయి

లక్ష్మీదీపక్ దర్శకత్వంలో తయారౌతున్న ఈ చిత్రంలో ఊర్వశి శారద, భారతి, రమాప్రభ, కృష్ణంరాజు, జగ్గయ్య, నాగభూషణం, పద్మనాభం, అల్లు రామలింగయ్య, పుష్పలత, ప్రసన్నరాణి ముఖ్య పాత్రధారులు.

హారతిలా తన జీవితాన్ని మరొకరి బ్రతుకు బాగుకోసం త్యాగం చేసిన ఒక యువతి కథయే "హారతి" చిత్రం. ఈ చిత్రానికి బి. చంద్రశేఖర్, బండి కృష్ణారావు నిర్మాతలు.

సినిమా

నగరంలో నాగభూషణం

పట్నం వచ్చిన ఒక తండ్రి, అతడి కుమారుడు కొంత కాలం నాగరిక జీవితాన్ని చవిచూచి, విసుగెత్తి పల్లెటూరి నివాసం శ్రేయోదాయకము అని నిర్ణయించి, వచ్చిన చోటికే తిరిగి వెళ్ళిన వుదంతమే "నగరంలో నాగభూషణం" కథ అన్నారు సుభాషిణీ అధినేత.

వ్యాపార దృష్టితో గాక, కళాత్మక దృష్టితో, అంతర్జాతీయ చిత్రాలతో పోటీ పడే విధంగా యీ చిత్ర నిర్మాణం జరుగుతుంది అని ఆయనే అన్నారు.

మంజుల వేషం బయటపడింది

నటి మంజుల మగవాడి వేషం ధరించింది. ఆ వేషంలో అందరిని మభ్య పెట్టింది. కానీ ఎవ్వరూ ఆడది అన్న సందేహాన్ని వెలిబుచ్చలేదు. ఇలా జరగడంతో మంజులకు మరింత ధైర్యం వచ్చింది. మగవాడి వేషంలోనే ప్రత్యక్ష మౌతూ అందరిని బోల్తా కొట్టిస్తుంది. ఒకనాడు పాపం ఆ వేషంలో వుండగా భోరున వర్షం కురిసింది. మగ మంజుల ముద్ద ముద్ద అయింది. సందు చిక్కితే చాలు సందేహాన్ని నివృ పించుకోవడానికి వేచివుంటాడు కథా నాయకుడు జేబు దొంగ. సరిగ్గా సమయం చిక్కింది. మంజుల రహస్యం బయట పెట్టేసాడు. మాటలతో వూరుకున్నాడా! పాటతో ఇలా ఏడిపించడం మొదలెట్టాడు.

"గుట్టు కాస్తా... గోవిందా
లడ్డు లాంటి పడుచు పిల్ల
అర్ధరాతిరి దొరికిందంటే
అంతకన్న షోకుందా
ఇంతకన్న ఛాన్సుందా!"

అంటూ శోభన్‌బాబు మంజుల భరతం పడతాడు. ఈ సమస్యాత్మక సంఘటన సమత ఆర్ట్సువారి "జేబు దొంగ" చిత్రంలో కన్పిస్తుంది. చటర్జీ, వి. ఆర్. యాచేంద్ర ఈ చిత్రానికి నిర్మాతలైతే, వి. మధుసూదనరావు దర్శకత్వానికి, చక్రవర్తి సంగీతానికి, వెంకటరత్నం ఛాయాగ్రహణానికి, ముళ్ళపూడి మాటలకు, నాగేశ్వరరావు కళకు, అంకిరెడ్డి కూర్పుకు నిర్వాహకులు.

అన్ని రసాలు సమ పాళ్ళలో సంతరించుకున్న ఈ రంగుల చిత్రంలో రాజబాబు, సత్యనారాయణ, రావు గోపాలరావు, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, రమాప్రభ, శోభన్, మంజులకు తోడుగా నటిస్తున్నారు.

అయిదు జంటల నిర్ణయం

"ప్రతీకారం" నవలకు మార్పు చేర్పులు చేసి "నిర్ణయం" గా సినిమా పేరు పెట్టిన సీతా రామాంజనేయ మూవీస్ అధినేత అమరా రామ సుబ్బారావును యిటీవల కలిశాను.

చిత్రం ఎనిమిది రీళ్ళ తయారైనట్టు చెప్పి, పాటలను సెప్టెంబరులో రికార్డింగు జరపనున్నట్టు వెల్లడి చేశారు. తన చిత్రంలో అయిదు జంటలు అగుపిస్తాయట.

మొదట జంటగా జగ్గయ్య—షావుకారు జానకి, రెండవ జంటగా కృష్ణ—భారతి, మూడవదిగా కాంతారావు—పుష్పకుమారి, నాలగవదిగా గిరిబాబు—ఉమ, అయిదవదిగా నాగేష్—అనిత నటిస్తున్న యీ చిత్రంలో త్యాగరాజు, మిక్కిలినేని కూడా వున్నారు.


ఈ చిత్రానికి రాజేశ్వరరావు సంగీతాన్ని, రాజేంద్రకుమార్ కళను, ఆదుర్తి నరశింహమూర్తి—గోపీ మాటలను చేపట్టారు. పర్వతనేని సాంబ శివరావు దర్శకత్వం నెరపుతున్న యీ చిత్రానికి జి. బాబురావు, కె. శివప్రసాద్ సహ నిర్మాతలు.

గిరిబాబు సరసన నటిస్తున్న అమ్మాయికి యిది మొదటి చిత్రం అవుతుంది. నాటక అనుభవం వున్నదట.

—శ్రీనివాస్



"అమీర్ గరీబ్"లో ఒక దృశ్యం


యౌవ్వనం-ప్రకృతి బహుమతి!
కొత్త రక్తం-మదనమిత్ర బహుమతి!!
మదనమిత్ర శక్తిమంతమైన టానిక్ ఆరోగ్యప్రదంగా. బలిష్టంగా వుంచుతుంది బరువును పెంచుతూ. శరీరాన్ని పుష్టికరంచేసే ఆయుర్వేద టానిక్ మదనమిత్ర ప్రపంచమంతటా లక్షలాది దీనిని సేవిస్తున్నారు.
అరవై 8 పైగా వనమూలికలతో తయారుచేయబడిన మదనమిత్ర అజీర్ణం, మలబద్ధకం, అతి ఉడుకు, కడుపు నొప్పి, నిద్రలేమి, అలసటలను పూర్తిగా నివారించగలదు రుచికరమైన ఈ టానిక్‌కు పత్యంలేదు
దర 450 గ్రాములు—రు. 15/-లు. వి.పి.పి. అదనం.
MADANMITH
MADAN-MITHRA AUSHADHA
PALGHAT-KERA
వి.పి.పి. ద్వారా తెప్పించుకోదలచినవారు కింది చిరునామాకు వ్రాయండి.
MADAN MITHRA AUSHADHALAYA
PALGHAT-KERALA
MADAN MITHRA
మదనమిత్ర
నేరుగా కావలసినవారు కిందివారిని కలుసుకోండి :
మహబూబ్‌నగర్ ముత్యాలు అండ్ సన్స్, కెమిస్ట్స్
కర్నూలు అమీర్ మెడికల్ స్టోర్సు, 1/8, ఫోర్టు కార్నర్.
అనంతపురం రూప మెడికల్ 15, మునిసిపల్ బిల్డింగ్స్, క్లాక్ టవర్ వద్ద.
చిత్తూరు మిట్టాషాప్, డ్రగ్గిస్టులు, హైరోడ్.
సికందరాబాదు జ్యోతి మెడికల్ హాల్, 28, మహాత్మా గాంధీ రోడు
హైదరాబాదు విష్ణు మెడికల్ హాల్, సల్‌జార్ హౌసు
హైదరాబాదు మహేశ్ మెడికల్ హాల్, అపో., టవర్ క్లాక్. చల్‌వాన్ బజారు.
PRATIBHA/MM/1 Tel

మాతృమూర్తి



చప్పుల రాజ్యలక్ష్మి

(గత సంచిక తరువాయి)

"నీ ఫ్రెండుని భోజనాల వేళ పంపేయడ మేమిటే ? అదేమి మర్యాదే సరోజా" అన్నాడు రాజగోపాలు.

"అది వాళ్ళమ్మ ముద్దుల బిడ్డ. ఇది వెళ్ళిందాకా భోజనం చెయ్యకుండా ఎదురు చూస్తూ వుంటారు" అంది సరోజ.

"కార్లో డ్రాప్ చేస్తాను రండి" అన్నాడు రాజగోపాలు.

"ఇప్పుడే గదరా వచ్చావ్ ? అప్పుడే పెత్తనాలా ? అలసిపోయావు ఈ వాళ్టికి రెస్టు తీసుకో. డ్రైవర్ దిగబెట్టుతాడులే" అన్నారు తులసిగారు

"నాకేం బడలికగా లేదు. విమానం ఎగిరిందిగాని నేను ఎగిరి వచ్చాననుకున్నా వేమిటే అమ్మా" అన్నాడు రాజగోపాలు

"ఒరే! అన్నయ్యా " యేదో అనబోయి నాలికె కర్చుకొని చటుక్కున ఆపేసింది సరోజ.

సరోజా రాజగోపాలు వెళ్ళి గోమతిని వాళ్ళ యింటివద్ద దింపారు "సాయంకాలం రిహార్సిల్స్‌కి వస్తానే గోమతీ" అని సరోజ చెయ్యి వూపింది కారు కదలి వెళ్ళిపోయింది

"నీ నేస్తురాలికి మంచి అందం వచ్చిందే సరోజా" అన్నాడు. రాజగోపాలు కారులో

"యిందాకా చెప్పలేకపోయానుగాని నువ్వు విమానంలో ఎగరకపోయినా అదే ఎగిరినా నీకు రెక్కలు మొలుస్తున్నాయిరా అన్నాయ్" అంది సరోజ.

"అదేమిటేవ్"

"అదే గోమతీ పాదాలముందు వాలడానికి"

'కాస్త అమ్మతో చెప్పిపెట వే చెల్లాయ్. సెలవలట్టే లేవు"

తులసిగారికి గోమతిని కోడలిగా చేసుకోవాలని మనసులో వున్న సంగతి సరోజకి తెలిసినా అన్నని వుడికించడానికి,

"ఈ అమ్మాయి అయితే కట్నం రాదురా. అమ్మమంచికట్నంతెచ్చేపిల్లనిచూసేవుంచింది. కాస్త అదృష్టం మెల్క వుందని అమ్మ అంది. నువ్వు కట్నం తేకపోతే నా పెళ్ళవద్దూ ? ఆ అమ్మాయి గోమతిలా చూడగానే అందం కొట్టవచ్చినట్లు కనబడకపోయినా, చూడగా చూడగా చక్కగా కనిపించింది. ఆ పిల్లకూడా నా మట్టుకు" అంది

జరిగిన కథ : 3 సంగీత నాట్యాలలో ఆరితేరిన మరకతాన్ని చేపట్టారు కళాభిమాని అయిన చిదంబరం చెట్టియారు తను తల్లి కావాలన్న తపనతో చెట్టియార్ని వదలి న్యాయమూర్తి కళ్యాణసుందరాన్ని వివాహమాడుతుంది మరకతం. మరకతం ఎవరో తెలుసుకున్న కళ్యాణసుందరం తల్లి ఆమెని దూరంగా ఉంచుతుంది. మరకతానికి పుట్టిన బిడ్డ విషయమై అనుమానంతో ఆమెని నిరాదరిస్తాడు కళ్యాణసుందరం. కళ్యాణసుందరం కొడుకుని తనతోపాటు ఢిల్లీ తీసుకుని వెళ్ళిపోవటంతో బాధపడినా కూతురు గోమతిని పెంచి పెద్ద చేస్తుంది మరకతం.

"కట్నం నీ మొగుడికి కాదే నీకు."

"ఐతే చెప్పమరి యేమిస్తావో అమ్మకి చెప్పిస్తాను"

రాజగోపాలు తన పర్సుతెరచి అందులో వున్న ఫోటో సరోజమీదికి వదేసాడు

సరోజ జాగ్రత్తగా చూసి "ఈ అందగాడెవరు ?" అంది.

"వాడే నీ జామిచెట్టు ఫ్రెండు."

"ఎవరూ? భాస్కరా? ఎక్కడున్నాడు ? ఎక్కడ చూసావు ? యేం చేస్తున్నాడు ? పెళ్ళయిందా ?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది.

"నువ్వు తొందర పడుతున్నదానికి ముందు జవాబు చెప్పి తరువాత తక్కిన వాటికి జవాబు చెప్తాను వాడికింకా పెళ్ళికాలేదు"

"ఛీ! పో! నేనేం ఆ విషయం తెలుసుకోవాలని తొందర పడలేదు"

"నేను బొంబాయిలో వాళ్ళింట్లోనే దిగాను. ఎస్. పి యింజినీరింగు కాలేజీలో పెద్ద వుద్యోగంలో వున్నాడు వాళ్ళమ్మ మనందరి గురించీ కుశల ప్రశ్నలు వేసి నువ్వడిగినట్లుగానే "మీ చెల్లెలి పెళ్ళయిందా" అని అడిగింది. అంతలో యిల్లు చేరుకున్నారు అంతా సరదాగా కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు చేస్తూ మధ్య సరోజ పెళ్ళి మాటలు కూడా చెప్పాడు. సరోజ నోరు సిగ్గుతో మూతపడింది

"అమ్మా! నేనటు మళ్ళీ అమెరికా వెళ్ళిపోగానే సరోజ పెళ్ళికి రాలేదని బాధపడతావు. అందుకే నా సెలవయిపోకుండా దాని పెళ్ళి చేసేయ్" అన్నాడు "నేను భాస్కర్ని ఈ విషయం అడిగిచూసాను వాడి కిష్టమే నన్నాడు నాన్నా మీరు లాంచన ప్రాయంగా వాళ్ళకి వుత్తరం రాసి ముహూర్తం పెట్టించండి నాన్నగారు" అన్నాడు.

"నీ పెళ్ళి కూడారోయ్. నీ పెళ్ళికూడా చేసేసే ఊమాటు నిన్ను పంపేది గోమతి విషయంలో నీ అభిప్రాయమేమిటి ?" అని తల్లి అడిగింది.

ఈ మాటు నోరుమూసుకోవడం అప్పగారి వంతయింది సరోజ నోరు విప్పింది. "వాడి కిష్టమేనే అమ్మా నీతో చెప్పమని యిందాకా కార్లో నాకటే వేడుకోలు". అంది సరోజ

అంతా గొల్లున నవ్వారు.

హైస్కూలు ఆవరణంతా అలంకరించి కుర్చీలు వేసారు. అవి అన్నీ అప్పడే చాలా మటుకు నిండాయి. రాజగోపాల్ పిలియినంత ముందరికి తోసుకొనివెళ్ళి మధ్యగా కూర్చు న్నాడు. కొన్ని వినోద కార్యక్రమాల తరువాత సరోజ పాడింది. "ఎంత మ ధు ర ం గా పాడిందీ" అనుకున్నాడు రా జ గో పా లు. "మరకతం గారు మంచి విద్వత్ గలవారే అయివుండాలి. ఎంత నిరాడంబరంగా వుంటారు ?" అనుకున్నాడు. సరోజ పాటకి సభాసదులు ఆనందం పట్ట లేక చప్పట్లు చరచగా ఆవరణంతా ప్రతిధ్వనించింది. చివరికి గోమతి నాట్యం ప్రారంభమైంది.

గోమతి భూలోకానికి దిగివచ్చిన అప్సరలా చేతిలో తులసి మాలతో గోపాలకృష్ణుని పాదాల జాడ లంటి వెదుకుచూ వేదిక మీదికి వచ్చింది. అన్నివైపులా అడుగులు కనుపించి మాయ మౌతున్నాయి. దాని కను గుణంగా కమ్మనిపాట శేపు రికా ర్డులో వస్తోంది. గోపాలుడెటు వెళ్ళి నట్లు ? ఎక్కడని వెతకను ? యే త్రోవనంటి నే పోవాలి ? ప్రొద్దు కుంకి పోతోందే ? తనకి భయమౌతు న్నదే ? చందమామ పడమటి దిక్కుకి జారిపోతున్నాడే ? తపన, విరహము, కోపము, నిస్పృహలతో రాధవేషదారి అల్లాడిపోతుంటే, రా జ గో పా లు కి "ఇక్కడే వున్నానని అ ర వా ల ని పించింది. విసిగిపోయిన రాధ చేతిలోని తులసిమాల విసిరివేయగా ఆ మాల రాదామాధవుల యిద్దరి మెడకి లంకె పడగా అప్పుడక్కడ ప్రత్యక్షమైనాడు కృష్ణ భగవానులు. కృష్ణుని వేషం వేసిన సరోజ ఆ వేషంలో అన్నగారి పోలికస్పష్టంగా కనబడింది. మ ర క త ం ఆ దృశ్యంచూసి క్షణంపాటు ధిగ్భ్రాంతి నొంది మళ్ళీ అంతలోనే తేరుకుంది.

సభాసదుల చప్పట్లు తారాపథాన్నందు కున్నాయి. తెరపడింది. రాజగోపాలు మనసు గోమతీ మయమైపోయింది.


* * *

తులసిగారు మరకతం యి ం టి కి వ చ్చి "మా సరోజపెళ్ళి నిశ్చయమైనట్లేనండోయ్ మరకతం. మావాడి సెలవ అయిపోకుండా వాడికి పెళ్ళిచేద్దామని వుంది" అన్నది.

"శుభం"అంది మరకతం.

"మీరేమంటారోనని అడగవచ్చాను మా వాడికి గోమతి అంటే యిష్టంగా వుంది. మీరేమంటారు మరి"

మరకతానికి రాధా మాధవుల వే ష ం లో గోమతీరాజగోపాలులే కనిపించారు ఇప్పుడీవిడ ఈ విధంగా అడగగానే "దైవేచ్ఛ"అనుకుంది.



"నాకు చా లా సంతోషం నా కు మీకంటే ఆప్తులు లేరు. మీ యింట్లో నా కూతుర్నివ్వ టంకంటే సంతోషమైన విషయం వుండదు. గోమతినికూడా అడిగి మీకు రేపు చెప్తాను" అంది మరకతం.

"వాడి రెండునెల్ల సెలవులూయిట్టే పది రోజులు గడచిపోయాయి వెంటనే ముహూ ర్తాలు పెట్టుకోవాలి. మేము మా సరోజకి కట్నాలివ్వబోవడం లేదు. మీ దగ్గర పుచ్చు కోనూ పుచ్చుకోము. పెళ్ళి నిరాడంబరంగా జరగాలని మా వాడి కోరిక కూడా" అని తులసిగారు చెప్పి, కూతురి సంబంధం గురించి కూడా చెప్పివెళ్ళిపోయారు.

* * *

"అమ్మా! నే నసలు పెళ్ళిచేసుకోను. నాకు పెళ్ళొద్దు. నేను పెళ్ళిచేసుకొని వెళ్ళిపోతే నువ్వు వొంటరిగా ఎల్లా వుంటావు?" అంది గోమతి.

మరకతంనచ్చ చెప్పింది."నీకతను యిష్టమొ కాదో ముందు చెప్పు, తరువాత సంగతి నా కొదిలేయి. నాకేంభయమే ? నువ్వు పుత్తరాలు రాస్తూ వుంటావు నాకేమొచ్చినా నిమిషాలమీద విమానంలో రావూ ? ఇక్కడ తులసిగారు మాత్రం నన్నొదిలేస్తారా? ఈ పెళ్ళి జరిగితే వారంతా మనవాళ్ళు కారూ ?" అని ఎల్లాగో నచ్చచెప్పి పెళ్ళికి వొప్పించింది.

* * *

రెండూ పెళ్ళిళ్ళూ వొకే పందిరి క్రింద కనుల పండువుగా జరిగి పోయాయి. సరోజ పెళ్ళికూడా జరగ డాన్ని మరకతానికి భోజనం ఖర్చులు అవి లేకపోయాయి. వారు కోరక పోయినా పెట్టుపోతలు మర్యాదలు చక్కగా చూసుకుంది మరకతం. మూడు వారాల్లో కూతురు అల్లుడు దూరం వెళ్ళిపోతారు. తులసిగారి బలవంతంమీద మ ర క త ం నెల రోజుల పాటు వారింట్లోనే వుండి పోయింది. సరోజకూడా బొంబాయి వెళ్ళిపోకుండా అన్న వదినెలు వెళ్ళిం దాకా వుండిపోయింది. భాస్కర్ మాత్రం సెలవలేక వెళ్ళిపోయాడు. అంతా కలసి బొంబాయి వెళ్ళడానికి యేర్పాటు చేసుకున్నారు.

మరకతం వియ్యాల వారింట్లోనే వుండి కూతురు అల్లుడు అన్యోన్యంగా కలిసి తిరుగు తుంటే సంతోష పడుతోంది. వాళ్ళు వెళ్ళే రోజు దగ్గర పడుతుంటే దిగులుగా వుంది. కాని పైకి కనబడనీయకుండా చాటుగా కళ్ళు తుడుచుకుంటూ మరో ప్రక్క వారిరువురూ అన్యోన్యంగా నూరేళ్ళు బ్రతకాలని ఆశీర్వ దించుకుంది వెళ్ళేరోజు వచ్చింది. అల్లుడు అత్తగార్కి నమస్కరించి "మీ అమ్మాయి ద్వారా మన నాట్యకళా సంస్కృతి విదేశాల్లో

కూడా ప్రచారమౌతుంది. వచ్చినవిద్య పాడు చేసుకోనివ్వను'' అన్నాడు. ''మీరు మీ అమ్మాయికోసం బెంగ పెట్టుకోకండి. మీరూ వచ్చేస్తానంటే యేర్పాటు చేస్తానుసుమండీ'' అని మృదువుగా పలికాడు. గోమతి తల్లిని చుట్టుకొని యేడుస్తూ సెలవు తీసుకుంది. తులసిగారు సరోజా ఆప్లేన్‌లోనే బొంబాయి వరకు బయలుదేరారు.

మరకతం బావురు మంటున్న తన యింటికి వచ్చి బావురని యేడ్చింది. నాలుగు రోజులు అన్నము తిననేలేదు. మజ్జిగో అరటిపండో మింగి సరిపెట్టుకుంది. యింట్లో పనిమనిషి ఆప్తురాలిలా ఆదుకొని మందలించకపోతే మరకతం యేమయేదో? రత్తాలు బియ్యం కడిగి కుంపటి మీద పెట్టి, కూర తరగి, ''అన్నం వుడికిన వాసన వస్తోంది దింపుకో'' మని వేపుకుతిని అన్నం తినిపించేది. ''మీరు వస్తులుంటే నేనూ తిన''నని బిగిసికూర్చునేది. మరకతానికి మామూలుగా తిరగడానికి వారం పట్టింది. భర్త కొడుకు కూతురు అల్లుడు వున్న మరకతం వొంటరిదైయింది. అందరూ తమ సంతోషాన్ని వ్యక్తం చేయుటకు నవ్వుతారు. మరకతం తన దుఃఖాన్ని దాచుకోడానికి నవ్వుతుంది. తన జీవితంలో అందినట్లే అంది దూరమైన ఆనందము నిజమైన ఆనందమేనా? అది ఆనందమైతే ఆ జ్ఞాపకాలు నేడు దుఃఖపూరిత మయినవేమి?

మాతృమూర్తి

జీవితం స్వయంగా అనుభవిస్తేగాని చెట్టియారు మాటల్లోని నిజము గ్రహించలేక పోయింది. స్వర్గంలోవున్న తను భూనరకంలో పచ్చిపడింది. రాళ్లుకట్టుకురికిన ఈ దుఃఖ తటాకములో తేలుటకు ఒక్క సంగీతమే శరణ్యం. ''నీటిలోని బరువూవలె పాటలో నా దేహము చులకనౌగా'' అన్న చరణం జ్ఞాపకమొచ్చింది. ఆ గాన సుధలో తేలియాడుచూ జీవిత భారం మరచింది. అందులోనే శాంతి చేకూరుతున్నది.

కూతురు దగ్గరనుంచి వుత్తరం వస్తే పర్వదినంగా వుంటుంది. అది వెళ్లి ఎనిమిది నెల్లయింది. అక్కడ వొక నాట్య ప్రదర్శన యిచ్చినట్లు అక్కడి వారు చాలా మెచ్చుకున్నట్లు రాసింది. అక్కడి వారికి మన కళల మీద అమితమైన అభిమానం అభిరుచి వున్నాయిట. ఒక వుత్తర హిందూస్తానీ ఆయన యేదో విధంగా తబలా వాయించాడట. ఒక అరవ స్నేహితురాలు వీణ వాయించి పాడితే తను నాట్యం చేసిందట. తనకి ప్రదర్శన అంత తృప్తిగా లేకపోయినా అందరూ చాలా అభినందించారుట.

ఇంకా యిల్లా రాసింది. ఇక్కడివారికి మన నాట్యము శాస్త్ర పద్ధతిని నేర్చుకోవాలని అభిలాష ఎక్కువ. అక్కడ నుంచి మన ఫిడేలు భూషయ్యగారినీ మృదంగం దివాకర్‌గార్ని ప్రోత్సహించి పంపు. వారికి మంచి భవిష్యత్తుంటుంది. నువ్వుకూడా వచ్చేరాదా అమ్మా? నువ్వువస్తే నాట్య పాఠశాల పెట్టుదాం.

బ్రహ్మచారి దివాకర్‌గారు వెంటనే బయలుదేరుటకు వొప్పుకున్నారు. భూషయ్యగారు కుటుంబం పిల్లలుగలవాణ్ణి అంత దూరం వెళ్లలేనన్నారు. ఆయనే ప్రయత్నించి కూర్మావతారంగారు వెళ్లటానికి యిష్టపడ్డారని చెప్పారు.

ఒక శుభదినాన్న కూర్మావతారంగారు దివాకర్‌గారు అమెరికా బయలుదేరారు.


తరువాత గోమతి నాట్యం పాఠశాల పెట్టిందిట. గోమతీ రాజగోపాలు పేర్లతో మరకతం పేరుకూడా విదేశీ పత్రికలలో ప్రచురితమౌతూ వస్తోంది. కూర్మావతారం దివాకర్లగార్ల విద్యలుకూడా విశేషంగా పొగడబడుతున్నాయి.

* * *

''హరేకృష్ణా ముకుందా మురారే...'' పాట వింటూనే మరకతం నేలమీద నిలబడలేక పోతోంది. నిప్పులు త్రొక్కినట్లు గదిలోంచి గదిలోకి పరుగులు పెట్టింది. చివరకి వొక గోడ నాసరా చేసుకొని పాట వింటూనే భోరున యేడ్చింది. మళ్ళీ తనకుతానై తమాయించుకొని నిలబడి కళ్ళు తుడుచుకుంది. నెల రోజులనుండి వారానికి రెండుసార్లు ఆ బాటసారి దంపతులు అతి మనోహరంగా ''హరేకృష్ణా ముకుందా...'' పాట పాడుతూ కంచు గంటతో మెత్తగా భర్త తాళం వేస్తుండగా ఆవీధిని వెళ్తున్నారు. ఎక్కడా నిలబడి అడుక్కోరు. పెట్టాలంటే యేతల్లయినా పిల్చి యింత అన్నం పెట్టుంది, నాలుగు డబ్బులిస్తుంది. మరకతం వాళ్ళు ఎక్కడ దాటిపోతారోనని కళ్లు తుడుచుకొని గబగబ వెళ్లి పచ్చటి మామిడిపళ్లు రెండు, వో రూపాయికాగితం వాళ్ల చేతిలో పెట్టింది. మరకతాన్ని నెలరోజులుగా ఆ వీధిలో చూస్తున్న ఆ యాత్రికులు ఆగి ''ఈవూరు విడిచిపెట్టి పోతుండమమ్మా'' అన్నారు.


''ఎక్కడనుండి వస్తున్నారు? ఎక్కడికి పోతారు?''అని మరకతం అడిగింది.

స్త్రీయా ''త్రలు చేసుకుంటూ వస్తుండామమ్మా. కంచి కామాక్షి యేకాంబ్రేశ్వరుడు; శ్రీరంగం రంగనాయకులు లక్ష్మీదేవి; తంజావూరు బృహదీశ్వరుడు పెరియనాయికి;



చిదంబరం నటరాజా శివకామసుందరి; మథుర మీనాక్షి సుందరేశ్వరుడు, రామేశ్వరంలో రామ లింగస్వామి పర్వతవర్ధని, యిట్లా అందర్నీ సేవించుకొని వస్తుండాం తల్లీ. రేపు పోయి బెజవాడ కనకదుర్గని చూస్తాం. మరోరెండు నెల్లకి కాశీ చేరుకొని అక్కడే వుండిపోదాం అనుకుంటూంటిమి. త్రోవలో పూరీజన్నాథం కలకత్తాలోకాళీగుడి అవి దర్శించుకుంటాం''

అన్ని దేముళ్ల పేర్లు విన్న మరకతానికి చటుక్కున అమ్మమ్మ జ్ఞాపకం వచ్చింది. ఆవిడ ప్రియుల్ని దేహాంగులుగా భావించి రంగ నాయకిగా అర్పించుకుందంటారు. గండకి మా వంశురాలు. అవిడా ఈ లాటి ఆత్మబలం సంస్కారముగలదే. శ్రీశైల శిఖర దర్శన మాత్రాన పరిపూర్ణ పవిత్రురాలిగా విశ్వసించ





ఆమెకు ఫోర్‌హెన్స్ వాడే అలవాటు కూడ నేర్పండి

నియమానుసారం పళ్లను ఇగుళ్లను రోజూ తోముకుంటే ఇగుళ్లబాధలను, దంతక్షయాన్ని అరికట్టుతుంది.

దంతవైద్యులు అంటున్నారు, ఇగుళ్లను గట్టిగాను ఆరోగ్యవంతంగాను వుంచుకొనుటకు ఉత్తమవిధానం వాటిని సక్రమంగా రోజూ తోముకొనుచుండుటయే మరియు దంతక్షయమును నిలుపుటకు దంతక్షయకారక ఆహార అణువులన్నిటినీ నిర్మూలించే నిమిత్తం ప్రతి రాత్రి ఉదయమున, ప్రతి భోజనానంతరం పళ్లను సక్రమంగా తోముకొనుచుండవలెను

మీ బిడ్డకు ఫోర్‌హెన్స్ వాడే అలవాటును, సక్రమంగా రోజూ ఫోర్‌హెన్స్‌తో పళ్లను తోముకొనుట నేర్పండి. ఫోర్‌హెన్స్ ఒక దంతవైద్యునిచే సూత్రీకరించబడిన టూత్ పేస్టు మరియు ఫోర్‌హెన్స్ డబుల్ ఏక్షన్ జూనియర్ టూత్ బ్రష్‌తో ఇగుళ్లను మెల్లగా తోముకోవడం నేర్పండి

ఫోర్‌హెన్స్‌తో దంతసంరక్షణ ఎంత లేత ప్రాయంలో నేర్పితే అంత ఉత్తమం



ఉచితం! "మీ దంతములు, ఇగుళ్లు గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అనే వివరణాత్మకమైన రంగుల చిన్న పుస్తకము *మీ ప్రతికోసం 25 పైసల తపాలా బిళ్లలను (తపాలా ఖర్చులకై) మేసర్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం 10031, బొంబాయి 18, ఈ కూపన్‌తో పాటు పంపండి

పేరు ______________ వయస్సు ______________ AP 1

చిరునామా ______________


ఇంగ్లీషు, హిందీ, మరాఠీ, గుజరాతీ, ఉరుదు, బెంగాలీ, అస్సామీస్, తమిళం, తెలుగు, మలయాళం మరియు కన్నడం వీటిలో మీకు కావలసిన భాష క్రింద గీత గీయండి

ఫోర్‌హెన్స్

దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

131F-203 TL

యువతరం



తెలుగు భాషన్నా సినిమాలన్నా చెవి కోసుకునే ఎం డి ఎస్ ప్రసాద్ యీ మధ్యనే ఎం కామ్ ఫైనల్ పరీక్షలురాశాడు కృష్ణశాస్త్రి గారు, జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు, సినారేగారు యితనికి చాలా యిష్టమైన కవులు.

విజ్ఞాన, వికాసాలకి సినిమాలు అవసరంకనుక చిత్రాలలో నైతిక ప్రమాణాలుండాలి అంటాడు ప్రసాద్ సహవిద్య మంచిది పిల్లలమధ్య స్నేహం పెంపొందాలంటే అది అవసరం—పెద్ద వాళ్ల పిల్లల అభిరుచులు, అభిప్రాయాలు తెలుసుకోవాలి అది వారి కర్తవ్యం అని భావించే ప్రసాద్ ఈ దేశంలో అందరికీ తిండి గుడ్డ లాంటివి ముందు చూడాల్సిన ప్రభుత్వం అణ్వస్త్ర పరీక్ష చేయడం చాలా మంచిదీ గొప్పదీ అయినా అంతగా మెచ్చుకోలేకపోతున్నాడు

రాజకీయ పరిజ్ఞానం విద్యార్థులకి అవసరమేగాని విద్యార్థులు నాయకుల చేతుల్లో కీలుబొమ్మలు కారాదు అనుకుంటున్న యీ యువకుడు గేయాలు రాయడం అభ్యాసం చేస్తున్నాడు.

వుద్యోగంలోనే స్థిరపడతానంటున్న యితనికి మంచి ధైర్యం, ఓపిక వున్నాయనుకోవాలి!!

—కృష్ణానంద్

మాతృమూర్తి

గలగింది అనుకుంది

పైకన్నది "అట్లాగా? ఆ దివ్య పురుషుడూ స్త్రీ మీరేకాదు గదా? త్వరగా కాశీ వెళ్లిపోదాం వస్తారా? త్రోవలో యెక్కడా ఆగవద్దు నేను మీకు టిక్కెట్టు తీస్తాను

స్త్రీ అడిగింది "యాత్రకి పోతారా?"

మరకతం "కాదు మీలో పాడుకుంటూ వుంటాను మీ కభ్యంతరమా?"

"అదేమిటమ్మా! గొప్పింటి బిడ్డవు, బ్రాహ్మణులా కూడా కనిపిస్తున్నావు యేం కష్టమొచ్చింది తల్లీ? అవేంమాటలు?"

"మీరు శూద్రులా? మత్స్య మాంసాలు తింటారా?"

"శ్రీరామ అవంటేనే మాకు గిట్టవు ఓ రోజు యెవరో పిల్చి చేపల పులుసు గిన్నెడన్నం బెట్టినారు మాకు తెలవక తీసుకున్నాము అదీ మా వద్ద నున్న మొత్తం అన్న మంతా నా మొగుడు గోతిలో పోసినాడు ఆ రాత్రి మేంపస్తే"

"నేను మీరు శాఖాహారులా కాదా అని తెలుసుకోడానికి "శూద్రులా" అన్నాను అంతేగాని కులద్వేషం కాదు మరిహానేం? మనతిండి వొకటి నేను నా డబ్బొకటే విడిచి పెట్టాలి అప్పుడు మన అంతస్తులు సమానమే మన తియ్యని పాటలో ఆ నాద తంత్రులు మనల్ని వొక్క కుటుంబంగా కట్టివేస్తాయి"

పురుషుడు "మేం పోయివస్తామమ్మా ఏ కష్టం ఎల్లాటిదైనా తొందరపడకు తల్లీ. దేముడు నిన్ను చల్లగా చూస్తాడు"

మరకతం "నా మాటకి సమాధానం చెప్పరా?"

స్త్రీ, పురుషుడు, "వద్దు తల్లీ వద్దు అల్లాటి పని చెయ్యబోకు"

వారు కదలి వెళ్లిపోయారు "హరేకృష్ణా ముకుందా"

వాళ్లు వెళ్లినవైపే చూస్తూ వొక తడవ నిలబడిపోయింది మరకతం ఆహా! హరేకృష్ణా ముకుందా! మురారే!

ఎంత మధురంగా వుంది? వారెంత స్వేచ్ఛగా ఆనందంగా వున్నారు హరేకృష్ణా! ముకుందా! మురారే! వాడే వారి ఆనందము ఆహారము పోషణా చూస్తున్నాడు!!

అయ్యో మరకతం! పట్టు పరుపుల ముత్యాల దోమతెరలో పవ్వళించేదానివి! పట్టు చీరేగాని కట్టియెరుగవు అమేషాకుండ లోంచి కాశ్మీరు ద్రాక్ష కిసిమిసిపళ్లు చప్పరిస్తూ నిండైనకళతో శ్రీకృష్ణభగవానునికి అంకితమై నృత్యం చేస్తూ రసికుడైనచెట్టియారు మనసులో నిల్చి అపురూప ఆదరణ పొందే దానివి రసజ్ఞుల మన్నలనందుకునే దానివిగదా! ఈ రోజు యిదా నీ వేషము?

వంటిమీద పాలిక రూపాయిల నేత చీరె కట్టుకుంది అల్లాంటివే మరి రెండు చిన్న పెట్టెలో పెట్టుకుంది పట్టుగాజులు మెళ్లో పసుపుతాడు వేసుకుంది తన వద్దమిగిలిన నగలు డబ్బు కాశీ విశాలాక్షికి చెందేట్లు అక్కడికి తన బ్యాంకు ద్వారా ట్రాన్స్ఫర్ చేయించుకుంది నాల్గురోజుల్లో కాశీ చేరుకుంది కోవిలకెళ్లి "శంభోమహదేవ శరణాగత జనరక్షక" అనిమెల్లగా పాడుకుంది అక్కడ విశ్వేశ్వరుని పూజారిని కలుసుకొని తనకొచ్చిన్న బస, ప్రసాదము వచ్చే యేర్పాటు చేసుకుంది అందులో వుంటూ హృదయమిప్పి తృప్తిగా పాడుకొంటూ విశ్వేశ్వరుని కొలుస్తూంది


* * *

రెండు మార్లు అమెరికానుండి కూతురు అల్లుడు వచ్చినప్పుడు కాశీకూడా వచ్చి తల్లిని చూసి నాలుగు రోజులున్నారు గోమతికి ఇద్దరు కొడుకులు వొక కూతురు "నువ్వు ఎంతమాత్రము యిక్కడ వుండొద్దు అమ్మా మాతో వచ్చేయ"మని యేడ్చింది తల్లి యేడుస్తూంటే అర్థంకాక పిల్లలూ యేడ్చారు అల్లుడుకూడా "మా మాట తోసేయకండత్తా మాతో బయలుదేరండి" అన్నాడు అక్కడ ఇంటర్నేషనల్ డ్యాన్స్ అకాడమి ఎంత బాగా నడుస్తున్నదో చెప్పాడు కూతురు మరకతం ఆశయాలకి (చెట్టియారికా!) ప్రతిరూపంగా నిల్చిందన్నమాట

గోమతి వెళ్లేదాకా తల్లిని రమ్మని బతిమాలుతూనే వుంది "మేమంతా వుండగా నీకీ వైరాగ్యం యేమిటే?" అంది

మరకతం అందర్నీ సముదాయించింది. "నాది వైరాగ్యం కాదమ్మా ప్రేమ మార్గమే నాది చూడు నా కిక్కడ ఎంతమంది స్నేహితులున్నారో నా ఎడల వారికెంత ప్రేమ గౌరవాలు వున్నాయొ చూసావుగదా ప్రస్తుతం నన్ను వుండనీండమ్మా మళ్లీ మీరు రెండు మూడెళ్లల్లో వస్తారుగదా, అప్పుడు తీసుకువెళ్దురుగాని" అనిచెప్పి ప్రస్తుతానికి వాళ్లని పంపించింది.

(ఇంకా వుంది)



డెట్ ఉతికే బిళ్ల
డెట్ ఉతికే పౌడరు
ఎన్ - డెట్
new
det
detergent washing cake
NEW!
TRIPLE ACTION
white
det
WASHES WHITEST
enzyme
det
ఇదివరకు ఎన్నడూలేనంత తెల్లదనము—డెట్ ఉత్తమ తయారులతో!
Shilpi HPMA 6A 74 Tel

వారఫలం

—మహేష్

6–9–1974 శుక్రవారం మొదలు
12–9–1974 గురువారం వరకు

మేషం — మీ కార్యక్రమాలు బాగుంటాయి నూతన వ్యవహారాలు లాభిస్తాయి రావలసిన డబ్బు అందుతుంది ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి మిత్రులు సహాయం చేస్తారు స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

వృషభం —మీ లాగాకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది బంధుమిత్రులను కలుసుకుంటారు విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి పుణ్యకార్యాలు చేస్తారు

మిదునం — మీ ప్రయత్నాలు ఫలిస్తాయి నూతన విషయాలను తెలుసుకుంటారు వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి స్త్రీలకు—అధిక వ్యయం జరుగుతుంది సంతానాని సౌఖ్య సంతోషాలు లభిస్తాయి

కర్కాటకం —అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి వృత్తిలో ఆదాయం పెరుగుతుంది వారం ఆఖరులో అనవసరమైన శ్రమ కలగతుంది స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది దైవ కార్యాలు నెరవేరతాయి

సింహం — వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెలుసుకుంటారు స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఫలించగలవు స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది సంతోషకరమైన సమాచారం అందుతుంది

కన్య — మీరు శ్రమపడినా ఫలితం దక్కదు వ్యాపారంలో చికాకులు యేర్పడతాయి వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది బంధుమిత్రులను కలుసుకంటారు

తుల — ఇతరులతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి సాటివారిలో గౌరవం లభిస్తుంది వారం మధ్యలో సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది వ్యతిరేక పరిస్థితి యేర్పడుతుంది వారం ఆఖరులో మీ కార్యక్రమాలు తిరిగి బాగుంటాయి స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

వృశ్చికం — మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి సాటివారితో మాటపట్టింపులు తగవు ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు

ధనుస్సు — వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది నూతన వ్యవహారాలు లాభిస్తాయి రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు వారం ఆఖరులో రావలసిన డబ్బు అందుతుంది స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది దైవకార్యాలు నెరవేరతాయి

మకరం — మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది మిత్రుల సహాయం లభిస్తుంది వారం ఆఖరులో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును స్త్రీలకు—విలాస వస్తువులు కొంటారు ప్రయాణాలోచనలు చేస్తారు

కుంభం — వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి సాటివారిలో గౌరవం లభిస్తుంది స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి వారం ఆఖరులో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి స్త్రీలకు—అనుకూలమైన వార్తలను వింటారు సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది

మీనం — మీ ఆలోచనలు ఫలిస్తాయి ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు సజ్జన సాంగత్యం లభిస్తుంది వారం ఆఖరులో సామాన్యమైన పనులకుకూడా మీరు ఎంతో కృషి చేయవలసి వస్తుంది స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి బంధువులకు సహాయం చేస్తారు ●

లోనే మరణించారు దాంతో ఆయన పిచ్చివాడైపోయాడు ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ వుండటం, కన్నీళ్లు పెట్టుకుంటూ కూర్చోవటం చేసేవాడు ఓ రోజు రాత్రి కారు తీసుకుని ఎటో బయలుదేరాడట ఓ కొండ అంచుకు చేరి ముందుకు కారును నడప బోతూంటే హో స్వాములవారు కారుకు అడ్డంగా పరుగెత్తుకు వచ్చారట ఆ స్వాముల వారి ప్రాణాన్ని కాపాడటానికేనా కారుకు సడన్ బ్రేక్ వేయక తప్పలేదట భూషణరావు గారికి.

తన ఆత్మహత్యా ప్రయత్నం విఫలమైనందుకు ఆయనకు విపరీతమైన కోపం వచ్చింది. విసురుగా కారు తలుపు తీసుకుని క్రిందకు దిగి ఆ స్వాములవారి రెక్కపట్టుకుని ప్రక్కకీడ్చి కోపంగా "స్వామీ! యీ అర్ధరాత్రి వేళ సేవ చేయటానికి నాకంటే ఎవరూ దొరకలేదా మీకు ? దుఃఖాన్ని నివారించటం

అతకని అనుబంధాలు

(18వ పేజీ తరువాయి)

కదా మీ కర్తవ్యం! దుఃఖితుల్ని మరింత దుఃఖ పెట్టడమే మీ ధ్యేయంలా వుందే! ఈ జీవితాన్ని అంతం చేసుకుంటే నా దుఃఖమూ అంతమయ్యేది! ఇంకా ఎంతకాలం యీ బాధను భరించాలి ?" అంటూ చేతుల్లో మొహం దాచుకుని భోరుమన్నాడు

ఆయన దుఃఖానికి స్వాములవారి హృదయం కరిగిపోయింది. ఆయనను పట్టుకుని బుజ్జగిస్తూ జాలి వుట్టిపడే కంఠంతో "ఎంత బాధలో వున్నావో నువ్వు నాయనా! ఒక్క విషయం ఆలోచించు నీ దుఃఖం చాలా బాధాకరమైనదే కావచ్చు. కాని నువ్వు దాన్నుండి నీ మనస్సు మరల్చుకోవాలి మానవజన్మ బలవంతాన ప్రాణం తీసుకోవటానికి ఉద్దేశించింది కాదు నాయనా! పుట్టిన ప్రతి ప్రాణీ గిట్టడం సహజమే! కాని యీ జీవిత కాలంలో తన సుఖం గురించి ఆలోచించకుండా, తన దుఃఖాలను మరచి పరుల దుఃఖాలను పోగొట్టడానికి వుపయోగించాలి నాయనా! ఇదే మానవ జన్మకు లక్ష్యం. అలా చేసినవారే ధన్యజీవులు! ఇలా దుఃఖాన్ని భరించలేక ఎన్ని జన్మల్లో పలాయన వాదంతో ఆత్మహత్యలు చేసుకుంటావు! నీ స్వార్థం గురించి ఆలోచించటం మాని వొక్కనిముషం నీ చుట్టూ వున్నవారి దుఃఖాన్ని గురించి ఆలోచించు! వాళ్ల దుఃఖాలు, బాధలు కంటే పెద్దదా నీ దుఃఖం అని ఆలోచించు! బుద్ధుడు తను మహారాజభోగాలు అనుభవిస్తూ కూడా తన చుట్టూవున్న దుఃఖాన్ని, బాధల్నిచూసి భరించలేక వాళ్ల దుఃఖాన్ని యేరకంగానైనా పోగొట్టగలనా అని ఘోర

విటమిన్లు మరియు ఖనిజములు మీ కుటుంబము యొక్క ఆరోగ్యమునకు ఎంతో అవసరము



వారికి తగినన్ని లభిస్తున్నాయా?

విటమిన్లు మరియు ఖనిజముల లోపముతో మీ కుటుంబపు ఆరోగ్యము పాడవవచ్చును. అలసట, జలుబు, ఆకలి లేకపోవడము, నిరుత్సాహము, చర్మము మరియు పళ్ల బాధలు మొదలైనవన్నీ అవసరమైన విటమిన్లు మరియు ఖనిజముల లోపమువల్ల మామూలుగా కలుగుతాయి.

విటమిన్లు మరియు ఖనిజముల లోపము సమృద్ధియైన ఆహారములో కూడ ఉండవచ్చును. కనుక మీ కుటుంబములో ప్రతి ఒక్కరికి నిశ్చయముగా యీ అవసరమైన పోషక పదార్థములు కావలసిన పరిమాణములో లభించుటకు, వారికి రోజూ ఒక విమ్‌గ్రాన్ బిళ్ల యివ్వండి.

విమ్‌గ్రాన్‌లో ముఖ్యమైన 11 విటమిన్లు మరియు 8 ఖనిజ పదార్థములు ఉన్నాయి. ఇనుము—రక్త వృద్ధికి, చురుకుదనమును యిచ్చుటకు, కేల్షియమ్—ఎముకలను మరియు పళ్లను బలిష్టముగా చేయుటకు, విటమిన్ సి—జలుబు రాకుండా అడ్డుటకు, విటమిన్ ఎ—తేటయైన కళ్లు మరియు ఆరోగ్యమైన చర్మమునకు, విటమిన్ బి$_{12}$—ఆకలిని అధికము చేయుటకు మరియు శరీర ఆరోగ్యమునకు. ఇంకా యితర ముఖ్యమైన పోషక పదార్థములు ఉన్నాయి.

విమ్‌గ్రాన్®

వివిధ విటమిన్లు మరియు ఖనిజములుగల బిళ్లలు
11 విటమిన్లు + 8 ఖనిజ పదార్థములు



SQUIBB®
SARABHAI CHEMICALS PVT. LTD.

® ఇ.ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం. లైసెన్సుడు ఉపయోగదారులు ఎస్‌సిఎల్

ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా ఉంచుతుంది

Shilpi HPMA 2A/74 Tel

తపస్సు చేసాడు. చివరకు తన జీవితాన్ని తను జీవిస్తూ పరులకు వీలైనంత సేవచేసి వాళ్ల దుఃఖాన్ని పోగొట్టినవాడే 'నిర్వాణం' (మోక్షం)పొందుతాడని చెప్పాడు. నాకు ఘోర నరకం సంప్రాప్తించినా సరే! యీ తారక మంత్రంతో ప్రపంచంలోని జనులంతా మోక్షం పొందితే చాలు!'' అని రామానుజా చార్యులవారుగుడిగోపురం పైకెక్కి గుర్వాజ్ఞను ధిక్కరించి తారకమంత్రాన్ని జనానికి బోధించాడట ''ఈ ప్రపంచంలోని యేవొక్క జీవి ఆకలితో వున్నా, నేను తినే తిండి నాకు వంట పట్టదు''అని బాధపడేవాడట స్వామీ వివేకానందుడు. 'మానవ సేవే మాధవసేవ'అని ఆమరణాంతం బోధించాడట గాంధీ మహాత్ముడు

నాయనా వాళ్లంతా తమసుఖాల్ని వదులుకొని మానవజాతికోసం ఎంత బాధపడ్డారో, ఎన్ని త్యాగాలు చేసేరో ఎంత తపించారో, ఒక్కసారి ఆలోచించు! ప్రపంచంలోని అనేక దుఃఖాలతో పోలిస్తే నీ దుఃఖం ఏదైనా అతి చిన్నదే అవుతుంది నాయినా! నువ్వు జీవించి, నలుగురికి సాయంచేసి వాళ్ల సుఖంగా బతికేలా చూడునాయనా!''అని ప్రబోధించారట. అది విన్నాక భూషణరావుగారిలో మార్పు వచ్చిందట ఇంటికి తిరిగివచ్చి మళ్లీ వైద్యం చేయటం ప్రారంభించారు చుట్టు ప్రక్కల వూళ్లకి కూడా వెళ్లి పేదవారికి వైద్యం వుచితంగా చేసి వచ్చేవాడట.

ఓసారి అర్ధరాత్రివేళ తిరిగివస్తూ హైమవతిగారిని వెంటపెట్టుకుని వచ్చాడట. ఆవిడ ఎవరో ఏమిటో ఎవరికీ తెలియదు.

అతకని అనుబంధాలు

ఆవిడ మొదట డాక్టరుగారి దగ్గర నర్సులా వుండేది. ఆయనతోబాటు బీదసాదలకు సాయం చేసేది, కొంతకాలానికి డాక్టరుగారు ఆవిడను రిజిష్టర్ మారేజ్ చేసుకున్నాడట. మొన్నీ మధ్య మా బాబాయి హైద్రాబాదు వచ్చినప్పుడు భూషణరావుగార్ని చూసి పలకరించి నప్పుడు నేను మా బాబాయితో వున్నాను. వాళ్ల అబ్బాయి మధు చదువుకోసం హైదరాబాదు వచ్చి యిక్కడే వుంటున్నారట వాళ్ళు! సుధ భూషణరావు హైమవతిగార్ల కుమార్తె. ఆ మధ్య మా బాబాయితోబాటు రెండు మూడు సార్లు వాళ్లింటికి వెళ్లానుకూడా!''


కుమార్ చెప్పటం పూర్తిచేసి చేతిలోని సిగరెట్‌ను నీళ్లలోకి విసిరేశాడు.

అందరి మనసుల్లోనూ స్వాములవారి ఉపదేశమే మెదులుతోంది. మానవ జీవిత లక్ష్యాన్ని ఎంత చక్కగా వివరించాడాయన!

ఈ కథ విన్న శ్యామసుందరానికి ఆ ఉపదేశం చాలా పరిచితంగా అనిపించింది. ఎక్కడ విన్నాడది తను! ఇంకెక్కడ! తన సంరక్షకుడు స్వామి కరుణానంద దగ్గర! అయితే భూషణరావుగార్ని మార్చింది కూడా కరుణానందే అయివుండాలి

ఉత్కంఠత నిండిన కంఠంతో''ఆ స్వాముల వారిపేరు తెలుసా మీకు?'' అని అడిగాడు కుమార్ని శ్యామసుందరం.

''కరుణానందో, కమలానందో ఏదో ఆనంద!'' కుమార్ పరధ్యానంగా జవాబిచ్చాడు.



శ్యామసుందరానికి సందేహం తీరిపోయింది. మనస్సు ఆనందంతో పొంగిపోయింది. అవును ఆయన కరుణానందే.! తనలాంటి వాళ్లెందరికో ఆత్మవిశ్వాసం కలిగించి, యీ ప్రపంచంలో కష్టాల్ని, దుఃఖాల్ని ధైర్యంగా ఎదుర్కొని జీవించడానికి తోడ్పడ్డారాయన! ఆయనకంటే ధన్యజీవి మరెవరుంటారు! మనస్సులోనే కరుణానందకు శ్రద్ధాంజలి ఘటించాడు శ్యామసుందరర్.

''అది సరే కాని భూషణరావుగారితో పరిచయం వుందన్న వాడివి వాళ్లదగ్గరకు పోయి మాట్లాడినట్లే లేదే?'' మోహన్ ప్రశ్నించాడు కుమార్ని.

''ఆయన్ని లాంచీలో పలకరించాను. భోజనాలప్పుడుకూడా కాసేపు మాట్లాడాను. మీ గొడవలో మీరుండి నన్ను గమనించ లేదు. పైగా నేను...'' అంటూ ఆగి పోయాడు కుమార్.

''ఊ! చెప్పు! నువ్వు ...'' మోహన్ కుమార్ని ప్రోత్సహించాడు.

''భూషణరావు గారి కుమార్తె సుధని చూశారా మీరు?'' చుట్టూ చూస్తూ ప్రశ్నించాడు కుమార్.

''ఊ! చూశాం'' అన్నారందరూ.

''ఆ అమ్మాయిని నేను ప్రేమిస్తున్నా!'' చాలా మామూలుగా చెప్పాడు కుమార్.


''ఓరి ఫూల్! ఇంతసేపటి నుండీ ఆ సంగతి చెప్పవేం!'' మోహన్ లేచి కుమార్‌ను కౌగలించు కున్నాడు.

''అందుకా కథ చెప్పమంటే అంత బెట్టు చేశావ్!'' అన్నాడు.

కుమార్ ఏమీ మాట్లాడలేదు. నిశ్శబ్దంగా ఏదో ఆలోచిస్తున్నాడు.

కొండమీద వున్న అడవి చెట్ల పూలు అదోవిధమైన వింత పరిమళాన్ని గాలిలోకి విడుస్తున్నాయి. రిజర్వాయరు నీటి మీద నుండి తేలివచ్చే గాలి ఆ పరిమళాన్ని కొండ అంతటా వ్యాపింపచేస్తోంది. నీటిని మృదువుగా స్పృశించి చిన్న చిన్న కెరటాల్ని సృష్టిస్తోంది. ఆ చిన్న అలలు నది గట్టును కొట్టుకొని అదోరకమైన ధ్వని చేస్తోంది. కీచురాళ్ల ధ్వని, యీ కెరటాల ధ్వని కలిసి అదో వింత సంగీతంలా వుంది. చంద్రుడు మబ్బుల చాటునుండి బయటపడి నీటిమీద వెన్నెలవాన కురిపిస్తున్నాడు.

ఆ విశాల జల సముద్రం ప్రక్కన,



Interpub/BB/47/74 tel
మరపురాని క్షణాలు
మీరెలా ఉండాలనుకుంటారో బిన్నీకి తెలుసు
మీ అభీష్టానికి అనుకూలంగా
మీ పనులలో తోడ్పడే ఉత్తేజ
పూరితమైన రకరకాల టెరీన్
బ్లెండ్లను బిన్నీ సమర్పిస్తోంది
ముఖ్యంగా మరపురాని మధుర
క్షణాలకు అనువైనది.
బిన్నీ
TERENE® బ్లెండ్స్
మేము చాలా మారి పోయినాము మీ లాగానె !
®ఇది ఐ.సి.ఐ. యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్

కావలెను

యమ్.బి.బి.యస్. లేక బి.ఇ. చదివిన ఆంధ్ర బ్రాహ్మణ కులమునకు చెందిన కనీసము 26 సంవత్సరముల వరుడు కావలయును.


దయయుంచి ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి :

Mr. A.R. GANTI, 13202, OLMSTED PLACE, AURORA, (COLORADO) 80239, U. S. A.

ఋతుక్రమం ఆలస్యమైతే ?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి

'దేవి పిల్సు ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును




1 అన్నిసందర్భములలోను శీఘ్రముగాను, అమోఘముగాను పనిచేయును ....
2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగింపదు

ప్రతిచోటదొరకును

FULL COURSE | 28 TABLETS Rs 11/-
HALF COURSE | 14 TABLETS Rs 6.50

Mfrs:- SEENU & CO., MADRAS-21

Avilable at all leading Chemists & Druggists.



కాల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను, పళ్ళను కాపాడుకోండి. చెడుశ్వాసను కూడా అరికట్టండి

మీ కుటుంబంకొరకు ఎకానమీ సైజ్ కాల్గేట్ టూత్ పౌడర్ నేడే కొనండి. ఒక డబ్బా నెలల తరబడివస్తుంది. దాని చల్లని, ఉల్లాసకరమైన రుచిని మీరెంతో మెచ్చుకుంటారు !

(TP.G.22 TE)

అతకని అనుబంధాలు

ఆ కొండల మధ్యన, అర్ధరాత్రివేళ ఆ వెన్నెలలో కూర్చోవటం వొక అద్భుత అనుభవం. ఎవరికీ ఎక్కువగా మాట్లాడాలనిపించలేదు !

కొత్త సిగరెట్‌ను ముట్టించిన కుమార్ ఆ నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ మెల్లిగా మాట్లాడాడు. "సుధావాళ్ల అమ్మగారు ఎవరో ఏమిటో నాకు గాని మా బాబాయికిగాని ఎవరికీ తెలీదు. ఆవిడ వివరాలు తెలిస్తేకాని మా వాళ్లని పెళ్లికి వొప్పించలేను. అఫ్‌కోర్స్! మా వాళ్లని ఎదిరించి చేసుకోవచ్చు కాని వివరాలు తెలిస్తే మరింత ధైర్యంగా ఎదిరించగలుగుతా! అందుకే నా ప్రేమను ఎవరికీ వ్యక్తం చెయ్యకుండా ఇంతవరకూ గుండెల్లోనే దాచుకున్నా!" అన్నాడు.

"అయితే సుధ నువ్వంటే యిష్టపడుతుందో లేదో తెలుసా నీకు!" మోహన్ ప్రశ్నించాడు.

"ఇష్టపడుతోందనే నా నమ్మకం! అయినా ఆడపిల్లకదా పురుషుడు ప్రపోజ్ చేస్తేనేకాని బయటపడలేదుగా!" కుమార్ అన్నాడు.

ఇంతవరకూ నిశ్శబ్దంగా కూర్చుని వాళ్ల సంభాషణని వింటున్న ప్రసాద్‌లో కదలిక వచ్చింది.

"ఆమె ఎవరో నాకు తెలుసు! కాని వో సంగతి ముందుచెప్పు! సుధ మీద నీకు బలమైన ప్రేమవుందా ? ఉంటే నీకు ఆమె తల్లి గతజీవితంతో సంబంధంలేదు! జీవితంలో అమూల్య వస్తువుల్ని పోగొట్టుకొని చీకట్లో దారి వెతుక్కుంటూ నడిచే, అభాగ్యుల్ని, దీనుల్ని, జాలితలిచి, సానుభూతి చూపించే హృదయముందా నీకు ?.' ప్రసాద్ ఆవేశంగా ప్రశ్నించాడు.

"సుధను ఎలాగైనా పెళ్లిచేసుకోవాలన్నదే నా నిశ్చయం. ఆమె తల్లి గతజీవితం ఎటువంటిదైనా నాకు అభ్యంతరం లేదు. కాకపోతే ఎవరు అన్నది తెలుసుకోవటానికే అడుగుతున్నా! డాక్టరు గారినే అడగవచ్చుకాని అసహ్యంగా వుంటుంది" కుమార్ జవాబిచ్చాడు.

ప్రసాద్ చెప్పటం మొదలుపెట్టాడు. హైమవతిగారి వూరు మా అమ్మమ్మగారి వొకటే. హైమవతిగారి చిన్న తనమంతా మా అమ్మమ్మకు బాగా తెలుసు.

హైమవతి గారున్న వూరిలోనే ఆవిడ

నేనూ నాగరీకుణ్ణే !

కరెంటులేక
మట్టి ప్రమిదలో
ఆముదం దీపం పెట్టుకొనేవాణ్ణి—
నేనూ నాగరీకుణ్ణే
గుడ్డలు వదలి
సిగ్గు విడచి
నడివీథిలో
దిగంబరంగా పరుగెత్తు—నేనూ—
జుట్టు పెంచి
జులపాలవదలి
మీసాలనూ గడ్డాల్నీ కలుపుతూ
బెల్ బోటమ్ ప్యాంటుల్లో
అడుగులో అడుగు వేసుకుంటూ
నడుస్తున్న—నేను
రమ్ము తాగుతూ
రమ్మీ ఆడుతూ
పదిమంది పడతులతో
పరాచికాలాడుతున్న—నేనూ
పస్తులుండి
లస్తులమ్మి
పట్టభద్రుణ్ణిచేస్తే
పడతి కొంగుబట్టుకొని
కన్నవారిని
కష్టాల పాలుజేసే—నేనూ—
ఈ సమాజంలో
నేనూ సమాజకుణ్ణి
అసామాన్యుణ్ణి
మాన్యుణ్ణి—నేనూ

— నేతి శివరామశర్మ

మేనత్త కూడా ఉండేది. ఆ మేనత్త కొడుకు సుబ్బారావంటె హైమవతి గారికి పిచ్చి ప్రేమ చిన్నప్పటి నుండి కలిసి మెలిసి తిరగటంతో, తను సుబ్బారావును తప్ప మరెవర్నీ పెళ్లి చేసుకోనని పట్టు పట్టిందామె. కాని హైమవతి గారి తల్లికీ సంబంధం చేసుకోవటం యిష్టంలేదు! "సుబ్బారావు ఉద్యోగం సద్యోగం లేకుండా తిరుగుతున్నాడు. అటువంటి వాడికి ఛస్తే నా కూతుర్నిచ్చి పెళ్లి చేయను" అని భీష్మించుకు కూర్చుందామె.

సుబ్బారావు చదువులో పైకి రాలేదు. యస్సెల్సీ తప్పాడు. అటువంటి వాడికి ఏం వుద్యోగం దొరుకుతుంది? అయినా హైమ మీద ప్రేమతో, ఆమెను పెళ్లి చేసుకోవాలనే పట్టుదలతో వుద్యోగం కోసం విశ్వప్రయత్నం చేసాడు. రోజూ సాయంకాలం ఎక్కడో ఓ చోట హైమవతి సుబ్బారావు కలుసుకునే వారు. సుబ్బారావు హైమకు తన ప్రయత్నాలన్నీ పూసగ్రుచ్చినట్టు చెప్పేవాడు. "పోనీలే బావా! ఈ వేళ కాకపోతే వుద్యోగం రేపు దొరుకుతుంది. నీకు వుద్యోగం దొరికేవరకూ నేను పెళ్లి చేసుకో కుండా ఆగుతానుగా!" అని ఓదార్చేది ఆమె.

సుబ్బారావు ఏలాగో కష్టపడి ఓ బస్సులో కండక్టరు వుద్యోగం సంపాదించాడు. హైమ తల్లికి అతని వుద్యోగం నచ్చకపోయినా హైమ పట్టుదలవల్ల పెళ్లికి అంగీకరించక తప్పలేదు వివాహం జరిగిన కొద్ది కాలానికే సుబ్బారావు హైమను కాపరానికి తీసుకువెళ్లాడు. మరి కొన్నాళ్లకామెకు నెల తప్పింది. సీమంతానికి పుట్టింటికి తీసుకు వచ్చారామెను.

హైమకు రోజూ సుబ్బారావు నుండి వచ్చే వుత్తరాలు అందుకోవటంలో కాలం అతి తొందరగా గడిచిపోయేది ఓ వుత్తరంలో "హైమా! నిన్ను నేను గాఢంగా ప్రేమిస్తున్నా! మనకు పుట్టబోయే బాబు నీ పోలికల్తో అందంగా వుండాలి. హైమా! నన్నెప్పుడూ మరచిపోవు కదూ?" అని రాశాడు.

ఆ వుత్తరం అందుకున్న హైమకు సిగ్గుతోబాటు భయం కలిగింది. నన్ను మరచిపోవు కదూ అని రాశాడెందుకు సుబ్బారావు? ఆమె మనస్సులో ఏదో ఆందోళన ప్రారంభమైంది. అజ్ఞాత భయంతో మనస్సు కీడును శంకిస్తోంది.

మరునాడు సుబ్బారావు వున్న వూరినించి టెలిగ్రాం వచ్చింది 'సుబ్బారావు పని చేస్తున్న బస్సు బోల్తాపడి పదిమంది ప్రయాణీకుల్తోబాటు సుబ్బారావు కూడా మరణించాడు' అని వుంది దాంట్లో

ఆ టెలిగ్రాం చూసిన హైమ గుండెలు బ్రద్దలయ్యేలా ఏడ్చింది. నెలలు నిండిన ఆమెకు పురుడు వచ్చి బిడ్డ పుట్టినా గోలు గోలున ఏడుస్తూనే వుండేది సుబ్బారావు తనకు రాసిన ఆఖరి వుత్తరంలోని వాక్యాల్ని ఓ రాగి తాయెత్తులో పెట్టి బిడ్డకు కట్టింది. ఇరవైనాలుగు గంటలూ వాడి నెత్తుకు కూర్చుని తనలో తను కుమిలిపోతూ వుండేది.

రోజు రోజుకూ హైమ చిక్కిపోతోంది. ఆమె ఆరోగ్యం బాగా క్షీణించింది. ఆఖరికామె మంచం మీదనుండి కదల లేనట్టు అయిపోయింది.

హైమధోరణికి హైమతల్లి చాలాకంగారు

సోదరీమణులకు శుభవార్త
ఇంటింటి సినిమా అత్తగారు
శ్రీమతి సూర్యకాంతం రచన


ఇంటింటివంటలు
వెల: రూ 7.50
పానీయాలు, స్వీట్లు, ఊరగాయలు, కారం, కూరలు వివిధరకముల పిండి వంటలతో కూర్చబడిన అపూర్వరచన!
పోస్టేజి అదనం మొత్తం పదిరూపాయలు M.O పంపిన రిజిష్టర్డు పోస్టుతో పంపబడును వి.పి పద్ధతి లేదు
నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్డు, విజయవాడ 2

తలనొప్పి!
తలనొప్పి!

కేవలము ఒక్క
అవేదన్®
ప్లస్

సత్వరమైన, నిశ్చయమైన
నివారణ యిస్తుంది!
®SQUIBB®
SARABHAI CHEMICALS PRIVATE LIMITED
®ఇ.ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్
ట్రేడ్ మార్కు చిహ్నం దీని లైసెన్సుడు ఉపయోగదారులు ఎస్.సి.ఎల్
Shilpi SC 6A/74 Tel

పడింది. పోయిన అల్లుడితో పాటు ఉన్న కూతురు కూడా మరణిస్తుందేమోనని భయ పడిందామె, దీనికంతటికీ హైమ కొడుకే కారణం అన్నభావం ఆమెలో బలంగా నాటుకు పోయింది. అనలే వాడు నష్ట జాతకుడు. పుట్టడానికి ముందే తండ్రిని మ్రింగాడు. పుట్టాక తల్లిని మ్రింగబోతున్నాడు అనుకుం దామె. తన బిడ్డను తను కాపాడుకోవటం ముఖ్యం ! ఈ బిడ్డ ఆమె కళ్ళ ఎదురుగా లేకుండాపోతే తనబిడ్డ శోకం తగ్గుతుంది అని ఆలోచన చేసింది.

ఒక రోజు హైమ నిద్రలో వుండగా ఆ బిడ్డను తీసుకు వెళ్లి తమ వూరికి దూరంగా వున్న మెయిన్‌రోడ్డు ప్రక్కన పొలాల్లో వదిలి వచ్చింది.

ఆమె ఇంటికి వచ్చేసరికి హైమ యిల్లంతా కంగారుగా వెదుకుతోంది. తల్లిని చూడగానే ఎదురువెళ్లి "అమ్మా బాబును నువ్వు నీకూడా తీసుకు వెళ్ళావా ? వాడు ఏడీ?"అని ఆత్రంగా అడిగింది.

హైమతల్లి హైమకంటే ఎక్కువ కంగారు నటిస్తూ "నేనలా వెంకమ్మగారింటికి వెళ్ళొచ్చానే తల్లీ ! నే వెళ్లేటప్పుడు పిల్లాడు నీ పక్కలోనే వున్నాడు! ఇంతలో నే వాడు ఏమయ్యాడే నా తల్లీ !" అంటూ శోకాలు ప్రారంభించింది.

తల్లి జవాబు ఏడుపూ చూసి హైమ ఘొల్లుమని ఏడ్చింది. లేని వోపికతో తోటలూ దొడ్లూ గాలించింది. ఏడ్చి ఏడ్చి నీరసంతో తిండికూడా తినకుండా పడుకుంది. మెలకువరాగానే మళ్లీ ఏడుపు ప్రారంభించింది. "బావా ! నీతోపాటు నీ కొడుకును కూడా తీసుకు పోయావా ? నేనూ మీ దగ్గరకే వచ్చేస్తాను బావా" అని ఏడ్చింది.

రెండు పూటలు ఏడ్చి ఆమే వూరు కొంటుందిలే అని ఆమెతల్లి మనసు రాయి చేసుకొని వూరుకొంది.

మర్నాడు ఉదయం చూసేసరికి హైమ మంచం మీద లేదు ! ఆ ఊరి చెరువు గట్టు మీద హైమ బట్టలు కనుపించాయి.

హైమ చెర్వోపడి ప్రాణం తీసుకుంది అని వూళ్లో వాళ్లు తీర్మానించారు. శవంకోసం గాలించారు కాని దొరకలేదు. చెర్వోని ఊబిలో ఆమె కూరుకుపోయి వుంటుందని అను కున్నారు. హైమ చనిపోయిందనే మా అమ్మమ్మా అనుకుందట !"

చెప్పటం ఆపి ప్రసాద్ సిగరెట్ వెలిగించు కున్నాడు. ఆ గంభీర వాతావరణంలో ఆ విషాద గాథ విన్న శ్రోతలకు వూపిరి సలపటం లేదు. హైమ జీవితంలోని విషాదం చాలా దారుణంగా అనిపించింది. అయితే ఆమె భూషణరావు దగ్గరకు ఎప్పుడు ఎలా చేరింది ఆయనను ఎలా వివాహం చేసుకుంది అన్నది వాళ్ల కర్ధంకావటంలేదు.

కుతూహలం ఆపుకోలేని కుమార్ "ఆవిడ భూషణరావుగారికి ఎక్కడ కనిపించింది ? చెర్వో పడిపోలేదా" అని ప్రశ్నించాడు. శ్యామ సుందరం ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు.

"నేను చెప్పబోతూంటే నువ్వే అడిగావు! మా అమ్మమ్మ మా అమ్మగారికి వంట్లో బాగాలేదని చూడటానికి నా దగ్గరకు వచ్చింది. ఓ రోజు విద్యానగర్ కాలనీలో నడుస్తూంటే హైమవతిగారు ఎదురుపడితే ఆశ్చర్యంతో పలకరించి మా యింటికి తీసుకువచ్చింది. వాళ్లిద్దరి మాటల్లో తరువాతి కథ బయట పడింది. మా అమ్మమ్మ మొత్తం కథ అంతా తరవాత నాకు చెప్పింది.

ఆ రోజు రాత్రి చచ్చిపోవాలని హైమవతి గారు చెర్వో దూకటం నిజమే ! కాని అదే సమయానికి, ఏదో దూరపు వూరిలోవున్న రోగులను చూసివస్తున్న భూషణరావుగారు ఆ చెరువుగట్టు ప్రక్కనున్న రోడ్డుమీద పోతున్నాడట. ఎవరో చెర్వో దూకటంచూసి కారాపి తనూ చెర్వోదూకి ఆమెను రక్షించా డట.

ఇంటికి చేరాక హైమ తన కథ ఆయనకు వివరంగా చెప్పిందట. "నన్ను అనవసరంగా బ్రతికించారు ! నాకీ ప్రపంచంలో యింక యే ఆధారం వుందని బ్రతకను" అని ఏడ్చిందిట.

హైమను ఓదారుస్తూ ఆయన "మీ బాధ నా కర్ధమైంది ! మీకు సంభవించిన కష్టాన్ని నేనూ అనుభంచాను. ప్రపంచంలో మన కత్యంత పీతి పాత్రమైనదాన్ని పోగొట్టు కుని బ్రతక వలసి రావటం అతి కష్టం ! కాని మనకంటే దురదృష్టవంతుల, దీనుల కష్టాలలో వెయ్యోవంతైనా తీర్చగలిగితే మానవజన్మ ధన్యమవుతుందని వో మహా పురుషుడు నాకు బోధించారు. ఆయన ఆజ్ఞానుసారమే బీద సాదలకు సేవచేసి నా దుఃఖాన్ని పోగొట్టుకున్నాను." అంటూ తన కథను, స్వామీ కరుణానంద్ తనకు చేసిన ఉపదేశాన్ని వినిపించారట !

[ఇంకా వుంది]

ఆంధ్రా యూనివర్సిటీ

స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్, వాల్తేరు (ఆంధ్రప్రదేశ్)

1974—75 విద్యా సంవత్సరమునకు ఈ క్రింది కరస్పాండెన్సు కోర్సులలో ప్రవేశమునకు భారతదేశంలో నివసిస్తున్న, అర్హతలువున్న అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు చేరవలసిన ఆఖరుతేది 15 సెప్టెంబరు 1974.

1. రెండు సంవత్సరముల ప్రీ యూనివర్సిటీ కోర్సు :

బోధనాభాష : ఇంగ్లీషు లేక తెలుగు.

2. మూడు సంవత్సరముల బి. ఏ. డిగ్రీ :

బోధనాభాష : ఇంగ్లీషు మాత్రం.

3. మూడు సంవత్సరముల బి కామ్ డిగ్రీ


బోధనాభాష : ఇంగ్లీషు మాత్రం

రెగ్యులర్ విద్యార్థులకు వున్న పాఠ్యాంశములు, నిబంధనలే వీరికి కూడా వర్తించును. మరియు యూనివర్సిటిచే ఒకే విధంగా పరీక్షలు జరిపి, డిగ్రీలు ప్రధానం చేయుదురు.

ఆసక్తిగల అభ్యర్థులు ప్రాస్పెక్టసు, సిలబసు, దరఖాస్తు ఫారం, ఎగ్జంప్షన్ ఫారములను రు. 5—00 (ఐదు రూపాయలు) మాత్రం మని ఆర్డరు ద్వారా పంపి ఈ క్రింది సంతకపు దారుని నుండి పొందవచ్చును. మని ఆర్డరు కూపను మీద ఎందునిమిత్తం డబ్బు చెల్లించినది తప్పక వ్రాయవలెను.

ప్రొఫెసర్ : **కె. వి. శివయ్య,** డైరక్టర్.

కేవలం నెలకు రూ. 10
ఎలా రూ. 414
అవుతాయో
చూడండి...



అదే మరి స్టేట్ బ్యాంక్ రికరింగ్ డిపాజిట్ పథకం తమాషా!

మీరు నెలకు రూ. 10 చొప్పున 36 నెలలు ఆదా చేస్తే మీకు లభించేది రూ. 360 మాత్రమే. అయితే స్టేట్ బ్యాంక్ రికరింగ్ డిపాజిట్ పథకంలో అదే సొమ్ము రూ. 414 అవుతుంది!

ఈ పథకం మీరు వరుస తప్పకుండా ఆదా చేసేందుకు తోడ్పడుతుంది. అంతేగాక మీకు చక్రవడ్డీ కూడా లభిస్తుంది. మీరు ఆదా చేసే చిన్న చిన్న మొత్తాలు కాలక్రమేణ పెద్ద పెద్ద మొత్తాలుగా రూపొందుతాయి. దీనితోపాటే మీ యొక్క ఆదా చేసే అలవాటు అపూర్వమైన భవిష్యత్తుకు సోపానమవుతుంది.

నేడే ఆదా చేయడం ప్రారంభించండి! దేశమంతటా 3000కు పైగా స్టేట్ బ్యాంక్ ఆఫీసులు గలవు. వీటిలో మీకు అనువుగా ఉండే ఏ ఆఫీసులోనైనా సరే ఒక ఖాతా తెరచి నెలకు రూ 5, రూ 10, రూ 20...చొప్పున రూ. 1000 వరకు 12, 24, 36, 48 లేక 60 నెలల పరిమితులుగల ఈ పథకంలో డబ్బు కూడ పెట్టండి.

మీకు లభించబోయే వడ్డీ వివరాలకు ఈ పట్టికను చూడండి. నేడే మీకు దగ్గరలోగల స్టేట్ బ్యాంక్ ఆఫీసుకు సందర్శించండి. ఆదా చేయడంతోపాటు అధిక మొత్తాలను అర్జించండి!

రికరింగ్ డిపాజిట్—గడువు పూర్తయిన తర్వాత లభించే మొత్తాలు

నెలసరి వాయిదా రూ	12 నెలలు రూ.	24 నెలలు రూ.	36 నెలలు రూ	48 నెలలు రూ	60 నెలలు రూ.
5	63	130	207	289	378
10	125	261	414	577	757
15	188	391	620	866	1,135
20	250	571	827	1,155	1,513
25	313	652	1,034	1,444	1,891
30	376	782	1,241	1,732	2,270
35	438	912	1,447	2,021	2,648
40	501	1,043	1,654	2,310	3,026
45	564	1,173	1,861	2,599	3,404
50	626	1,304	2,068	2,887	3,783
60	751	1,564	2,481	3,465	4,539
70	877	1,825	2,895	4,042	5,296
80	1,002	2,086	3,308	4,620	6,052
90	1,127	2,346	3,722	5,197	6,809
100	1,252	2,607	4,135	5,775	7,565

స్టేట్ బ్యాంక్

AIYARS-S.463 REV. TL

బీద పిల్లల పుట్టుకే ఎక్కువా!

ఫా లా క్స్ ని డై రీ

(6 వ పేజీ తరువాయి)

ఈ సంవత్సరం అయ్యేనాటికి భూగోళం మీద 80,000,000 మంది జనులు పుడ్తారట— వున్నవారు కాకుండా. అనగా నెలకు సుమారు 10 మిలియన్ల పిల్లలు పుడ్తారని, సుమారు 3 మిలియను జనులు చనిపోవచ్చునని అంచనా. ఉన్నబిట్ల రోజుకు జనాభా 200,000 ఎక్కువవుతూపోతూందన్నమాట. ఒక సెకనులో రెండున్నర జీవాలు పుడతాయనవచ్చు. ఈ పుట్టబోయే వారిలోమూడింట రెండుపాళ్లు వోమాదిరి బీదవారికి, వోసగం నికార్సయిన కటిక బీదవారికి పుట్తారట. 1974 సంవత్సరాంతానికి భూగోళం మీద కొత్తగా 400 లక్షల కటిక బీదపిల్లలుంటారన్నమాట—బాపురే! ★

వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి.
రెడ్ లేబుల్




బలమును, రోగనిరోధకశక్తిని పొందండి దగ్గు జలుబులను ఎదిరించండి

డాక్టర్లు వాటర్‌బరీస్ కాంపౌండ్ రెడ్ లేబుల్‌ను సిఫార్సుచేస్తారు. ఎందుకంటె, అది సాటిలేని యీ రెండు లాభములను కలిగి ఉంది

1. వాటర్‌బరీస్ కాంపౌండ్‌లో క్రియోసోట్ మరియు గయకాల్ ఉన్నాయి అవి దగ్గూ జలుబులను ఎదుర్కొంటాయి
2. వాటర్‌బరీస్ కాంపౌండ్‌లో గల వివిధ ఓషధులు రోగనిరోధక శక్తిని కలిగిస్తాయి, ఆరోగ్యమును, శక్తిని తిరిగి యిస్తాయి.

ప్రతి రోజు త్రాగండి



WH-7063

వాటర్‌బరీస్ కాంపౌండ్ రెడ్ లేబుల్
నమ్మకమైన ఆరోగ్యదాయిని


దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్తప్రయోగం, అంగంచిన్నదై, అవసరకాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ. రండి.

డా. దేవర, పోస్:551, మార్వాడి గుడివద్ద, తెనాలి, బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17.

డా. సి.వి.కె. రావ్, **B.A.**, సెక్స్ స్పెషలిస్టు



వైద్యవిద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్కలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, ఎలెక్ట్రి యంత్రముతో ప్రత్యేక చికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700

SUVARNA

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!

Bensons-2141 TEL

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishn

ధర్మపథం. దేవునిపై విశ్వాసం . బులుసు వేంకటరమణయ్య

గొప్ప యోగులై ఉండవచ్చు తపోనిరతులై ఉండవచ్చు అయినా దేవునిపై దృఢమైన విశ్వాసం లేకపోతే ప్రయోజనం లేదు నమ్మకం ఉండినవారికి ఏ నియమాలూ లేకున్నా నష్టం లేదు ఈ విషయాన్నే శ్రీ రామకృష్ణ పరమహంస ఒక చక్కని ఉదాహరణతో ఇలా వివరించారు

ఒక నదీ తీరాన ఆశ్రమం కల్పించుకుని ఒక యోగి తపస్సు చేసుకునేవాడు అతనికి ప్రతి దినం ఉదయం ఒక గొల్లది పాలు తెస్తూ ఉంటుంది ఆమె నివాసం ఆ యేటికి అవతలి తట్టున ఉన్న ఒక పల్లె ఆమె ఆ యోగి దగ్గరకు వెళ్లాలంటే నదిని దాటాలి దాన్ని దాటడానికి పడవ ఎక్కాలి పడవవాడు ఆలస్యం చేస్తూ ఉండడం వల్ల ఆమె ప్రతి దినం ఆలస్యంగానే పాలు ఇవ్వగలిగేది

'నువ్వెందుకు ఆలస్యం చేస్తున్నావు ?' అని ఆ యోగి అడగ్గా ఆమె కారణం వివరించి చెప్పింది అప్పుడు యోగి 'అంతం లేని సంసార మహా సముద్రాన్నే దాటడం సాధ్యమవుతూ ఉండగా — నీకు ఈ చిన్న నదిని దాటడం అసాధ్యమా ? భగవంతుణ్ణి మన స్ఫూర్తిగా నమ్మి ప్రార్థిస్తే అంతా సుసాధ్యమే అవుతుంది దీనికోసం పడవను కోరనక్కర్లేదు' అని ఆయన అన్నాడు 'సరే !' అని ఆమె తల ఊచింది



మర్నాటి నుంచీ ఆమె ఆలస్యం చెయ్యకుండా నిర్ణీత సమయానికే యోగికి పాలు తెచ్చి యిచ్చేది ఒకనాడయినా ఆలస్యం కాలేదు "నీవు ఆలస్యం చెయ్యకుండా ఎలా రాగలుగుతున్నావు ?" అని ఆయన ప్రశ్నించాడు ఆమె "మీరు చెప్పినట్లే దేవుణ్ణి నమ్మి ఆయనను ధ్యానిస్తూ, ఆయన అనుగ్రహం వల్ల నీటిమీాద నుంచి రాగలుగుతున్నాను" అన్నది

యోగికి ఆశ్చర్యం కలిగింది అతడు ఆమె చెప్పినది నమ్మలేకపోయాడు "నీవు నదిని దాటి ఎలా వచ్చినదీ చూపగలవా ?" అన్నాడు

"సరే !" అన్నది ఆమె ఇలా అని ఆమె దేవుని నామం ఉచ్చరిస్తూ సులభంగా నీటిమీాద నడవగలిగింది ఆమె వెంటనున్న యోగి నీటిలో దిగి, తన బట్టలు తడవకుండా మీాదికి ఎగలాగినా, అవి తడిసిపోయాయి

ఆమె వెనుదిరిగి చూచి 'ఏమి స్వామీ ! భగవంతుణ్ణి స్మరిస్తున్నా మీారు నీటిమీాద నడవలేకున్నారు ఏ తపశ్శక్తీ లేని నేను నడవగలుగుతున్నానే ?' అన్నది

యోగి ఏమిన్నీ సమాధానం చెప్పలేకపోయాడు తనకు భగవంతునిమీాద గాఢ విశ్వాసం లేదనీ, తన హృదయం పరిశుద్ధం కాలేదనీ స్పష్టమైనందున తల వంచుకున్నాడు

డాక్టర్ సలహాలు — డా కె వెంకటేశ్వరరావు

వై వి కె — కడప

నాకు చాలా రోజుల నుంచి కళ్లు మంటలుగా వుంటున్నాయి ఒక్కోసారి నొప్పిగా కూడా వుంటుంది

★ వాతావరణంలో ఎక్కువ దుమ్ము వున్నప్పుడు, శరీరంలో 'రిబోఫ్లావిన్' అనే 'బి' విటమిన్ లోపించినప్పుడు తరచూ ఇలా రావటం జరుగుతుంది ప్రతి రోజూ 'ఆప్టెక్స్' 'ఐ' లోషన్‌తో కళ్ళు శుభ్రపరచుకోవటం, సగ్గుబియ్యం జావ 10 రోజులు వరసగా పుచ్చుకోవటం రిబోఫ్లేవిన్ మాత్రలు రోజుకి 2 వంతున 1 నెల తీసుకొంటే తగ్గిపోతుంది

టి టి ఆర్ అనపర్తి

నా వయస్సు 20 సం లు పరుగెత్తినప్పుడు కుడిప్రక్కలో పోటు వస్తుంది మందులు వాడినా తగ్గలేదు

★ బ్రీతింగ్ ఎక్సర్‌సైజు—అంటే ఎక్కువగా లోపలికి వూపిరి పీల్చి వదలటం, ముక్కు, నోరు మూసుకొని గాలి వదల ప్రయత్నించడం వంటివి చేయండి జీర్ణకోశమునకు, వూపిరితిత్తులకు మధ్యన వున్న డయాఫ్రం—దానికి ఇరువైపులా వున్న భాగములతో ఎక్కువగా అతుక్కొని వుండటంవల్ల—ఎక్కువ శ్రమ కలిగిన పనులు చేస్తే, వూపిరితిత్తులు ఎక్కువగా పని చేయటంవల్ల ఈ నెప్పి వస్తుంది

ఎస్ బి శ్రీకాళహస్తి

ఏదైనా శబ్దం వింటే నా కళ్ళు, తల తిరిగినట్లు అనిపిస్తుంది కాని నెప్పి వుండదు ఒక నెల రోజులుగా యిలా వున్నది

★ చెవుల లోపలి భాగంలో వున్న సన్నని ఎముకలు ఎక్కువగా కంపన చెందటంవల్ల (వాపు మొదలగు వాటి వల్ల) ఎండోలింఫ్ అనే ద్రవము కూడా కంపించటం జరుగుతుంది ఇలా కంపించటంవల్ల తల తిరిగినట్లు, కళ్లు తిరిగినట్లు అనిపించటం సహజం

చెవులు పరీక్ష చేయించుకొని, వ్యాధికి తగినట్లుగా వైద్యం చేయించుకోవాలి

కె ఎల్ ఎన్ మద్రాసు 88

అప్పుడప్పుడు గాలి పీల్చటం ఆయాసంతోకూడి వుంటుంది దీనికి కారణం, నివారణోపాయం ఏమిటి ?

★ ఆయాసం రావటం, బ్రాంకైటిస్, ఆస్తమా, ఇస్నోఫీలియాలవల్ల, బ్రాంకి యెక్టేసిస్ అనే రోగంవల్ల రావచ్చును రక్త పరీక్ష, ఎక్స్‌రేల వల్ల, కఫం పరీక్ష చేయించుకోవటం వల్ల రోగ నిర్ధారణ జరుగుతుంది

వాతావరణం కలుషితమయినప్పుడు, ఉష్ణోగ్రతలలో మార్పులు వచ్చినప్పుడు, సూక్ష్మక్రిములు శ్వాస మండలంలో చేరినప్పుడు, శరీరానికి పడని మందులు, ఆహారం తీసుకొన్నప్పుడు ఇలా ఆయాసం రావచ్చును కొన్ని హృద్రోగములవల్ల కూడా ఇలా జరుగుతుంది రోగ నిర్ణయం అయిన తర్వాత నివారణను గురించి ఆలోచించాలి

పి ఎస్ హిందూపురం

పసిపాపలకు అప్పుడప్పుడూ పడిశం, ముక్కు బిగవేయటం, శ్వాస పీల్చటానికి కష్టపడ్డం జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలేమిటి ? అర్ధరాత్రి పిల్లలు పాలకోసం ఏడిస్తే 'అమూల్' పాలు పట్టవచ్చునా ?

★ పసిపాపలకు తరచూ జలుబు చేసి ఊపిరి పీల్చటం కష్టమవటం, వాతావరణంలో మార్పులు, ఆహార పదార్థములలో పోషక పదార్థాల లోపం, కొన్ని సూక్ష్మక్రిములు, ప్రైమరీ కాంప్లెక్స్ కారణాలు


ఇలా వున్నవారికి మాంటో టెస్టు చేయించి ప్రైమరీ కాంప్లెక్స్ లేనప్పుడు, అవిల్ సిరప్ పావు చెంచా రోజుకి రెండుసార్లు, టెర్రామైసిన్ సిరప్ అరచెంచా రోజుకి రెండుసార్లు మూడు రోజులపాటు వాడాలి విటమిన్ సి డ్రాప్స్ క్రమంగా వాడటం ముఖ్యం

అర్ధరాత్రి పిల్లలు ఆకలికి ఏడిస్తే అమూల్ పట్టడంలో తప్పలేదు

పి హెచ్ బి గూడూరు

నత్తి పూర్తిగా పోయేందుకు, వైద్య శాస్త్రం బాగా అభివృద్ధి చెందిన ఈ కాలంలో కూడా అవకాశం లేదా ? యిలా వున్న పాప వయస్సు 3 సం లు

★ స్పీచ్ తెరపిస్టులు మన దేశంలో చాలా తక్కువగా వున్నారు రాయవేలూరు, న్యూ ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మొదలగుచోట్ల ఈ సౌకర్యం వున్నది క్రమంగా, రోజు రోజుకీ, ఒక విధంగా వ్యాయామం లాగా నోటిని కదిపి, ఉచ్చారణను బాగుచేయటం వల్ల ఇది తగ్గుతుంది ★



ఆంధ్ర: కృష్ణ, పశ్చిమగోదావరి, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు: అన్నపూర్ణ ఫిలిండిస్ట్రిబ్యూటర్స్
శ్రీకాకుళం, వైజాగ్ జిల్లాలకు: శ్రీ పద్మా పిక్చర్సు రిలీజ్. వైజాగ్. సీడెడ్: నటేశ్ ఫిలింస్ ఎక్సేంజి